




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 289 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం 25 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 289 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM WED 25 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


## పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుపై అనుమానాలను నివృత్తి చేయాలి

- ఆ ప్రాజెక్టుతో తెలంగాణకు ఎలాంటి నష్టం లేదు..
- వృథా జలాలను మాత్రమే వాడుకుంటాం
- తెలంగాణ అనుమానాలను నివృత్తి చేయండి
- అక్కడ అనుమతి లేని ప్రాజెక్టులకు అడ్డు చెప్పలేదు
- సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు
- ముగిసిన ఏపీ మంత్రి మండలి సమావేశం
- పలు ప్రతిపాదనలకు ఆమోదం



పెన్ పవర్ డెస్క్: పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై తెలంగాణకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని సీఎం చంద్రబాబు మంత్రులు, నేతలకు సూచించారు. ఈ ప్రాజెక్టు ద్వారా వరద జలాలే వాడుకుంటున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు ఎలాంటి నష్టమూ లేదని అన్నారు. సచివాలయంలో రాష్ట్రమంత్రివర్గ సమావేశం ముగిసింది. మొత్తం 42 అజెండా అంశాలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతరం రాజకీయ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "తెలంగాణలో అనుమతులు లేకుండా ఎన్నో ప్రాజెక్టులు చేపట్టినా అభ్యంతరం చెప్పలేదు. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై నేతలంతా మాట్లాడాలి. కేవలం రాజకీయం కోసమే తెలంగాణలో కొందరు అభ్యంతరాలు చెబుతున్నారు. ప్రజలకు వాస్తవాలు వివరించాల్సిన బాధ్యత మంత్రులు, నాయకులపై ఉంది." అని అన్నారు. అమరావతిలో మలివిడత భూసేకరణపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. తొలివిడత నిబంధనలే మలివిడతకూ వర్తింపజేయాలని నిర్ణయించారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాలను ఇన్‌ఛార్జి మంత్రి నేతృత్వంలో జిల్లాస్థాయిలో నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. ఆ తర్వాత నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాల నిర్వహణకు ఆమోదం తెలిపారు. ఏడాదిలోగా రెవెన్యూ సమస్యలన్నీ పరిష్కరించాలని సీఎం తేల్చి చెప్పారు. సాంకేతిక సమస్యల సాకుతో దాటవేత ధోరణి సరికాదని, ఇబ్బందులుంటే తనతో మాట్లాడవచ్చన్నారు. రెవెన్యూ సమస్యలపై తరచూ అడుగుతూనే ఉంటానని గట్టిగా చెప్పారు. కూటమి ఏడాది విజయాలు ఇంటింటికీ తీసుకెళ్లే

కార్యాచరణ రూపొందించామన్న సీఎం.. జులై 1 నుంచి ఎమ్మెల్యేలు ఆ బాధ్యత తీసుకోవాలన్నారు. అన్న క్యాంటీన్ల నిర్వహణ, విరాళాలకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు.

## ఐఏఎస్ ఆమ్రపాలికి క్యాట్‌లో ఊరట.. ఏపీ నుంచి మళ్లీ తెలంగాణకు కేటాయింపు

- తిరిగి తెలంగాణ రాష్ట్రానికే కేటాయిస్తూ క్యాట్ ఉత్తర్వులు
- నాలుగు నెలల క్రితం డీఓపీటీ ఉత్తర్వులతో ఏపీకి బదిలీ
- తనను తెలంగాణకే కేటాయించాలని క్యాట్‌లో పిటిషన్
- ఆమ్రపాలి విజ్ఞప్తికి అనుకూలంగా క్యాట్ తీర్పు



పెన్ పవర్ డెస్క్:ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలికి కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్)లో ఊరట లభించింది. ఆమెను ఆంధ్రప్రదేశ్ కేడర్ నుండి తిరిగి తెలంగాణ కేడర్‌కు కేటాయిస్తూ క్యాట్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పరిణామంతో ఆమె త్వరలోనే తెలంగాణ ప్రభుత్వంలో బాధ్యతలు

వివరాలు 2లో..



## సింగయ్య మృతి కేసులో జగన్ కు నోటీసులు


- ఇటీవల పల్నాడు జిల్లా రెంటపాళ్లలో పర్యటించిన జగన్
- సింగయ్య అనే వ్యక్తి మృతి
- జగన్ ను ఏ2గా చేర్చిన నిందితులు
- వైసీపీ ఆఫీసులో నోటీసులు అందించిన పోలీసులు

పెన్ పవర్ డెస్క్:ఇటీవల వైసీపీ అధినేత జగన్ పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటన సందర్భంగా సింగయ్య అనే వ్యక్తి మృతి చెందడం తీవ్ర కలకలం రేపింది. జగన్ వాహనం కింద పడి సింగయ్య మృతి చెందినట్టు వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఈ వీడియోల ఆధారంగానే పోలీసులు ఈ కేసులో సెక్షన్లు మార్చి వైసీపీ అధినేత జగన్ ను కూడా నిందితుడిగా చేర్చారు. ఈ కేసులో జగన్ ను ఏ2గా పేర్కొన్న పోలీసులు... తాజాగా ఆయనకు నోటీసులు జారీ చేశారు. ఈ మేరకు పోలీసులు నోటీసులతో తాడేపల్లిలోని

వివరాలు 2లో..

## రిపోర్టర్‌పై దాడి కేసు.. మోహన్ బాబు పిటిషన్‌పై విచారణ వాయిదా

- విలేకరిపై దాడి ఘటనలో మోహన్‌బాబుపై కేసు నమోదు
- పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు కొట్టివేతకు పిటిషన్
- విచారణను జూలై 3వ తేదీకి వాయిదా వేసిన ఉన్నత న్యాయస్థానం



పెన్ పవర్ డెస్క్:ప్రముఖ సినీ నటుడు మోహన్‌బాబుకు సంబంధించిన కేసు విచారణను తెలంగాణ హైకోర్టు వాయిదా వేసింది. హైదరాబాద్‌లోని పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టివేయాలని కోరుతూ మోహన్‌బాబు ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. మంగళవారం ఈ పిటిషన్‌పై విచారణ జరగాల్సి ఉండగా, న్యాయస్థానం తదుపరి విచారణను జూలై 3వ తేదీకి వాయిదా వేసింది.

వివరాలు 2లో..

## ఆ విమానం బ్లాక్ బాక్స్ ను విదేశాలకు పంపలేదు

- అహ్మదాబాద్ విమాన ప్రమాద బ్లాక్ బాక్స్‌పై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు క్లారిటీ
- బ్లాక్ బాక్స్ విదేశాలకు పంపారన్నది కేవలం ఊహాగానాలేనని వెల్లడి
- భారత్‌లోనే ఏఏఐబీ ఆధ్వర్యంలో బ్లాక్ బాక్స్ విశ్లేషణ జరుగుతోందని స్పష్టం
- ప్రమాద కారణాలపై దర్యాప్తునకు ఇప్పటికే ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు



పెన్ పవర్ డెస్క్: అహ్మదాబాద్‌లో ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదానికి సంబంధించిన బ్లాక్ బాక్స్‌ను విశ్లేషణ కోసం విదేశాలకు పంపారంటూ వస్తున్న వార్తలను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు ఖండించారు. బ్లాక్ బాక్స్ భారత్‌లోనే ఉందని, ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) దానిని పరిశీలిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఫిక్కీ, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సంయుక్తంగా నిర్వహించిన 'హెలికాప్టర్స్ అండ్ స్మాల్ ఎయిర్‌క్రాఫ్ట్ సమ్మిట్ 2025'

వివరాలు 2లో..

## ఒకరిని పరామర్శించేందుకు వచ్చి... ముగ్గురిని చంపేశారు

### జగన్ పై శ్రీకృష్ణదేవరాయలు ఫైర్

- మాజీ స్పీకర్ కోడెల విగ్రహావిష్కరణలో టీడీపీ నేతల వ్యాఖ్యలు
- బెట్టింగ్ రాయుడి కుటుంబాన్ని పరామర్శించడం సిగ్గుచేటన్న కన్నా
- పరామర్శ పేరుతో జగన్ అలజడి సృష్టించారన్న కృష్ణదేవరాయలు



పెన్ పవర్ డెస్క్: వైసీపీ అధినేత జగన్ ఇటీవల పల్నాడు జిల్లాలో చేపట్టిన పరామర్శ యాత్ర తీవ్ర వివాదాస్పదంగా మా రింది. ఈ పర్యటన సందర్భంగా జరిగిన ఘటనల్లో ముగ్గురు వ్యక్తులు మరణించడంపై తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులు

వివరాలు 2లో..

## వైసీపీ అధినేత జగన్‌పై మరో కేసు నమోదు



- గుంటూరు మిర్చి యార్డు పర్యటన వివాదం
- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉల్లంఘించి, అనుమతి లేకుండా ప్రసంగించారని ఆరోపణ
- జగన్‌తో పాటు అంబటి, మరికొందరు వైసీపీ నేతలపైనా కేసు
- 41ఏ నోటీసులు జారీ చేసిన నల్లపాడు పోలీసులు

పెన్ పవర్ డెస్క్:ఏపీ మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ పై మరో పోలీసు కేసు నమోదైంది. ఈ ఏడాది ఫిబ్రవరి 19న గుంటూరు మిర్చి యార్డులో ఆయన జరిపిన పర్యటనకు సంబంధించి ఈ కేసు దాఖలైంది. అప్పట్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి (కోడ్) అమలులో ఉండగా, నిబంధనలు ఉల్లంఘించారన్న ఆరోపణలపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు.

వివరాలు 2లో..

## ఏపీ వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలపై ఆంక్షల తొలగింపు

- ఉద్యోగులకు బదిలీల్లో ఊరట కల్పిస్తూ ప్రభుత్వ నిర్ణయం
- సొంత మండలానికి బదిలీపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేసిన సర్కార్
- పనిచేస్తున్న పట్టణంలోని ఇతర వార్డులకు, ఉమ్మడి జిల్లాలోని మున్సిపాలిటీలకు బదిలీకి అర్హత
- ప్రభుత్వ నిర్ణయంపై గ్రామ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి అసంతృప్తి



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలోని వార్డు సచివా లయ ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. బదిలీలకు సంబంధించి వెసులుబాటు కల్పించే నిర్ణయం తీసుకుంది. బదిలీలకు సంబంధించి ప్రస్తుతం అమలు చేస్తున్న నిబంధనలను సడలిస్తూ ఈ రోజు ఉత్తర్వులు జారీ చేసింది.

వివరాలు 2లో..

## అది ఫేక్ వీడియో అంటారా?... జగన్‌పై షర్మిల ఫైర్



- నెల్లూరు జిల్లాలో పర్యటించిన ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల
- జగన్ పర్యటనలో సింగయ్య మృతి ఘటనపై తీవ్ర ఆవేదన, బాధ్యత జగన్‌దేనని ఆరోపణ
- జగన్‌కు నిబంధనలు వర్తించవా అంటూ ప్రశ్నల వర్షం

పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మంగళవారం నాడు నెల్లూరు జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె తన సోదరుడు, వైసీపీ అధ్యక్షుడు జగన్ లక్ష్యంగా తీవ్రస్థాయిలో విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రతి విషయంలోనూ

వివరాలు 2లో..

## మహంకాళి బోనాలు... గత ఏడాది తప్పులు పునరావృతం కావొద్దని మంత్రి పొన్నం ఆదేశాలు

- సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల ఏర్పాట్లపై పొన్నం సమీక్ష
- రాజకీయాలకు అతీతంగా అందరూ సహకరించాలని విన్నపం
- అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశం

పెన్ పవర్ డెస్క్:సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతరను అత్యంత వైభవంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా సహకరించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు చేస్తున్నప్పటికీ, స్థానికులు, భక్తుల భాగస్వా మ్యం ఎంతో కీలకమని ఆయన నొక్కిచెప్పారు.జూలై 13, 14 తేదీలలో జరగనున్న ఉజ్జయిని

వివరాలు 2లో..



## చైనా సాయంతోనే పాక్ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం



- పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడంలో చైనా పాత్రపై ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రశంసలు
- సీపెక్ ప్రాజెక్టుల పూర్తికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేసిన పాక్ ప్రధాని
- చైనా రాయబారితో భేటీలో పలు కీలక అంశాలపై చర్చించిన షెహబాజ్ షరీఫ్
- ప్రాంతీయ భద్రత, ఇరాన్-ఇజ్రాయెల్ ఉద్రిక్తతలపై కూడా చర్చ

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# కాళ్లకు సిర సలుపు

శరీరంలోని ఇతర భాగాల కన్నా కాళ్ల మీద అక్కడక్కడా చర్మం రంగు ముదురుగా, నల్లగా అవుతోందా? గంట కన్నా ఎక్కువసేపు నిల్చోవటానికి ఇబ్బంది పడుతున్నారా? నడుస్తున్నప్పుడు కాళ్లు ఉబ్బుతున్నాయా? కొంచెం దూరం నడవగానే కాళ్లలో ఒత్తిడి లేదా అలసిపోయినట్టుగా అనిపిస్తోందా? అయితే జాగ్రత్త పడాల్సిందే. దీర్ఘకాలంగా కాలి సిరలు దెబ్బతినటం, సరిగా పనిచేయకపోవటం (క్రానిక్ వీనస్ ఇన్‌సఫిషియెన్సీ- సీవీఐ) వల్ల ఇలాంటి ఇబ్బందులే పొడసూపుతాయి. కాళ్లు, పాదాల మీద గుండ్రంగా లేదా మచ్చలు మచ్చలుగా నల్లగా అవుతుంటే చాలామంది చర్మ సమస్యనుకుంటారు. ఇలా సిర జబ్బును నిర్లక్ష్యం చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది.ఒంట్లో అన్ని అవయవాల మాదిరిగానే కాళ్లు, పాదాలకూ ఆక్సిజన్ అవసరం. ఇది ధమనుల ద్వారా ప్రసరించే 'మంచి' రక్తం ద్వారానే అందుతుంది. దీనిలోని ఆక్సిజన్‌ను కండరాలు వినియోగించుకున్న తర్వాత మిగిలిన 'చెడు' రక్తం సిరల ద్వారా గుండెకు, అక్కడి నుంచి ఊపిరితిత్తులకు చేరుతుంది. సాధారణంగా మనం శ్వాస ద్వారా పీల్చుకున్న ఆక్సిజన్‌ను ఊపిరితిత్తులు రక్తంలోకి చేరవేస్తాయి. అదే సమయంలో రక్తంలోని కార్బన్ డయాక్సైడ్‌ను గ్రహించి, బయటకు వెళ్లగొడతాయి. ఆక్సిజన్‌తో నిండిన మంచి రక్తం ఊపిరితిత్తుల నుంచి గుండెకు చేరుకుంటుంది. దీన్ని గుండె పంప్ చేసి శరీరంలోని అన్ని భాగాలకు అందేలా చేస్తుంది. ఇదో నిరంతర ప్రక్రియ. అంటే ఒకరకంగా సిరలు డ్రైనేజీ వ్యవస్థ మాదిరిగా పనిచేస్తాయన్నమాట. ఏ కారణంతోనైనా కాలి సిరల పనితీరు దెబ్బతింటే ఈ డ్రైనేజీ వ్యవస్థ కుప్పకూలుతుంది. ఫలితంగా చెడు రక్తం పైకి వెళ్లకుండా కాళ్ల కింది భాగంలోనే పోగుపడుతూ వస్తుంది. ఇదే సిర జబ్బు (సీవీఐ)కు దారితీస్తుంది. నిజానికిది అంత ప్రమాదకరమైంది, హానికరమైంది కాదు. కానీ నొప్పితో తీవ్ర ఇబ్బంది కలిగిస్తుంది. రోజువారీ పనులకూ ఆటంకం కలిగిస్తుంది. కొందరికి తీవ్రంగానూ పరిణమించొచ్చు. మొదట్లో కాళ్లు ఉబ్బుతాయి. క్రమంగా చర్మం రంగు మారి, నల్లటి మచ్చలు ఏర్పడతాయి. సమయానికి చికిత్స తీసుకోకపోతే పైపైన మచ్చలు చర్మం లోపలికీ చేరుకుంటాయి. వాటి సైజు పెద్దగా అవుతుంది. చివరికి పుండ్లు పడతాయి. కొన్నిసార్లు వీటికి చికిత్స చేయటమూ కష్టమవుతుంది.

### కారణాలేంటి?

దీర్ఘకాలంగా లోపలి సిరల్లో రక్తం గడ్డల మూలంగా చర్మం నల్లబడటం
సీవీఐ కారణంగా చర్మం మీద నల్లటి మచ్చలు ఏర్పడటం
చర్మం నలుపును నిర్లక్ష్యం చేయటం వల్ల పుండ్లు పడటం

కాలి సిరల్లో కవాటాలుంటాయి. రక్తం పైకి వెళ్లగానే మూసుకోవటం వీటి ప్రత్యేకత. ఇలా రక్తం కిందికి జారకుండా చూస్తాయి. ఇవి సరిగా పనిచేయకపోవటమే సిర జబ్బుకు మూలం. కవాటాలు దెబ్బతింటే సరిగా మూసుకోవు. దీంతో గురుత్వాకర్షణ ప్రభావంతో రక్తం పైకి వెళ్లటం కష్టమవుతుంది. కిందికి జారి అక్కడే పోగు పడుతుంది. సిర జబ్బుకు రకరకాల అంశాలు కారణమవుతుంటాయి. అన్నింటికన్నా ముఖ్యమైంది కాలి లోపలి సిరల్లో రక్తం గడ్డలు ఏర్పడటం (డీవీటీ). ఇది గలవారికి సీవీఐ ముప్పు ఎక్కువ. కొన్నిసార్లు డీవీటీ తగ్గినా రక్తం గడ్డలు పూర్తిగా కరగకపోవచ్చు. ఒకవేళ కరిగినా కవాటాలను దెబ్బతీయొచ్చు. దీంతో చెడు రక్తం పైకి వెళ్లే ప్రక్రియ అస్తవ్యస్తమవుతుంది. డీవీటీ గల కొందరిలో రక్తం గడ్డలు సిరల్లో శాశ్వతంగానూ ఉండిపోవచ్చు. దీంతో డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతిని చర్మం రంగు మారుతుంది. నడకను, వ్యాయామాన్ని చులకనగా చూడటమూ కారణమే. పిక్కను రెండో గుండెగా అభివర్ణిస్తుంటారు. పిక్కలోని కండరాలూ పంప్ మాదిరిగా పనిచేస్తాయి మరి. ఇవి సంకోచిస్తూ సిరల్లోని రక్తాన్ని పైకి నెడతాయి. నడక, వ్యాయామం చేయకపోతే కండరాల పంపింగ్ సామర్థ్యం కుంటు పడుతుంది. దీంతో చెడు రక్తం అక్కడే పోగుపడుతుంది. కొందరిలో కవాటాలు వెడల్పు కావటంతోనూ అవి సరిగా మూసుకోకపోవచ్చు.

కొందరికి పుట్టుకతోనే కాలి సిరలు సరిగా ఏర్పడకపోవచ్చు. లోపలి సిరలు అసలే ఉండకపోవచ్చు కూడా. ఇలాంటివారికి చిన్న వయసులోనే సిర జబ్బు ముంచుకొస్తుంది.

లక్షణాలు ఇవీ..

కాళ్లు బరువుగా, నొప్పిగా లేదా అలసినట్టు అనిపించటం.
రాత్రిపూట పిక్కలు పట్టేయటం.
నిల్చున్నప్పుడు నొప్పి తీవ్రం కావటం, పాదాలు పైకి పెట్టినప్పుడు హాయిగా అనిపించటం.
కాళ్లలో దురద పెట్టినట్టు, మండినట్లు, సూదులు పొడుస్తున్నట్టు అనిపించటం.
కాళ్ల కింది భాగం, మడమలు ఉబ్బటం. ముఖ్యంగా కొద్దిసేపు నిల్చున్న తర్వాత, సాయంత్రం వేళ ఉబ్బటం.
కాళ్లు లేదా పాదం మీది చర్మం దురద పెట్టటం లేదా పొలుసులు కట్టటం.
చర్మం కళ తప్పటం, రంగు మారటం. నల్లటి మచ్చలు ఏర్పడటం.
పుండ్లు పడటం, పుండ్లు త్వరగా మానకపోవటం.
సిరలు ఉబ్బి, మెలికలు తిరిగినట్టు కనిపించటం (వెరికోజ్ వీన్స్).

### నిర్ధారణ ఎలా?

కాలి కింది భాగాల్లో చర్మం ముదురు రంగులోకి మారుతున్నా, నల్లగా అవుతున్నా కారణమేంటన్నది గుర్తించటం చాలా ముఖ్యం. ఇందుకు కొన్ని పరీక్షలు ఉపయోగపడతాయి. జబ్బు నిర్ధారణకే కాకుండా సరైన చికిత్సను ఎంచుకోవటానికీ ఇవి తోడ్పడతాయి.

వీనస్ డాప్లర్ స్టడీ: దీన్నే వీనస్ డాప్లర్ అల్ట్రాసౌండ్ పరీక్ష అనీ అంటారు. ఇది శబ్ద తరంగాల సాయంతో సిరల దృశ్యాలను తీస్తుంది. ఎక్కడెక్కడ సిరలు దెబ్బతిన్నాయో, అడ్డంకులున్నాయో తెలుస్తాయి.

ఎంఆర్ఐ వీనోగ్రామ్: ఇది సిరలను, వాటిల్లో రక్త ప్రసరణ తీరును తెలుసుకోవటానికి తోడ్పడుతుంది.

వీనస్ యాంజియోగ్రఫీ: అవసరమైతే ఇదీ చేయాల్సి ఉంటుంది. ఇందులో సిరల్లోకి వర్ణద్రవ్యాన్ని ఇచ్చి, ఎక్స్‌రే ద్వారా పరిశీలిస్తారు. దీంతో లోపల అడ్డంకులు, మార్గం సన్నబడటం వంటి మార్పులు బయటపడతాయి.

రక్త పరీక్షలు: కొన్నిసార్లు రక్తం గడ్డలు కడుతోందా? ఇవి అసాధారణంగా ఉన్నాయా? అనేవి తెలుసుకోవటానికి ప్రత్యేక రక్త పరీక్షలూ అవసరమవుతాయి.

### ఏంటీ చికిత్స?

చాలామందికి మందులు, జీవనశైలి మార్పులు, వ్యాయామాలు, కంప్రెషన్ సాక్స్‌తోనే సిర జబ్బు నయమవుతుంది. సమస్య ముదురుతున్న తీరు, ఇతర జబ్బులను బట్టి చికిత్సలను నిర్ణయిస్తారు. సిరల్లో రక్త ప్రసరణను మెరుగు పరచటం, పుండ్లు మానేలా, పుండ్లు తిరగబెట్టకుండా చూడటం, చర్మం ఆకర్షణీయంగా కనిపించేలా చేయటం, నొప్పి, వాపు తగ్గించటం వీటి ఉద్దేశం.

జీవనశైలి మార్పులు: గుండె కన్నా పాదాలు 10 లేదా 12 అంగుళాల ఎత్తుగా ఉండేలా చూసుకుంటే కాలి సిరల్లో పీడనం తగ్గుతుంది. కాబట్టి పడుకునేటప్పుడు పాదాల కింద ఒకట్రెండు దిండ్లు పెట్టుకోవటం మంచిది. పగటి పూట కూడా ఇలా చేయొచ్చు.

రోజూ క్రమం తప్పకుండా ఐదు నుంచి ఆరు కిలోమీటర్ల దూరం నడవాలి. దీంతో పిక్క కండరాలు సంకోచించి, రక్తం పైకి వెళ్లటానికి వీలవుతుంది. పిక్క కండరాలను బలోపేతం చేసే.. పాదాలు, మడమలను వంచే వ్యాయామాలూ మేలు చేస్తాయి.

అధిక బరువుతో సిరల మీద ఒత్తిడి ఎక్కువగా పడుతుంది. కవాటాలు దెబ్బతినే ప్రమాదముంది. కాబట్టి బరువు అదుపులో ఉంచుకోవాలి.

కంప్రెషన్ సాక్స్: పగటి పూట కాళ్లకు కంప్రెషన్ సాక్స్ విధిగా ధరించాలి. ఇవి లేకుండా నడవరాదు. ఈ ప్రత్యేకమైన సాక్స్ మడమ వద్ద బిగుతుగా పైకి వెళ్తున్నకొద్దీ వదులుగా ఉంటాయి. ఇలా ఇవి కండరాలను నొక్కి పట్టటం వల్ల కాళ్లలో రక్తం పై వైపునకు కదులుతుంది. కిందికి జారటం తగ్గుతుంది. కాళ్లలో అసౌకర్యం, వాపు తగ్గుతాయి.

మందులు, చికిత్సలు: చర్మం ఇన్‌ఫెక్షన్, పుండ్లు తగ్గటానికి యాంటీబయాటిక్స్ అవసరమవుతాయి. రక్తం గడ్డలు తగ్గటానికి, నివారించటానికి రక్తాన్ని పలుచగా చేసే మందులు కూడా వేసుకోవాల్సి ఉంటుంది.

దెబ్బతిన్న సిరలోకి ద్రావణాన్ని ఎక్కించే స్క్లీరోథెరపీ.. రేడియో తరంగాలు లేదా లేజర్ సాయంతో సిరను వేడి చేసి, మూసేసే ఎండోవీనస్ థర్మల్ ఎబ్లేషన్ ప్రక్రియలూ అందుబాటులో ఉన్నాయి.

సర్జరీ: జీవనశైలి మార్పులు, మందులతో ఫలితం కనిపించకపోతే సర్జరీ చేయాల్సి ఉంటుంది. దెబ్బతిన్న కవాటాలను సరిచేయటం (వీనస్ వాల్వులోప్లాస్టీ), చంకలోని సిరను తెచ్చి అతికించటం (ఆగ్జిలరీ వీన్ ట్రాన్స్‌ఫర్), దెబ్బతిన్న చోటుకు అటూ ఇటూ కొత్త సిరను అతికించటం (వీనస్ బైపాస్) వంటి పద్ధతులు ఉపయోగపడతాయి. కాళ్ల వాపు తగ్గకపోయినా, సిరల లోపలి మార్గం సన్నబడినా ఇప్పుడు సిరల్లో స్టెంట్ వేయటమూ అందుబాటులో ఉంది. దీంతో రక్తం పైకి ప్రసారమయ్యే ప్రక్రియ పుంజుకుంటుంది. దీన్ని చిన్న కోతతోనే చేస్తారు. పైకి పెద్దగా మచ్చేమీ పడదు.

నివారించుకోవచ్చా?

అన్నిసార్లూ సిర జబ్బును నివారించుకోలేకపోవచ్చు. కానీ కొన్ని జీవనశైలి మార్పులతో ముప్పును తగ్గించుకోవచ్చు.

పొగ తాగటం, పొగాకు నమలటం వంటి అలవాట్లుంటే మానెయ్యాలి.
బిగుతైన దుస్తులు, బెల్టులు ధరించటం మానెయ్యాలి.
అప్పుడప్పుడంటే ఏమో గానీ ఒక అలవాటుగా ఎత్తు మడమల చెప్పులు, షూ ధరించొద్దు.
మరీ ఎక్కువసేపు కూర్చోవటం లేదా నిల్చోవటం చేయొద్దు.
బరువు అదుపులో ఉంచుకోవాలి.

క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. అయితే ఊబకాయం వంటి సిర జబ్బు ముప్పు కారకాలు గలవారు మోకీళ్లను తరచూ కుదుపులకు గురిచేసే గెంతటం, తాడాట వంటి వ్యాయామాలు చేయరాదు. బరువులు ఎత్తటం, కుదుపులకు గురిచేయని వ్యాయామాలైతే సిరలకు ఎంతో మేలు చేస్తాయి.

# చైనా సాయంతోనే పాక్ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం

పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం వచ్చిందంటే, అందుకు చైనా అందించిన ఆర్థిక, ద్రవ్యపరమైన సహాయమే ప్రధాన కారణమని పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ అన్నారు. చైనా-పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ (సీపెక్) కింద చేపట్టిన వివిధ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి బీజింగ్‌తో కలిసి పనిచేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. చైనా రాయబారి జియాంగ్ జైడాంగ్‌తో జరిగిన సమావేశంలో షెహబాజ్ షరీఫ్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు అధికారిక ప్రకటన వెలువడింది.పాకిస్థాన్, చైనా మధ్య ఉన్న చారిత్రక, బలమైన, అన్ని కాలాల్లోనూ కొనసాగే వ్యూహాత్మక సహకార భాగస్వామ్యాన్ని గుర్తు చేస్తూ, ప్రస్తుతం కొనసాగుతున్న సీపెక్ ప్రాజెక్టుల విజయవంతమైన అమలు కోసం చైనాతో కలిసి పనిచేయడానికి పాకిస్థాన్ పూర్తిగా నిబద్ధతతో ఉందని ప్రధాని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెషావర్, కరాచీల మధ్య రైలు మార్గాన్ని ఆధునీకరించే ఎంఎల్-1 (మెయిన్ లైన్-1) రైల్వే ప్రాజెక్ట్, కారకోరం హైవే పునర్నిర్మాణం, గ్వాదర్ పోర్ట్ కార్యాచరణ, అలాగే వ్యవసాయం, పారిశ్రామిక, ఐటీ రంగాల్లో సహకారం వంటి కీలక ప్రాజెక్టులను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు."పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడానికి, దేశ స్థూల ఆర్థిక దృక్పథాన్ని మెరుగుపరచడానికి చైనా నిరంతరం అందిస్తున్న ఆర్థిక సహాయానికి పాకిస్థాన్ తరపున ప్రధాని షరీఫ్ కృతజ్ఞతలు తెలిపారు" అని అధికారిక ప్రకటన పేర్కొంది. ఇది తమ ప్రభుత్వ సామాజిక-ఆర్థిక అభివృద్ధి అజెండాకు చాలా కీలకమని ఆయన అన్నారు.

60 బిలియన్ డాలర్లకు పైగా విలువైన సీపెక్ ప్రాజెక్టు గ్వాదర్ పోర్టును చైనాలోని జిన్‌జియాంగ్ ప్రావిన్స్‌తో కలుపుతుంది. బీజింగ్ చేపట్టిన ప్రపంచ మౌలిక సదుపాయాలు, పెట్టుబడి కార్యక్రమమైన బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ (బీఆర్ఐ)లో సీపెక్ అతిపెద్ద భాగస్వామ్యంగా పరిగణించబడుతోంది. 2013లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు విలువ కాలక్రమేణా 62 బిలియన్ డాలర్లకు పైగా పెరిగింది. అయితే, ఈ కారిడార్ పాక్ ఆక్రమిత కశ్మీర్ గుండా వెళుతుండటంతో భారత్ దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.షరీఫ్, జియాంగ్‌ల మధ్య జరిగిన ఈ సమావేశంలో ప్రాంతీయ భద్రతా పరిస్థితులు, ముఖ్యంగా ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఇటీవలి ఉద్రిక్తతలు కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం. సంక్షోభానికి చర్చలు, దౌత్యం ద్వారా శాంతియుత పరిష్కారం కోసం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలితో సహా ప్రతి దౌత్య వేదికపై పాకిస్థాన్ పోషిస్తున్న చురుకైన, సానుకూల పాత్రను చైనా రాయబారి ప్రశంసించినట్లు ప్రకటన వెల్లడించింది.

## ఐఏఎస్ ఆమ్రపాలికి క్యాట్‌లో ఊరట.. ఏపీ నుంచి మళ్లీ తెలంగాణకు కేటాయింపు

- మొదటి పేజీ తరువాయి

చేపట్టే అవకాశం ఉంది.

కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ (డీఓపీటీ) జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఆమ్రపాలి దాదాపు నాలుగు నెలల క్రితం ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు వెళ్లారు. అయితే, దీనిని సవాల్ చేస్తూ, తనను తెలంగాణకు కేటాయించాలని కోరుతూ క్యాట్‌ను ఆశ్రయించారు. ఆమె పిటిషన్‌పై విచారణ జరిపిన క్యాట్,

ఇరుపక్షాల వాదనలు విన్నది. అనంతరం, ఆమ్రపాలి అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుంటూ ఆమెకు అనుకూలంగా తీర్పు వెలువరించింది.

## ఆ విమానం బ్లాక్ బాక్స్ ను విదేశాలకు పంపలేదు

- మొదటి పేజీ తరువాయి

(హెలికాప్టర్లు, చిన్న విమానాల సదస్సు 2025) సందర్భంగా మంత్రి రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "బ్లాక్ బాక్స్‌ను విదేశాలకు పంపారనేవన్నీ కేవలం ఊహాగానాలే. బ్లాక్ బాక్స్ భారత్‌లోనే ఉంది. ప్రస్తుతం దీనిని ఏఏఐబీ విచారిస్తోంది," అని ఆయన స్పష్టం చేశారు.

జూన్ 12న లండన్ వెళ్లాల్సిన ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్ విమానం, అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన కొద్దిసేపటికే సమీపంలోని ఒక హాస్టల్ కాంప్లెక్స్‌పై కుప్పకూలిన విషయం తెలిసిందే. ఈ ఘోర దుర్ఘటనలో విమానంలో ప్రయాణిస్తున్న 241 మంది ప్రాణాలు కోల్పోగా, ఒక ప్రయాణికుడు మాత్రమే అదృష్టవశాత్తూ ప్రాణాలతో బయటపడ్డారు. ప్రమాద స్థలం నుంచి జూన్ 13న బ్లాక్ బాక్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

బ్లాక్ బాక్స్ నుంచి సమాచారాన్ని వెలికితీయడానికి ఎంత సమయం పడుతుందని విలేకరులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, ఇది సాంకేతిక అంశమని, ఏఏఐబీ సరైన పద్ధతులను అనుసరించి విచారణ జరుపుతోందని తెలిపారు. "ఏఏఐబీని దర్యాప్తు చేయనివ్వండి, పూర్తి ప్రక్రియను అనుసరించనివ్వండి" అని ఆయన సూచించారు.

ఈ దుర్ఘటన జరిగిన వెంటనే, ప్రమాద కారణాలను దర్యాప్తు చేయడానికి ప్రభుత్వం ఒక ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు ప్రకటించింది. ప్రమాదానికి ముందు క్షణాల్లో ఏం జరిగిందో తెలుసుకోవడానికి బ్లాక్ బాక్స్ డీకోడింగ్ చాలా కీలకమని మంత్రి గతంలోనే పేర్కొన్నారు. ప్రస్తుతం ఏఏఐబీ నిపుణులు బ్లాక్ బాక్స్‌లోని డేటాను విశ్లేషించే పనిలో నిమగ్నమై ఉన్నారు.

## ఏపీ వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలపై ఆంక్షల తొలగింపు

- మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం ప్రకారం.. వార్డు సచివాలయ ఉద్యోగులు ఇకపై తమ సొంత మండలానికి బదిలీపై వెళ్లవచ్చు. దీంతోపాటు, ప్రస్తుతం పనిచేస్తున్న పట్టణంలోని ఇతర వార్డులకు లేదా ఉమ్మడి జిల్లా పరిధిలోని ఇతర మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు బదిలీ అయ్యేందుకు కూడా అవకాశం కల్పించింది. ఇదివరకున్న నిబంధన ప్రకారం సొంత మండలానికి బదిలీపై వెళ్ళే అవకాశం లేదు. ఈ మార్పు వల్ల చాలా మంది ఉద్యోగులకు ప్రయోజనం చేకూరుతుందని భావిస్తున్నారు.అయితే, వార్డు సచివాలయ ఉద్యోగులకు బదిలీ విషయంలో వెసులుబాటు కల్పించడంపై గ్రామ సచివాలయ ఉద్యోగుల నుంచి భిన్నమైన స్పందన వ్యక్తమవుతోంది. తమకు కూడా ఇదే తరహాలో బదిలీ నిబంధనలను సడలించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఒకే శాఖకు చెందిన ఉద్యోగుల విషయంలో రెండు వేర్వేరు నిబంధనలు అమలు చేయడం సరైన పద్ధతి కాదని వారు అభిప్రాయపడుతున్నారు.ఈ నేపథ్యంలో, తమకు కూడా సొంత మండలాల్లో పనిచేసే అవకాశం కల్పించాలని కోరుతూ అన్ని జిల్లా, మండల కేంద్రాల్లోని సంబంధిత అధికారులకు వినతిపత్రాలు సమర్పించాలని గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పరిణామం సచివాలయ ఉద్యోగుల వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## ఒకరిని పరామర్శించేందుకు వచ్చి... ముగ్గురిని చంపేశారు

- మొదటి పేజీ తరువాయి

తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పరామర్శ పేరుతో జగన్ అరాచకాన్ని సృష్టించారని వారు ఆరోపించారు.మంగళవారం పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం కొత్తూరులో టీడీపీ సీనియర్ నేత, దివంగత మాజీ స్పీకర్ కోడెల శివప్రసాద్ రావు విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు.సత్తెనపల్లి మండలం రెంటపాళ్లలో ఒక బెట్టింగ్ రాయుడి కుటుంబాన్ని పరామర్శించడానికి వైఎస్ జగన్ వెళ్లడం సిగ్గుచేటని కన్నా లక్ష్మీనారాయణ వ్యాఖ్యానించారు. పరామర్శ పేరుతో వచ్చి, జగన్ అరాచకం సృష్టించారని ఆయన మండిపడ్డారు. వైసీపీ ఉప సర్పంచ్ నాగ మల్లేశ్వరరావు ఆత్మహత్యకు కూడా జగనే కారణమని కన్నా ఆరోపించారు. తాజాగా ఆయన పర్యటన వల్ల ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారని, వారి కుటుంబాలకు జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

నరసరావుపేట టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ, రెంటపాళ్లలో పరామర్శ పేరుతో వైఎస్ జగన్ సత్తెనపల్లిలో అలజడి సృష్టించారని ఆరోపించారు. జగన్ భారీ కాన్వాయ్‌తో అట్టహాసంగా చేసిన ర్యాలీ కారణంగా ట్రాఫిక్ నిలిచిపోయి, అంబులెన్స్‌కు దారి దొరక్క ఒకరు మరణించారని తెలిపారు. మరో ఇద్దరు కూడా ఇదే పర్యటన వల్ల చనిపోయారని ఆయన వివరించారు. ఒకరిని పరామర్శించడానికి వచ్చి, ముగ్గురి మరణానికి కారణమయ్యారని జగన్‌పై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం వారు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.

## రిపోర్టర్‌పై దాడి కేసు.. మోహన్ బాబు పిటిషన్‌పై విచారణ వాయిదా

- మొదటి పేజీ తరువాయి

గతంలో రంజిత్ అనే విలేకరిపై దాడి చేశారన్న ఆరోపణలతో మోహన్‌బాబుపై పహాడీషరీఫ్ పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసును కొట్టి వేయాలని కోరుతూ ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఇదే కేసుకు సంబంధించి మోహన్‌బాబుకు ఇదివరకే సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది.

## అది ఫేక్ వీడియో అంటారా?... జగన్‌పై షర్మిల ఫైర్

- మొదటి పేజీ తరువాయి

జగన్ ప్రజలను వంచించారని, అధికారం చేతిలో ఉన్నప్పుడు ప్రజల వద్దకు వెళ్లని ఆయన, ఇప్పుడు ఓటమి తర్వాత జన సమీకరణ పేరుతో బల ప్రదర్శనలకు దిగుతున్నారని ఆమె మండిపడ్డారు.

మాజీ సీఎం జగన్ పల్నాడు జిల్లా పర్యటన సందర్భంగా సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన విషాద ఘటనపై షర్మిల స్పందించారు. జగన్ కారు సైడ్ బోర్డుపై నిలబడి ప్రయాణించడం మొదటి తప్పని, ఆయన షేక్ హ్యాండ్ ఇస్తున్న సమయంలోనే ఈ దురదృష్టకర సంఘటన చోటుచేసుకుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనకు సంబంధించిన వీడియోను ఫేక్ అని ప్రచారం చేయడం అత్యంత దురదృష్టకరమని ఆమె వ్యాఖ్యానించారు.జగన్ తీరును తూర్పారబడుతూ షర్మిల, "జగన్‌కు ఏ నిబంధనలు, ఆంక్షలు వర్తించవా? మూడు వాహనాలకు అనుమతి ఉంటే, ఏకంగా ముప్పై వాహనాలతో వెళుతున్నారు. కార్ల కింద అమాయకులను నలిపేస్తూ, మానవత్వం గురించి మాట్లాడటం ఎంతవరకు సమంజసం?" అని తీవ్రంగా ప్రశ్నించారు. అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై సమాధానం చెప్పే ధైర్యం కూడా జగన్‌కు లేదని ఆమె దుయ్యబట్టారు. "రుషికొండలను ఎందుకు బోడిగా మార్చారు? మద్యపాన నిషేధం అమలు చేస్తామని హామీ ఇచ్చి, మద్యం కుంభకోణానికి ఎందుకు పాల్పడ్డారు?" అంటూ జగన్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని తిరిగి నిలబెట్టాల్సిన అవసరం ఉందని భావించే అధిష్ఠానం తనను ఇక్కడికి పంపిందని షర్మిల తెలిపారు. తనకు, జగన్‌కు మధ్య ఉన్న వ్యక్తిగత విభేదాలు రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలతో పోలిస్తే చాలా చిన్నవని ఆమె అన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాతే తమ మధ్య విభేదాలు తలెత్తాయని ఆమె వెల్లడించారు. బీజేపీకి వ్యతిరేకంగా పోరాడగలిగే సత్తా కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని షర్మిల ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## సింగయ్య మృతి కేసులో జగన్ కు నోటీసులు

- మొదటి పేజీ తరువాయి

వైసీపీ ప్రధాన కార్యలయానికి వెళ్లారు. అక్కడ వైసీపీ కార్యాలయ సెక్రటరీ లేళ్ల అప్పిరెడ్డికి నోటీసులు అందించారు. అంతేకాదు, సింగయ్య మృతికి కారణమైనదిగా భావిస్తున్న ఫార్చ్యూనర్ (%ూ 40 ఱు% 2349) వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకున్నారు.

## వైసీపీ అధినేత జగన్‌పై మరో కేసు నమోదు

- మొదటి పేజీ తరువాయి

పూర్తి వివరాల్లోకి వెళితే... ఫిబ్రవరి 19న మిర్చి రైతులను పరామర్శించేందుకు జగన్ గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లారు. అయితే, ఆ సమయంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉందని, వైసీపీ నేతలు ఎలాంటి ముందస్తు అనుమతి తీసుకోకుండా యార్డుకు వచ్చి హడావుడి చేశారని ఆరోపణలున్నాయి. మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నడిచే ప్రభుత్వ ప్రాంగణమైన మిర్చి యార్డులో జగన్ రాజకీయ ప్రసంగాలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఘటన నేపథ్యంలో జగన్‌తో పాటు మాజీ మంత్రి అంబటి రాంబాబు, వైసీపీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, కావటి మనోహర్‌నాయుడు, మాజీ ఎంపీ మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి తదితరులపై నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. వీరందరికీ ఇప్పటికే సెక్షన్ 41ఏ కింద నోటీసులు జారీ చేశారు. పోలీసులు పిలిచినప్పుడు నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరు కావాలని ఆ నోటీసుల్లో సూచించారు.కాగా, పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటన సందర్భంగా సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన ఘటనలోనూ జగన్‌పై కేసు నమోదైన విషయం విదితమే. తాజాగా గుంటూరు మిర్చి యార్డు ఘటనతో ఆయనపై మరో కేసు నమోదైనట్లయింది.

## మహంకాళి బోనాలు... గత ఏడాది తప్పులు పునరావృతం కావొద్దని మంత్రి పొన్నం ఆదేశాలు

- మొదటి పేజీ తరువాయి

మహంకాళి బోనాల జాతర ఏర్పాట్లపై మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం ఉదయం దేవాలయ ప్రాంగణంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, ఆయా శాఖలు చేపడుతున్న పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని, వారికి ఆతిథ్యం ఇవ్వడంలో నగర ప్రజలు ఎప్పుడూ ముందుంటారని, ఈసారి కూడా అదే స్ఫూర్తిని కొనసాగించాలని మంత్రి కోరారు. ఉదయం నుంచి ఉపవాస దీక్షలతో, తలపై బోనాలతో అమ్మవారి దర్శనానికి వచ్చే మహిళా భక్తులకు ప్రాధాన్యతనిచ్చి, వారు త్వరగా దర్శనం చేసుకునేలా చూడాలని, వీఐపీలు సైతం ఇందుకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గత ఏడాది ఎదురైన చిన్న చిన్న సమస్యలను సమీక్షించుకొని, ఈసారి అలాంటి పొరపాట్లకు తావులేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ముఖ్యంగా దేవాలయం లోపల, వెలుపల విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయాలు తలెత్తకుండా విద్యుత్ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో తనిఖీలు చేయాలని మంత్రి స్పష్టం చేశారు. గోల్కొండ, బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం, లాల్ దర్వాజ బోనాలతో పాటు నగరంలోని సుమారు 3000 దేవాలయాల వద్ద జాతరలను విజయవంతం చేసేందుకు నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతర జరిగే ప్రాంతాల్లో అదనపు మంచినీటి సరఫరా చేయాలని జలమండలి అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, దేవాలయం చుట్టుపక్కల ప్రాంతాల్లో పూర్తిగా సీసీ రోడ్లు, అవసరమైన చోట్ల బీటీ రోడ్లు నిర్మించాలని కోరారు. గతంలో ఇక్కడ పనిచేసి, అనుభవం ఉన్న పోలీస్ ఇన్ స్పెక్టర్లను నియమిస్తే బందోబస్తు ఏర్పాట్లు మరింత సమర్థవంతంగా ఉంటాయని పోలీసు ఉన్నతాధికారులకు సూచించారు.

ఈ సమీక్షా సమావేశంలో దేవదాయ శాఖ కమిషనర్ వెంకట్రావ్, జిల్లా కలెక్టర్ హరిచందన, జాయింట్ కమిషనర్ విక్రం సింగ్ మాన్, ట్రాఫిక్ అదనపు కమిషనర్ జోయల్ డేవిస్, డీసీపీ రష్మి పెరుమాళ్, డిప్యూటీ మేయర్ మోతె శోభన్ రెడ్డి, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి, కార్పొరేటర్ చీర సుచిత్ర, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ రవికిరణ్, జలమండలి డైరెక్టర్ అమరేందర్ రెడ్డి, ఆలయ ఈవో మనోహర్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# షార్ట్ ఫాల్ ప్లాన్తో బిల్డింగ్ నిర్మాణం పూర్తి!

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

**బిల్డింగ్ అనుమతులు రాకుండానే మూడంతస్తులు కట్టిన వైనం!**

**4 నెలల్లో 2 సార్లు రీ సబ్మిట్ చేసిన డాక్యుమెంట్లు!**

**ప్రభుత్వ సర్వేనెం.76లో రెసిడెన్షియల్ నిర్మాణం!**

**దాదాపు 4 నెలలుగా జరుగుతున్న చర్యలు శూన్యం!**


**బిల్డర్తో ప్లానింగ్ అధికారుల వరకు మంతనాలు!**

**రూ.లక్షల్లో ముడుపులు తీసుకున్నారని ఆరోపణలు!**

**అనుమతులేని బిల్డింగ్ కి సహకరిస్తున్న ప్లానింగ్ అధికారులు!**

**చోద్యం చూస్తున్న కమిషనర్, సిసిపి, డిసిపి అధికారులు!**







**గోపాలపట్నం, పెన్ పవర్, జూలై 24 :** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పట్టణ ప్రణాళిక విభాగం జోన్ 8 పరిధిలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణానికి అడ్డేది..? పట్టించుకోవాల్సిన వార్డ్ ప్లానింగ్ సెక్రెటరీ నుంచి టిపిఎస్, ఏసిపి, టిపిఓ అధికారులు మౌనం వహిస్తూ.. అక్రమ నిర్మాణదారుడుకు సలహాలు, సూచనలిస్తూ.. బిల్డింగ్ అనుమతులు లేకుండానే దర్జాగా నిర్మాణం చేపడుతున్న బిల్డర్ కు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ జోన్లో అక్రమ నిర్మాణాలు పెరుగుతున్నాయి. అడ్డుకోవాల్సిన అధికారులు పూర్తి స్థాయిలో అక్రమ నిర్మాణాలకు సహకరిస్తూ తమకు తోచిన విధంగా కట్టుకోవడానికి ప్రోత్సహిస్తున్నారని ఆరోపిస్తున్నారు! అక్రమ కట్టడాలు పెంచిపోషించడంలోనూ జోన్ 8 మున్సిపల్ అధికారులు రికార్డులు సృష్టిస్తున్నారు. అనుమతులు లేకుండానే నిర్మాణం జరుగుతున్న టౌన్ప్లానింగ్ అధికారులు ముడుపుల మత్తులో ఉన్నారా..అనే సందేహం కలగక మానదని, ఈ నిర్మాణం చూస్తే తెలుస్తుంది.

జోన్ 8, జీవీఎంసీ 92వ వార్డు, వెంకటాపురం విలేజ్, పద్మనాభనగర్ పరిధిలో సర్వే నెం.76, బిపి నెం. 1086/0304/బి/జెడ్ 8/పిఏఆర్/2025తో నిర్మిస్తున్న బిల్డింగ్ కు మున్సిపల్ పట్టణ ప్రణాళిక అనుమతులు రాకుండానే నిర్మాణం దాదాపుగా పూర్తి చేశారని, స్థానికులు ఆరోపిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగం నుంచి అనుమతుల కోసం ఆన్లైన్లో అప్లోడ్ చేయవలసిన 15 రకాల ధ్రువపత్రాల జిరాక్స్ కాపీలపైన గెజిటెడ్ అధికారితో సంతకం చేయించాలి. అలా చేసిన ధ్రువపత్రాలను జీవీఎంసీ పట్టణ ప్రణాళిక ఆన్లైన్ వెబ్సైట్ కి పంపించాలి. వాటిని జోన్లవారీ ఏసిపి, టిపిఓ, టిపిఎస్ లాగిన్లకు పంపించి, నిబంధనలకు అనుకూలంగా బిల్డింగ్ అనుమతులిస్తారు. లేనిపక్షంలో షార్ట్ ఫాల్లో ఉంచుతారు. ప్రస్తుతం ఈ అపార్టుమెంటు అనుమతులు షార్ట్ ఫాల్లో ఉన్నా బిల్డింగ్ పనులు చకచక పూర్తి చేసుకోవడానికి బిల్డర్ నుంచి భారీ ముడుపులు తీసుకొని, అనుమతి లేకపోయిన ప్లాస్టింగ్లు పూర్తయి, వైట్వాష్ వేయడానికి సిద్ధంగా ఉందంటే టౌన్ప్లానింగ్ అధికారుల పాత్ర ఎంతవుందో ఇటే అర్ధమౌతుంది.

సర్వే నెం.76, వెంకటాపురంలో సింహాచలం భూములు, రెవెన్యూ భూములు అధికంగా ఉన్నాయి. ఈ భూముల్లో నిర్మాణం చేయాలంటే తప్పనిసరిగా ఎల్ఆర్సి గాని, రెవెన్యూ పట్టా ఉంటేగాని బిల్లింగ్ అనుమతులు ఇవ్వరు. దాదాపు 4 నెలలుగా ఈ బిల్డింగ్ పర్మిషన్ షార్ట్ ఫాల్లో ఉన్నప్పటికీ దర్జాగా బిల్డింగ్ పనులు నిలుపుదల చేయకుండా నిర్మాణం చేపట్టడంపై టౌన్ ప్లానింగ్ అధికారుల అవినీతి తారా స్థాయికి చేరిందని తెలుస్తుంది. అనుమతులకు ఆన్లైన్ దరఖాస్తు పెట్టారు. అప్పటి నుంచి నేటివరకు సుమారు 4 నెలలు కావస్తున్నా.. ఇప్పటికీ రెసిడెన్షియల్ బిల్డింగ్ అనుమతులు రాలేదంటే బిల్డింగ్కు సంబంధించిన డాక్యుమెంట్లు, పత్రాల్లో అనేక లోపాలు ఉన్నట్లు టౌన్ప్లానింగ్ అధికారుల విశ్వసనీయ సమాచారం. బిల్డింగ్ ప్లాన్ కోసం 4 నెలల్లో రెండుసార్లు ప్లాన్ రీ సబ్ మిషన్ చేశారు. అంతేకాకుండా టిపిఓ పద్మజ, టిపిఎస్ గోపన్న ఇద్దరు లాగిన్లోకి 2 సార్లు డాక్యుమెంటు వెరిఫికేషన్కు వెళ్లి, కూడా షార్ట్ఫాల్లో పెట్టారంటే, అనుమతుల కోసం సబ్మిట్ చేసిన పత్రాల్లో అవకతవకులున్నాయని అందువలనే అనుమతులు ఇవ్వకుండా షార్ట్ పాల్ లో పెట్టి, బిల్డర్తో మంతనాలు జరిపి, పర్మిషన్ లేకుండా కట్టుకునేందుకు లక్షల్లో ముడుపులు తీసుకున్నారని, జీవీఎంసీ అనుమతులు లేకుండా అక్రమంగా కడుతున్న బిల్డింగ్ పై గ్రేటర్ కమిషనర్ దృష్టి సారించాలని, అనుమతులేని అక్రమ నిర్మాణంపై చర్యలు చేపట్టాలని, ఈ అక్రమ కట్టడంపై యాక్షన్ తీసుకోకుండా ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో.. కమిషనరే నెగ్గు తేల్చాలని స్థానికులు కోరుతున్నారు!

## జల జీవన్ మిషన్ ద్వారా మల్లవరంలో తాగునీటి బోరు ఏర్పాటు

*బోరు పనులను ప్రారంభించిన సర్పంచ్ పుష్పలత*



**చింతపల్లి పెన్ పవర్ జూన్ 24 :** చింతపల్లి మేజర్ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న జల జీవన్ మిషన్ లో భాగంగా, మంగళవారం మల్లవరం గ్రామంలో బోరు పనులను గ్రామస్తుల ఆధ్వర్యంలో సర్పంచ్ దురియా పుష్పలత చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పుష్పలత మాట్లాడుతూ గ్రామస్తుల తాగునీటి అవసరాలపై ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని, ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలన్న లక్ష్యంతోనే ఈ బోరు పనులు చేపట్టబడ్డాయని తెలియజేశారు. ఇది పంచాయతీలోని గ్రామాల అభివృద్ధికి మరో ముందడుగని అన్నారు. ఈ బోరు పనులు పూర్తయ్యాక గ్రామంలో తాగునీటి సమస్యలు మెరుగ్గా పరిష్కారమవుతాయని ఆమె విశ్వాసం వ్యక్తం చేశారు. తమ గ్రామములో మంచినీటి బోరు ఏర్పాటుపై మల్లవరం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇకనుంచి ఊ టగడ్డలను ఆశ్రయించాల్సిన అవసరం ఉండదని స్థానిక మహిళలు ఆనందం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా బోరు మంజూరుకు కృషి చేసిన సర్పంచ్ పుష్పలతకు, రాష్ట్ర ప్రభుత్వానికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, యువత మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలు ఈ అభివృద్ధి చర్యపై సంతోషం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి మరియు స్థానిక పాలనకు కృతజ్ఞతలు తెలిపారు.

## అన్నవరం పోలీసులు అవగాహన ర్యాలీ

**మాదకద్రవ్యాల నిర్మూలనపై**




చింతపల్లిపెన్ పవర్ జూన్ 24: చింతపల్లిమండలం అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో మాదకద్రవ్యాల వినియోగాన్ని నిరోధించేందుకు మంగళవారం ఎస్ఐ వీరబాబు ఆధ్వర్యంలో, స్థానిక యువత, ప్రజలతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో భాగంగా ఎస్ఐ వీరబాబు మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం యువతను భవిష్యత్‌లో తీవ్రమైన మానసిక, శారీరక సమస్యలకు లోనుచేస్తుందని హెచ్చరించారు. యువత గంజాయి, నాటు సారా వంటి మాదక పదార్థాల వాడకంతో జీవితాలు నాశనమవుతున్నాయని తెలిపారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, తయారీ వంటి చట్ట విరుద్ధ చర్యలలో పాల్గొనే వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ర్యాలీలో యువత మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించే నినాదాలతో ప్రజల్లో చైతన్యాన్ని కలిగించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కొండము దొర, ఏపీఎస్పి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ రద్దుకై దేశవ్యాప్త సమ్మెకు సిద్ధం కండి



**సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చిన్నయ్య పడాల్ పిలుపు**

**చింతపల్లి పెన్ పవర్ జూన్ 24:** కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న లేబర్ కోడ్ లు రద్దు చేయాలని కోరుతూ, జూలై 9న జరుగనున్న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెకు ప్రతి కార్మికుడు సన్నద్ధం కావాలని సీఐటీయూ అల్లూరి జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్ పిలుపునిచ్చారు. మంగళవారం చింతపల్లి మండలంలో అంగన్వాడి కార్యకర్తలతో కలిసి సీఐటీయూ ప్రచురించిన లేబర్ కోడ్ పుస్తకాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చే కొత్త కార్మిక చట్టాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయి. ఇవి కార్మికుల జీవితాల్లో తీవ్రమైన నష్టాన్ని కలిగించనున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జూలై 9న జరుగనున్న సమ్మెలో దేశవ్యాప్తంగా అన్ని కేంద్ర కార్మిక సంఘాలు, రాష్ట్ర ఫెడరేషన్లు భాగస్వామ్యం కానున్నాయని చెప్పారు. ప్రతి కార్మికుడు, రైతు ఈ పోరాటంలో భాగమై తమ నిరసన వ్యక్తం చేయాలని చిన్నయ్య పడాల్ కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ప్రాజెక్టు సీనియర్ నాయకురాలు అక్కమ్మ, ప్రాజెక్టు కార్యదర్శి రాములమ్మ, సత్యవతి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## మీడియా శబ్దానికి ప్రభుత్వం స్పందించగా చింతపల్లిలో వైద్యురాలి నియామకం



పెన్ పవర్

**వైద్యులకు ధన్యవాదాలు తెలిపిన బీసీవై పార్టీ జిల్లా ఇంచార్జ్ కిల్లో రాజన్**

● చింతపల్లి ఆసుపత్రిలో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి విజ్ఞప్తి

చింతపల్లి,జూన్,పెన్ పవర్, 19:రైతు సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు బీసీవై పార్టీ జిల్లా ఇంచార్జ్ అయిన కిల్లో రాజన్ చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న తన పిల్లలు సోనియా, [illegible] చింతపల్లి హాస్పిటల్లో చేర్పించగా వైద్యులు సమర్థవంతంగా చికిత్స అందించి త్వరితగతిన ఆరోగ్యవంతులుగా చేసినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఆయన పేర్కొన్నారు: "ఏ చిన్న అనారోగ్యమైనా నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలి. పసరు మందులు వాడకూడదు, అవి ప్రమాదకరం. రోగం ముదిరిన తర్వాత ఆసుపత్రికి తీసుకొచ్చినా ఉపయోగం ఉండదు. ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నాయి. ప్రజలు అవగాహనతో ప్రభుత్వ వసతులను ఉపయోగించుకోవాలి. చిన్నపాటి ఆరోగ్య సమస్యలకు ప్రైవేట్ క్లినిక్‌లకు వెళ్లి డబ్బు వృధా చేయకండి."అన్నారు.

ఆదేవిధంగా, చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల కొరతను రాజన్ హైలైట్ చేస్తూ, ప్రస్తుతం ఆసుపత్రిలో పలు ఖాళీ పోస్టులు ఉన్నాయని, వైద్యుల సంఖ్య తక్కువగా ఉండటంతో పేషెంట్లను నర్సీపట్నం లేదా విశాఖపట్నం వంటి దూర ప్రాంతాలకు రిఫర్ చేయాల్సి వస్తోందని తెలిపారు. దీంతో సామాన్య ప్రజలపై ఆర్థిక భారం పడుతోందని పేర్కొన్నారు.ఆయన ప్రభుత్వం మరియు సంబంధిత ఆరోగ్య శాఖ అధికారులను తక్షణమే స్పందించి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ఆరోగ్యం కోసం ఇది అత్యవసరం అని ఆయన అన్నారు.

epaperpenpower.in
20 Jun 2025 - Page 6




- వైద్యులను నియమించాలని గతంలో డిమాండ్ చేసిన బీసీవై పార్టీ ఇంచార్జ్
- పెన్ పవర్ కలం ప్రభావం నూతన డాక్టర్ నియామకం
- బీసీవై పార్టీ జిల్లా ఇంచార్జ్ కిల్లో రాజన్

**పెన్ పవర్ EXCLUSIVE ఎఫెక్ట్**

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూన్ 24:** అల్లూరి సీతారామరాజు జిల్లా బీసీవై పార్టీ జిల్లా ఇంచార్జి కిల్లో రాజన్ ఆధ్వర్యంలో చేసిన డిమాండ్‌కు ప్రభుత్వం తక్షణమే స్పందించి చింతపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ను నియమించడం అభినందనీయమైన పరిణామంగా నిలిచింది. ఈ చర్య స్థానిక ప్రజలకు, ముఖ్యంగా ఆదివాసీ జనాభాకు ఎంతో ఊరటనిచ్చింది.ఈ సమస్యను వెలుగులోకి తీసుకురావడంలో పెన్ పవర్ పత్రిక కీలక పాత్ర పోషించిందని, మీడియా ద్వారా వచ్చిన స్టేట్‌మెంట్‌ను ప్రభుత్వ యంత్రాంగం పరిగణనలోకి తీసుకుని స్పందించిందని కిల్లో రాజన్ తెలిపారు."ప్రజల పక్షాన నిలబడే పాత్రికేయులు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం వల్లే ఈ రోజు డాక్టర్ని నియమించేలా అయ్యింది. ఇది మీడియా బలాన్ని, పాత్రికేయ ధైర్యాన్ని స్పష్టంగా చాటిచెబుతుంది," అని రాజన్ పేర్కొన్నారు.అలానే, "ఆదివాసీ ప్రాంతాలలోని ఆరోగ్య సేవలు మెరుగుపడాలని, ప్రతి గ్రామానికి కనీస వైద్య సౌకర్యాలు అందేలా ప్రభుత్వం కృషి చేయాలి" అని ఆయన కోరారు. పెన్ పవర్ పత్రిక నిరంతరం ప్రజల సమస్యలను వెలికితీయడం, ప్రభుత్వానికి ప్రజల స్వరం వినిపించడంలో వంతు తీసుకోవడం అభినందనీయం అని అన్నారు.రాజన్ పెన్ పవర్ యాజమాన్యానికి, పాత్రికేయులకు, మరియు ఈ విజయానికి తోడ్పడిన ప్రతి ఒక్కరికి ఆదివాసీ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సమస్యలను వెలుగులోకి తీసుకుని, అవి పరిష్కారాన్ని పొందేలా చేయడంలో మీడియా పాత్ర మరింత పెరగాలని ఆకాంక్షించారు.

# కొట్నపల్లి నల్ల రాయి క్వారీ శాశ్వతంగా నిలిపివేయాలి.



● జనసైనికుడు నైని సత్తిబాబు డిమాండ్...!



**హుకుంపేట పెన్ పవర్ జూన్24** :హుకుంపేట మండలం కొట్నపల్లి పంచాయతీ లో ఉన్న నల్లరాయి క్వారీని నిలిపివేయాలని ప్రజలు ఏడాది నుండి డిమాండ్ చేస్తున్నారు, క్వారీ వల్ల పర్యావరణానికి హాని కలుగుతోందని, ప్రజల జీవనోపాధి దెబ్బతింటోందని వారు ఆందోళన చేస్తున్న అధికారులు పట్టించుకోకుండా వుండటం చాలా బాధాకరమని ప్రజలకు అండగా ఉండకుండా క్వారీ యజమానులకు అండగా ఉండటం సరికాదని కొట్నపల్లి నల్ల రాయి క్వారీ నీ శాశ్వతంగా నిలిపివేయాలని జన సైనికుడు నైని సత్తిబాబు డిమాండ్ చేశారు. క్వారీ రాయి పేలులకు. ఉపయోగించే రసాయనాలు మరియు పేలుడు పదార్థాలు వలన మరియు. తవ్వకాల వల్ల పర్యావరణం తీవ్ర.దెబ్బతింటుంది. గాలి, నీరు కలుషిత మవుతున్నాయి. క్వారీ నుంచి వెలువడే దుమ్ము, ధూళి ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. శ్వాసకోశ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని నైని సత్తిబాబు పేర్కొన్నారు.క్వారీ వల్ల రైతుల పండించే పంటలు దెబ్బతింటున్నాయి. కొంతమంది రైతులు మిరియాలు ,కాఫీలు , వరి పంటలు దిగుబడి రాక తీవ్రంగా నష్టపోతున్నారు. దీంతో వారి జీవనోపాధి దెబ్బతింటోంది. అమాయక గిరిజన ప్రజలకు అండగా వుండాల్సిన అధికారులే ఎటువంటి హక్కు లేని క్వారీ యజమానులకు మద్దతు గా వుండటం బాధాకరం అన్నారు. ఎన్ ఎచ్ 516ఈ నిర్మాణం పూర్తి అయిందని మీ లాభాలు గురించి బయటకు అమ్మకాలు జరుగుతున్నాయని తవ్వకాలు శాశ్వతంగా ఆపాలని కొట్నపల్లి నల్ల రాయి క్వారీ అక్రమ మైనింగ్ జరుగుతోందని, నిబంధనలు పాటించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. క్వారీకి సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, సరైన చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఈ కారణాల వల్ల, కొట్నపల్లి ,తాడిపుట్టు పంచాయతీల బాధిత గ్రామాల ప్రజలకు క్వారీ శాశ్వతంగా నిలిపివేసి గిరిజన ప్రజలకు న్యాయం చేయాలని లేకుంటే ప్రజలు తో పాటు భారీ ఉద్యమం చేస్తామని జనసైనికుడు నైని సత్తిబాబు హెచ్చరించారు.

## జిల్లా ఆస్పత్రిలో వైద్య సేవలు మెరుగుపడాలి...!

- వైద్యులు హాజరుపై ఉన్న ఆరోపణలు లేకుండా చేయండి
- ప్రసవాలు పెరగాలి... మాతా శిశు మరణాలు లేకుండా చూడాలి..
- రిఫరల్ కేసులు సంఖ్య తగ్గేలా చూడండి..
- జిల్లా ఆసుపత్రి నూతన సూపరింటెండెంట్ తో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, ఏప్రిల్-22,** పార్వతీపురం మన్యం జిల్లా ఆస్పత్రిలో వైద్య సేవలు మెరుగుపడాలని భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా చైర్మన్ వంగల దాలి నాయుడు, నియోజకవర్గం చైర్మన్ సిరిసుపిల్లి సాయి శ్రీనివాస్, మండల అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకరరావు తదితరులు పార్వతీపురం మన్యం జిల్లా ఆస్పత్రి నూతన సూపరింటెండెంట్ గా బాధ్యతలు చేపట్టిన జి.నాగ శివ జ్యోతి ని మర్యాదపూర్వకంగా కలిసి స్వాగత శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ప్రజలకు ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించేలా కృషి చేయాలి అన్నారు. వైద్యుల హాజరు పై ఉన్న ఆరోపణలు ఇకపై లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో గిరిజన నిరుపేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు అధిక శాతం ఉండటం, వారంతా జిల్లా ఆసుపత్రి వైద్య సేవలపై ఆధారపడడం జరుగుతోందన్నారు. కాబట్టి జిల్లా ఆస్పత్రిలో ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందేలా చూడాలన్నారు. ముఖ్యంగా ఆసుపత్రి ప్రసవాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మాతా శిశు మరణాలు లేకుండా చూడాలన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా ఆసుపత్రి నుండి విజయనగరం, విశాఖపట్నం తదితర ప్రాంతాలకు రిఫరల్ కేసులు తగ్గేలా చర్యలు తీసుకోవాలని కోరారు. చిన్నపిల్లలకు, రోడ్డు ప్రమాద బాధితులకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ఆసుపత్రిలో పనిచేసినప్పుడు అందించిన సేవలు జిల్లా ప్రజలకు మళ్లీ అందుతాయని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి డా. నాగభూషణ రావును కూడా జిల్లా ఆస్పత్రిలో అవకాశం కల్పిస్తే గతంలో ప్రజలకు అందిన మెరుగైన వైద్య సేవలు అందే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లా ఆసుపత్రికి అవసరమైనవన్నీ ప్రభుత్వం సమకూర్చాలన్నారు. రోగుల రద్దీకి తగ్గట్టు వైద్యులు, టెక్నీషియన్లు, సిబ్బంది తదితర వసతులు కల్పించాలన్నారు., అవసరమైన అదనపు గదులు, మరమ్మత్తుల నిర్మాణం శరవేగంగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమం తమ పార్టీ ఇంచార్జ్ బత్తిన మోహన రావు ఆదేశాల మేరకు నిర్వహించటం జరిగిందనారు.

## అటవీ సంరక్షణ జీవకోటి పరిరక్షణ..

- అడవుల సంరక్షణ పై అవగాహన కల్పించిన అటవీ శాఖ అధికారులు..
- పాల్గొన్న అక్షర స్కూల్ విద్యార్థులు..



**కురుపాం, పెన్ పవర్, ఏప్రిల్ -22,**స్థానిక కురుపాం లో గల అక్షర పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు కురుపాం అటవీ శాఖ అధికారులు మంగళవారం ఒక ప్రత్యేక వాహణంలో పెద్దకొండ రిజర్వు ఫారెస్ట్ కు తీస్కొని వెళ్లారు.అనంతరం అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ అటవీ సంరక్షణ తో నే జీవకోటి పరిరక్షణ సాధ్యమవుతుందని కనుక అడవులను ఏ విధంగా పరిరక్షించుకోవాలి,అక్కడ జరుగుతున్న పనులు తదితర విషయాలపై పిల్లలకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమం లో అటవీ పరిధి అధికారి డి. గంగరాజు , అటవీ శాఖ సిబ్బంది, అక్షర స్కూల్ చైర్మన్ పి.సంతోష్ కుమార్ , పి. ఈ. టి మధు ,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో ఆట పాట లతో పాటు విద్య పై దృష్టి పెట్టాలి



**కురుపాం, పెన్ పవర్, ఏప్రిల్-22,**ప్రభుత్వ పాఠశాల, కాగుమాను గూడ గ్రామం లో 2024-25 విద్యా సంవత్సరం చివరి పని దినానికి ముందు రోజు మంగవారం పాఠశాలలో ఉపాధ్యాయులు జి. శ్రీను వాసరావు, తోట.శంకర రావు ఆధ్వర్యం లో తల్లి,దండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు . ఈ సమావేశంలో

ఉపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలందరూ వేసవి సెలవులలో కూడా సరదాగా ఆడుతూ,పాడుతూ ఉంటూ రోజుకు ఒక గంట సమయమైనా ఇచ్చిన హొమ్ వర్క్ చేయాలని,దీనికి తల్లి, దండ్రులు కూడా బాధ్యతగా శ్రద్ధ తీసుకోవాలన్నారు ,మరియు ఇంత వరకు ఈ విద్యా సవత్సరం లో విద్యార్థులు సాధించిన ప్రగతి నీ గూర్చి తల్లి, దండ్రులు

ముందర ఒక్కొక్క విద్యార్థి యొక్క సామర్థ్యాలను పరీక్షించారు ,చివర్లో ఈ విద్యా సవత్సరం లో విద్యార్థులు సాధించిన ప్రగతికి సంబందించిన హొలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్స్ ప్రతీ విద్యార్థికి వారి తల్లి, దండ్రులు ఎదుటన అందచేశారు. ఈ సమావేశానికి ఎస్.ఎం. సి కమిటీ చైర్మన్, మెంబర్స్ మరియు గామ పెద్దలు హాజరైయ్యారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం







**సింహాచలం, పెన్ పవర్, జూన్ 24** : ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరము స్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## బెహరాలో విద్యార్థులకు ఉచితంగా బ్రిడ్జి తరగతులు



**పెందుర్తి, పెన్ పవర్, జూన్ 24 :** ఈ సెట్ ద్వారా ఇంజినీరింగ్ రెండవ సంవత్సరం చేయదలచిన విద్యార్ధులకు జీవీఎంసీ 88వ వార్డు, నరవ బెహరా ఇంజినీరింగ్ కళాశాల చక్కని అవకాశాన్ని కల్పిస్తుంది. విద్యార్ధులకు ఉచిత బ్రిడ్జి తరగతులను కళాశాలలో నిర్వహిస్తున్నట్లు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డా.శ్రీధర్ పట్నాయక్ తెలిపారు. జూన్ 30వ తేదీ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు తరగతులు జరుగుతాయని ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్దులు పూర్తి వివరాలకు ఈ నెంబర్ను 89193 23950 సంప్రదించగలరని కోరారు.

## కట్టు వీధి గ్రామంలో జనసేన పార్టీ నేతల పర్యటన



గ్రామ సమస్యలపై ఆవేదన వ్యక్తం చేసిన గ్రామస్థులు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 24:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం రింతాడ పంచాయితీ కట్టువీధి గ్రామస్తుల ఆహ్వానంతో జనసేన పార్టీ మండల నాయకులు గ్రామ సమస్యలపై అవగాహన కోసం ప్రత్యేక పర్యటన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ సభ్యులు,జనసేన పార్టీ మండల నాయకులు ప్రముఖంగా పాల్గొన్నారు. పంచాయితీ జనసేన పార్టీ నూతన కమిటీ అధ్యక్షులు కొయ్యం ఇమ్మానుయేల్ (సిద్దు), ప్రధాన కార్యదర్శి గబులంగి గణేష్, కోశాధికారి సాగిన బ్రహ్మాజీ, ఉపాధ్యక్షులు పాంగి గిరిబాబు, మాచర్ల అనిల్ కుమార్,ఆధ్వర్యంలో జనసేన పార్టీ కోర్ కమిటి సభ్యులు గొర్లె వీర వెంకట్, కొయ్యం బాలరాజు ముఖ్యంగా వ్యవహరించారు. గ్రామస్థులు మాట్లాడుతూ, తమ గ్రామంలో అనేక సమస్యలు ఉన్నాయని తెలిపారు. ప్రధానంగా తాగునీటి లోపం, సిసి రోడ్లు, డ్రైనేజ్ సౌకర్యం లేకపోవడం, ఇళ్ల నిర్మాణానికి స్థలాల మంజూరులో జాప్యం, వీధిదీపాల లేని పరిస్థితులపై ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాల కాలంలో సమస్యలు విన్నవించినా పరిష్కారం జరగలేదని, ఓట్ల కోసమే నాయకులు గ్రామానికి వచ్చి, గెలిచిన తర్వాత గ్రామం వైపు కన్నెత్తి చూడరని వాపోయారు.ఈ సందర్భంగా జనసేన నాయకులు గ్రామ సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జనసేన నాయకుల పర్యటనను గ్రామస్తులు అభినందించారు. పార్టీకి తమ పూర్తి మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు.ఈ సందర్భంగా పాడేరు నియోజకవర్గం కోర్ కమిటీ సభ్యులు గొర్లె గిరి వెంకట్, మండల అధ్యక్షులు కొయ్యం బాలరాజు మాట్లాడుతూ, జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం కొనిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలు గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. పవన్ కళ్యాణ్ గిరిజన గ్రామాల్లో అభివృద్ధికి ముందడుగు వేస్తున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రింతాడ పంచాయితీ యూత్ అధ్యక్షులు కొర్ర రాజుబాబు, సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ కిల్లో సత్తిబాబు, ప్రణీత్ కుమార్ మరియు గ్రామ పెద్దలు నారాయణరావు, అప్పారావు, చిన్నరావు, రామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. యూత్ కూడా పెద్ద సంఖ్యలో హాజరై నాయకులకు మద్దతు తెలిపారు

## 26న పాడేరులో మెగా రక్తదాన శిబిరం



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 24:**ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ నెల 26న అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి జి. గౌరీ శంకర్రావు ఒక ప్రకటనలో తెలిపారు.స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) శాఖ స్థాపించి 70 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, బాకూరు ఎట్ పాడేరు బ్రాంచ్ ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరం నిర్వహించబడనుంది. ఈ మేరకు డిప్యూటీ మేనేజర్ ఏ. రవి కిరణ్, వి. శ్రీనివాస్ నాయుడు (ఎస్‌బీఐ పాడేరు బ్రాంచ్ లోకల్ యూనియన్ సెక్రటరీ), డిఎంఎన్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో వివరించారు.దేశవ్యాప్తంగా 70 ఏళ్ల సంబరాల్లో భాగంగా 70 వేల యూనిట్ల రక్తం సేకరణకు ఎస్‌బీఐ లక్ష్యంగా పెట్టుకుందని, ఈ కార్యక్రమానికి అనకాపల్లి యూనియన్ సెక్రటరీ పైలా ప్రసాద్ కూడా మద్దతు ప్రకటించారు. అరకు వ్యాలీ ఎస్‌బీఐ శాఖలోనూ అదే రోజు మెగా రక్తదాన శిబిరం జరుగనున్నట్లు తెలిపారు.ఈ శిబిరంలో యువతీ యువకులు, సర్వసాధారణ ప్రజలు చురుకుగా పాల్గొని రక్తదానం చేయాలని, ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని నిర్వాహకులు కోరుతున్నారు. రక్తదాతలకు ఎస్‌బీఐ గిఫ్ట్ కూపన్లు కూడా అందజేయనుంది.

## అనారోగ్యంతో ఉన్న వైసీపీ నాయకుని పరామర్శించిన చిన్న శ్రీను



**పద్మనాభం. పెన్ పవర్, జూన్ 24** :మండల కేంద్రమైన పద్మనాభం సర్పంచ్ తాలాడ పాప భర్త వైసిపి నాయకులు టి పద్మనాభ స్వామి (పద్దు) రోడ్డు ప్రమాదంలో కాలుకు దెబ్బ తగిలి గత 15 రోజులుగా ఇంట్లోనే ఉన్నారు దీనిని గమనించిన భీమిలి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి ఎం చిన్న శ్రీను మంగళవారం వైసిపి నాయకుడు పద్దు ఇంటికి వెళ్లి పరామ ర్శించారు ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు ఆయనతోపాటు ఎంపీపీ రాంబాబు పద్మనాభం మాజీ ఎంపీటీసీ పద్మనా భ స్వామి ,కృష్ణాపురం గాడు అప్పలరాజు, కృష్ణాపురం మాజీ సర్పంచ్ నారాయణరావు తదితరులు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ వ్యాపారంతో సంపాదించిన ఆస్తులు సీజ్

**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,**

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్,విజయనగరం, జూన్ 24 :**విజయనగరం జిల్లా రామభద్రపురం పోలీసు స్టేషను పరిధిలో నమోదైన గంజాయి కేసులో నిందితుడిగా అరెస్టు కాబడిన గంజాయి వ్యాపా రి శెట్టి ఉమా మహేశ్వరరావు అలియాస్ హుస్సే న్ అలియాస్ పుతిన్కు చెందిన రూ.1,89,84, 768/-ల విలువైన స్థిర, చరాస్తులను అటాచ్ చేస్తున్నట్లుగా విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జూన్ 24న తెలిపారు.విశాఖపట్నంలో నివాసం ఉంటున్న శెట్టి ఉమా మహేశ్వరరావు అలియాస్ హుస్సేన్ అలియాస్ పుతిన్ అనే వ్యక్తి కొంతమంది వ్యక్తుల సహకారంతో 147కిలోల గంజాయిని తరలిస్తుండగా రామభద్రపురం మండలం కొట్టక్కి చెక్ పోస్టు వద్ద పట్టుబడగా, ఈ కేసుతో ప్రమేయం ఉన్న ఆరుగురు నిందితులను అరెస్టు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. విచారణలో శెట్టి ఉమామహేశ్వరరావు అలియాస్ హుస్సేన్ అలియాస్ పుతిన్ అనే వ్యక్తిని ప్రధాన నిందితుడిగా గుర్తించి, పిటి వారంట్ తీసుకొని తే. 25-04-2025 దిన రామభద్రపురం పోలీసు లు అరెస్టు చేసారన్నారు. ఇటీవల ప్రభుత్వం గంజాయి అక్రమ రవాణను నియంత్రించుటలో భాగంగా గంజాయి వ్యాపారంతో కూడబెట్టిన అక్రమ ఆస్తులను అటాచ్ చేయాలని నిర్ణయిం చి, ఉత్తర్వులు జారీ చేయడంతో, చట్టపరమైన చర్యలకు ఉపక్రమించామన్నారు.విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాలతో గంజాయి కేసుల్లో అరెస్టు కాబడిన నిందితులు, వారు ఇటీవల కాలంలో సంపాదించిన అక్రమ ఆస్తుల ను వెలికి తీయాలని ఇచ్చిన ఆదేశాల మేరకు, ఒక్కొక్క గంజాయి కేసులో నిందితుల ఆస్తులపై పోలీసులు విచారణ చేపట్టారన్నారు. నిందితు డు శెట్టి ఉమామహేశ్వరరావుపై ఇప్పటికే అల్లూరి సీతారామరాజు జిల్లా, విజయనగ రం, విశాఖపట్నం సిటీ పరిధిలో ఏడు గంజాయి కేసులు నమోదైనట్లు, లాభసాటి వ్యాపారంగా భావించి, గంజాయి అక్రమ రవాణకు పాల్ప డుతున్నట్లుగా గుర్తించామన్నారు. విచారణలో భాగంగా అదనపు ఎస్పీ పి.సౌమ్యలత ఆధ్వ ర్యంలో బొబ్బిలి రూరల్



సిఐ కే.నారాయణ రావు, ఎస్ఐ వి.ప్రసాదరావు మరియు ఇతర పోలీసు అధికారులు, పలు రికార్డులను, డాక్యుమెంట్లును తనిఖీ చేసి, నిందితుడు శెట్టి ఉమామహేశ్వరరావు, తన భార్య స్వరూప రాణి, సోదరుడు వెంకటరావుల పేరున 2019 నుండి 2025 మధ్య కాలంలో గంజాయి వ్యాపా రంతో సంపాదించిన స్థిర, చరాస్థుల మార్కెట్ విలువ రూ.1,89,84,768/- ఉంటుందని గుర్తిం చామన్నారు. గంజాయి వ్యాపారంతో సంపా దించిన అక్రమ ఆస్తులను ఎవరికీ విక్రయించ కుండా చట్ట పరిధిలో ఫ్రీజ్చేసినట్లుగా నోటీసులు కూడా జారీ చేసామన్నారు. ఫ్రీజ్ చేసిన ఆస్తులు చెన్నైలోని కాంపింటెంట్ అధారిటీ పరిధిలోకి వెళ్ళిపోయినట్లు, సదరు ఆస్తులను ఎవరి కొను గోలు చేసినా, చెల్లనేరవని, ప్రజలు గమనించా లని జిల్లా ఎస్పీ వరుల్ జిందల్ తెలిపారు. ఈ ప్రక్రియలో క్రియాశీలకంగా పని చేసిన అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, బొబ్బిలి రూరల్ సిఐ కే.నా రాయణరావు, రామభద్రపురం ఎస్ఐ వి. ప్రసా దరావు మరియు ఇతర పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు.

## సోషల్ వెల్ఫేర్ అధికారికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్పీఎస్ నాయకులు

- అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని విజ్ఞప్తి



**అనకాపల్లి, పెన్ పవర్ జూన్ 24 :**అనకాపల్లి జిల్లాకు ఇటీవల నియమితులైన కొత్త సాంఘిక సంక్షేమ శాఖ జిల్లా అధికారి బి. రమణానందం ని సోమవారం జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా నాయకులు కట్టమూరి మంగరాజు, దళిత బహుజన ఆదరణ సేవా సమితి జిల్లా అధ్యక్షులు కొల్లి చిన్న అప్పారావు మాట్లాడుతూ, ఇటీవల విడుదలైన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యుల నోటిఫికేషన్ విషయంలో అన్ని కులాలకు సమన్యాయం కల్పించాలని కోరినట్లు తెలిపారు.

అలాగే, ఎస్సీ, ఎస్టీ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలీస్, రెవెన్యూ శాఖల సమన్వయంతో గ్రామస్థాయిలో సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఈ ప్రతిపాదనలపై డిడి బి. రమణానందం సానుకూలంగా స్పందించి త్వరలో కార్యాచరణ చేపడతామని హామీ ఇచ్చారు.

## 65 ఏళ్లు పైబడిన వారికి ఇంటివద్దే రేషన్ పంపిణీ

- తహసీల్దార్ టి.రామకృష్ణ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూన్ 24:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధిలో రేషన్ డీలర్లు మరియు వీఆర్ఓలతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన తహసీల్దార్ ముఖ్యమైన నిర్ణయాన్ని ప్రకటించారు. ఈ నెల 26వ తేదీ నుండి 65 సంవత్సరాల పైబడిన వయోవృద్ధులందరికీ రేషన్‌ను వారి ఇంటి వద్దకే అందించనున్నట్లు తెలిపారు. వయోవృద్ధులకు జూలై నెల రేషన్‌ను ముందస్తుగా ఇస్తారని పేర్కొన్నారు. ఈ ప్రక్రియను పర్యవేక్షించేందుకు సంబంధిత గ్రామ వల్ఫేర్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్, వీఆర్ఓలను సూపర్వైజర్ అధికారులుగా నియమించారు.మొత్తం రేషన్ పంపిణీ ప్రక్రియను వీరే నేరుగా పర్యవేక్షిస్తారని తహసీల్దార్ తెలిపారు.ప్రస్తుతం జీకే వీధిలో మొత్తం 964 మంది 65 సంవత్సరాల పైబడిన వృద్ధులు ఉన్నారని అధికారులు గుర్తించారు.ఈ చర్య ద్వారా వయోవృద్ధుల కష్టాన్ని తగ్గిస్తూ ప్రభుత్వ సేవలను ఇంటి వద్దకే చేరుస్తున్నామని తహసీల్దార్ టి.రామకృష్ణ వివరించారు.

## కొండవల ప్రాంతా ల్లో రక్షణ గోడలు నిర్మించాలని





- వార్డ్ లో దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలి
- జీవీఎంసి మేయర్ పీలా శ్రీనివాసరావు
- నూతన కమిషనర్ కేతన్ గార్గ్ కు కార్పొరేటర్ మొల్లి హేమలత వినతి

**బిమిలి,పెన్ పవర్, జూన్ 24 :**ఐదవ వార్డ్ లో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలకు సత్వరమే శాశ్వత పరిష్కారం చూపాలని కార్పొ రేటర్ మొల్లి హేమలత జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావుకు నూతన కమిషనర్ కేతన్ గార్గ్ కు వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా వార్డ్ లో ఎప్పటినుండో పరిష్కారానికి నోచుకోనీ రాజీవ్ గృహకల్ప, జేఎన్ఎన్ యుఎం కాలనీ లలో యూజిడి సమస్య కు సత్వరం శాశ్వత పరిష్కారం చూపాలని,బొట్టవానిపాలెం నగరం పాలెం చెరువులును ఆధునీకరించాలని, శివశక్తి నగర్ నుండి మారికవలస 100 అడుగుల రోడ్డును కలుపుతూ బిటి రోడ్డు వేయాలని,వార్డు లో గల పార్కులు ఆక్రమణ గురికాకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయా లని,కొండవాలు ప్రాంతాల్లో రోడ్లు, కాలువలు మరియు మెట్ల మార్గాలు నిర్మించాలని, మారికవలస నుండి ఓజోన్ వ్యాలీ కాలనీ కు వెళ్ళే ప్రధాన రహదారి లో కల్వర్టు నిర్మించాలని, మరమ్మత్తులకు గురైన రోడ్లు,కాలువలను పునర్నిర్మించాలని, అంబేద్కర్ కాలనీ, పరదేశి పాలెం, శివశక్తి నగర్ తదితర ప్రాంతాల్లో సామా జిక భవనాలు నిర్మించాలని, కొండవల ప్రాంతా ల్లో రక్షణ గోడలు నిర్మించాలని తదితరుల సమస్యలను మేయర్, కమిషనర్లకు వివరించి వినతిపత్రం అందజేశారు. మేయర్,కమిషనర్ లు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారాలు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని కార్పొరేటర్ హేమలత తెలియజేశారు.

## ట్రిపుల్ ఐటీ ఫలితాల్లో ఆనందపురం విద్యార్థుల ప్రతిభకు పట్టం





**బిమిలి, పెన్ పవర్,జూన్ 24 :**ట్రిపుల్ ఐటీ ఫలితాల్లో ఆనందపురం కేజీబీవీ విద్యార్థులు తమ సత్తా చాటుకున్నారు. ఇద్దరు విద్యార్థులు ఎస్. ఢిల్లీశ్వరి 579/600 గాను మరియు జీ. వర్ధిని 577/600 గాను ట్రిపుల్ ఐటీ శ్రీకాకుళంకు ఎంపికయ్యారు జిల్లా విద్యాశా ఖ అధికారి ప్రేమ్ కుమార్ ఏపీ సి సమగ్ర శిక్ష చంద్రశేఖర్,జి సి డి ఓ శ్రీదేవి , మరియు పాఠశా ల యాజ మాన్య కమిటీ చైర్మన్ శివాజీ వైస్ చైర్మన్ మంగ కోఆప్టెడ్ సభ్యులు బంగార్రాజు, దేవుడు బాబు విద్యార్థులను అభినందించారు ఈ సంద ర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ సత్య లావణ్య విద్యా ర్థులను మరియు ఉపాధ్యా యులను అభి నందించారు ఈ విషయం తెలి సిన వెంటనే పాఠశాలలో పండగ వాతావరణం నెలకొంది.

## ఆదివాసి ట్రస్టులో నష్టపోయిన బాధితులకు అండగా ఉంటాం

**జనసేన నేత గొర్లె వీరవెంకట్**



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 24:**ఆదివాసి ట్రస్టు బాధితుల ఆహ్వానం మేరకు చింతపల్లి ఆదివాసి ట్రస్ట్ బ్రాంచ్ కు చేరుకున్న జనసేన పార్టీ నేత వీరవెంకట్, అక్కడ బాధితులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో దర్యాప్తు జరుగుతోందని ఎవరు భయపడాల్సిన అవసరం లేదని ఈ కూటమి ప్రభుత్వంలో ఖచ్చితమైన దర్యాప్తు చేసి మీకందరికీ భరోసాగా ఈ ప్రభుత్వం ఉంటుందని మేము కూడా కూటమి ప్రభుత్వంలో పెద్దలకు అలాగే మా జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి కూడా కొన్ని ఆధారాలతో అందజేస్తామని మీకు న్యాయం జరిగేలాగా మీకు అండగా జనసేన పార్టీ తరఫున మేమందరం నిలుస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గూడెం కొత్తవీధి మండల జనసేన పార్టీ అధ్యక్షులు కొయ్యం బాలరాజు పాల్గొన్నారు.

## ముగిరిగూడ పాఠశాల ఉపాధ్యాయుడునీ వెంటనే నియమించాలి.





**డుంబ్రిగుడ,పెన్ పవర్,జూన్ 24:** సాగర పంచాయతీ ముగిరిగూడ గ్రామ పాఠశాలలో ఉపాధ్యాయుడిని నియమించాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర డిమాండ్ చేశారు.ఆ గ్రామంలో గిరిజన సంఘం నాయకులు మంగళవారం సందర్శించారు. పాఠశాలలో ఉపాధ్యాయుడు లేక గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర విద్యార్థులకు విద్యా బోధన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగర పంచాయతీ ముగిరిగూడ ప్రాథమిక పాఠశాలలో 30 మంది ఆదివాసీ,( పివిటిజి ) విద్యార్థిని విద్యార్దులు చదువుతున్నారని, పాఠశాల ఉపాధ్యాయుడు బదిలీ అవ్వడంతో జూన్ 12 తేదీ నుండి నేటికి పాఠశాల ప్రారంభం కాలేక విద్యార్థిని విద్యార్దులు విద్యకు దూరం అయ్యారని చెప్పారు. భాష వాలంటిర్,సి ఆర్ టి లు ఉండడంతో విద్యాబోధన సక్రమంగా జరిగేదని, ఈ విద్యా సంవత్సరంలో భాష వాలంటీర్ ,సిఆర్ టిలు నియామకం చెయ్యక పోవడంతో ఏజెన్సీలో వందలాది పాఠశాలలు నేటికి తెరుచూ కోక ఆదివాసీ విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారన్నారు.తక్షణమే మాతృ భాష విద్య వాలంటీర్లు,సిఆర్ టీలను తక్షణమే నియామకం చెయ్యాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల కార్యదర్శి సూర్యనారాయణ, గ్రామస్తులు,విద్యార్థుల తల్లిదండ్రులు,కళ్యాణ్, సన్యాసిరావు,లచ్చు తదితరులు పాల్గొన్నారు.

## ఎండాడ చెరువు అభివృద్ధికి సుందరీకరణకు చర్యలు

- జీవీఎంసీ అధికారులకు ఎమ్మెల్యే గంటా ఆదేశం



**బిమిలి, పెన్ పవర్, జూన్ 24 :**ఎండాడ చెరువు అభివృద్ధికి చర్యలు తీసుకో వాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. మంగళ వారం ఎండాడ చెరువును సందర్శించిన ఆయ న పరిసర ప్రాంతాల వారికి ఆహ్లాదం కలిగించేలా సుందరీకరణ పనులు చేపట్టా లన్నారు. చెరు వులో నిరంతరం నీరు ఉండేలా ప్రణాళిక సిద్ధం చేయాలని పేర్కొన్నారు. వాకింగ్ ట్రాక్ పున రుద్ధరణ.. మిగిలిపోయిన ప్రహరీ గోడ నిర్మాణం పూర్తి..చిన్న పిల్లల ఆట సామాగ్రి,జిమ్ పరికరా లు ఏర్పాటు.. డెబ్రీస్, ఇతర చెత్తాచెదారాలు తొలగించి, జాతీయ రహదారిపై ఉన్న డ్రెయిన్ శుభ్రం చేయాలన్నారు.

## బోగస్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోండి

**ఆర్ ఐ ఓ కి స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్ వినతి**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం జూన్ 24 :**విశాఖ జిల్లాలో గుర్తింపు లేకుండా, అకాడమీల పేరుతో ఇంటర్మీడియట్ బోధిస్తూ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న బోగస్ విద్యా సంస్థల పై చర్యలు తీసు కోవాలని స్టూడెంట్స్ యునైటె డ్ నెట్వర్క్ రాష్ట్ర అధ్యక్షులు రాజేటి బసవ కృష్ణమూర్తి ఇంటర్మీడియట్ ప్రాంతీయ పర్య వేక్షణ అధికారి పిల్లి మురలీధర్ కు వినతి పత్రం సమర్పించారు ఆర్.ఐ.ఓ సానుకూలంగా స్పం దించారని తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారని బసవ కృష్ణమూర్తి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బోగస్ విద్యాసంస్థలు విద్యా సంవ త్సరానికి ముందు ఆకర్ష ణీయంగా ప్రకటనలు చేసి విద్యార్థుల ను,తల్లిదండ్రుల ను మోసం చేస్తున్నారని, విద్యాసంవత్సరం పూర్తయ్యే సరికి బోర్డు తిప్పేసి విద్యార్థు లను రోడ్డున పడేట్టు చేస్తు న్నాయని, ఇటువంటి బోగస్ కళాశాలపై తల్లి దండ్రులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు, వీటిపై నిరంతర పర్యవేక్షణ చేయాలని ఇంట ర్మీడియట్ ప్రాంతీయ పర్య వేక్షణ అధికారి పిల్లి మురలీ ధర్ ను ఈ సందర్భంగా కోరారు.

## విజయనగరం జిల్లా ఆర్మ్డ్ రిజర్వు డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వై.రవీంద్రారెడ్డి

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, జూన్ 24 :**విజయనగరం జిల్లా ఆర్మ్డ్ రిజర్వు డీఎస్పీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వై.రవీంద్రారెడ్డి జూన్ 24న జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ వకుల్ జిందల్‌నీ మర్యాద పూర్వకంగా కలిసి, పూల మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు నూతనంగా బాధ్యతలు చేప ట్టిన డీఎస్పీ వై.రవీంద్రా రెడ్డి గార్కి శుభాకాం క్షలు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసుల పాత్ర చాలా ప్రధానమై నది, భద్రత, బందోబస్తులకు, ఇతర అవసరాల కు అనుగుణంగా ఆర్మ్డ్ రిజర్వ్ సిబ్బందిని ఎప్ప టికప్పుడు విధులకు సిద్ధం చేయాలని ఆదేశిం చారు.డీఎస్పీ వై.రవీంద్రారెడ్డి గతంలో తిరుపతి జిల్లా ఆర్మ్డ్ రిజర్వు విభాగంలో పని చేసి, బది లీపై విజయనగరం జిల్లాకు వచ్చారు.



## లి డి ఆర్ డిపోల మరమ్మత్తులకు నిధులు కేటాయించాలని గిరిజన మంత్రికి విన్నవించిన జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్





**దుంబ్రిగుడ,పెన్ పవర్, జూన్ 24:**అమరావతి సచివాలయం సెక్రటరియేట్ లో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఉన్న జీసీసీ డి ఆర్ డిపోలు శిథిలా వ్యవస్థలో ఉన్నాయని ప్రజలు రేషన్ బియ్యం కోసం ప్రతి ఒక్కరు డి ఆర్ డిపోకు వస్తున్నారని డి ఆర్ డిపో లకు మరమ్మత్తులు చేసి డిపోలు లేని చోట కొత్త డి ఆర్ డిపోలు మంజూరు చేసి తక్షణమే మరమ్మతులు చేసేలా నిధులు కేటాయించేలా చూడాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ కోరారు.ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శానుకూలంగా స్పందించి నిధులు కేటాయించాల చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ తో పాటు గిరిజన సహకార సంస్థ డైరెక్టర్లు రవి కుమార్, జీవుల నాయక్, సేవ్య నాయక్, అరుణ కుమారి, చెవుల అంజయ్య తదితరులు ఉన్నారు.

# మెగా రక్తదాన శిబిరం.




**అరకులోయ పెన్ పవర్ 24:**భారతీయ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ స్థాపించి 70 సంవత్సరాలు పురస్కరించుకొని,దేశవ్యాప్తగా 70 వేల రక్తం యూనిట్స్ ను సేకరించడానికి నిర్ణయం తీసుకున్నామని, అరకులోయ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో మెగా రక్తదాన శిబిరమును నిర్వహిస్తున్నామని, అనకాపల్లి యూనియన్ సెక్రటరీ పైలా ప్రసాద్ తెలియజేశారు. ఆసక్తి కలిగిన యువతీ యువకులు బ్లడ్ డొనేషన్ లో పాల్గొని, రక్తదాన శిబిరమును జయప్రదం చేయడానికి సహకారం అందించాలని, స్టేట్ బ్యాంక్ వారు గిఫ్ట్ కూపన్స్ కూడా అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ప్రజలు అందరూ రక్తదాన శిబిరంలో పాల్గొని జయప్రదం చెయ్యాలని పిలుపు నిచ్చారు. 70 వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న మెగా బ్లడ్ డొనేషన్ క్యాంప్ కు ప్రజలు యూత్ పెద్ద ఎత్తున వచ్చి విజయవంతం చేయాల్సిందిగా స్థానిక ఎస్ బి ఐ సెక్రెటరీ అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే మత్స్యలింగంని ఇతర నాయకులను అధికారులను ఆహ్వానించినట్టు వారు తెలిపారు.

## రోడ్డు సౌకర్యం లేక డోలిమోతలతో గర్భిణీ స్త్రీకి తరలింపు

- రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామస్తుల





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జూన్ 24:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో డోలిమోతలు తప్పడం లేదు. జిల్లాలోని పాడేరు మండలం వనుగుపల్లి పంచాయతీ వరంకూర గ్రామంలో కోర్ర బాబురావు యొక్క సతీమణి కొర్ర రత్నాలమ్మ పురిటి నొప్పులతో బాధపడుతుండగా ఆమెను గ్రామస్తులు ఏఎన్ఎం, సిహెచ్ డబ్ల్యు ల సహాయంతో రోడ్డు లేని కారణంగా డోలి మోత ద్వారా తరలిస్తున్న సమయంలో ఆమె ప్రసవించింది. ఆమెను పిహెచ్సికి తరలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు రోడ్డు లేక అంబులెన్సు రాలేక అనారోగ్యం సంభవించిన, అలాగే గర్భిణీ స్త్రీలకు ఆసుపత్రికి తరలించాలన్న డోలి మోతలే గతి అవుతున్నాయని మా ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# ధర్నా విజయవంతం చెయ్యాలి.

**ఆదివాసీ గిరిజన సంఘం.**



**అరకులోయ పెన్ పవర్ 24:**ప్రధాన మంత్రి జన్మన్ గృహ నిర్మాణం బకాయి బిల్లులు విడుదల చెయ్యాలని పాడేరు ఐటీడీఏ కార్యాలయం వద్ద జూన్ 27 తేదీన ధర్నా విజయవంతం చేయాలని అరకులోయ మండలం మాదల పంచాయతీ దాబుగూడ, రక్త కండి ,దోమల జోరు , పాలనను వలస గ్రామల్లో మంగళవారం ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు.వారు మాట్లాడుతూ పీఎం జన్మన్ పథకంలో నిర్మించిన గృహ నిర్మాణాలు లెంటల్ లెవెల్ స్లాబ్ లెవెల్ బిల్లులు బకాయినీ చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.అరకులోయ మండలంలో 21 కోట్ల 54 లక్షలు తక్షణమే బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇల్లు నిర్మాణ సామగ్రి ధరలు మైదాన ప్రాంతంతో పోలిస్తే ఏజెన్సీలో ధరలు ఎక్కువ సామాగ్రి కోనుగోలు చేయలేకపోతున్నారు. పెరిగిన ధరలకు అనుకూలంగా ఒక గృహానికి యూనిట్ విలువ 10 లక్షలు మంజూరు చేయాలని,జూన్ నెల 27న పాడేరు ఐటిడిఎలో ధర్నా విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు రమేష్,చందు, పాంగి రామ్ దాబుగూడ సెగ్మెంట్ పీసా ఉపాధ్యక్షులు సిరగం గురుమూర్తి మాజీ వార్డు నెంబర్ సిరగం సోను, సింహాద్రి, జైసాన్ , రామ్, అర్జున్ గెమ్మెలి భాస్కర రావు గేమ్మెలి ఆనంద్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యులకు అందుబాటులో రైల్వే కళ్యాణ మండపాల ధరలు నియంత్రణ






- డిఆర్ యుసిసి సమావేశంలో పాల్గొన్న డిఆర్ యుసిసి మెంబర్,
- సౌత్ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్
- పాత పట్నంలో ఆధునిక సదుపాయాలతో కూడిన సాటిలైట్ స్టేషన్ ఏర్పాటు చేయాలి
- భక్తుల అధిక రద్దీ దృష్ట్యా ఎర్నిమాంబ ఆలయా నికి రైల్వే స్థలం కేటాయించాలి
- పలుచోట్ల రైల్వే రక్షణ గోడ నిర్మాణం, సెక్యూర్టీ ఏర్పాటు చేయాలి

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 24 :** డిఆర్ఎం కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన విశాఖ డివిజన్ అభివృద్ధికి సంబంధించిన సల హాలు, సూచనలు సంబంధించిన ముఖ్య సమావేశంలో దక్షిణ నియోజవర్గం శాసనస భ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు దక్షిణ నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలను ప్రస్తావించారు. పాత పోస్ట్ ఆఫీస్ ప్రాంతంలో సాటిలైట్ రైల్వే స్టేషన్ అభివృద్ధి చేయాలని , అదేవిధంగా నిరుపయోగం ఉన్న రైల్వే ట్రాక్పై చుట్టూ ఆపి ఉన్న కోచ్ వలన మురికి వాడల ప్రాంతాలలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని , వెంటనే రైల్వే రక్షణ దళం వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. అదే విధంగా రైల్వే సరిహద్దు గోడ పాడైనందున పునర్మించాలని కోరారు. జ్ఞానపురంలో యెర్నిమాంబ ఆలయానికి భక్తుల రద్దీ దృష్ట్యా రైల్వే శాఖకు చెందిన స్థలము కేటాయించాలని కోరారు,అదేవిధంగా రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలు, దొంగతనాలకు పాల్పడుతున్న నేపద్యంలో భద్రత సిబ్బంది కలించాలని తెలిపారు. అదే విధంగా రైల్వే కళ్యాణ మండ పం లో సామాన్యులు అందుబాటులో ఉండే విధంగా ధరలు తగ్గించాలని కోరారు. రైల్వే జోన్ పరిధిలో పలు సౌకర్యాలు కల్పించాలని కోరారు జ్ఞానాపురం వద్ద ఫుట్ బ్రిడ్జ్ ఏర్పాటు చేయాల ని కోరారు. కార్యక్రమంలో డిఆర్ఎం డిఆర్యు సిసి సభ్యులు పాల్గొన్నారు...

## వేదాంత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవలు ప్రశంసనీయం



- సెయింట్ జోసఫ్ ఓల్టేజ్ హొమ్ లో 8 కె.వి సోలార్ ప్యానెల్ ను ప్రారంభం
- విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 24 :**జిల్లా పరిషత్ కూడలిలో సెయింట్ జోసఫ్ ఓల్టేజ్ హొమ్, అమెరికన్ హాస్పిటల్ కు వేదాంత ఫౌండేషన్ %జూ=% నిధులతో ఏర్పాటు చేసిన 8%ఖఎ% సోలార్ ప్యానెల్ ను విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యులు వంశీ కృష్ణ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ముందుగా శిలాపలకాన్ని ఆవిష్కరించిన అనంతరం హొం మేడపై ఏర్పాటు చేసిన ప్యానల్ ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలో అనేక ప్రాంతాల్లో విస్తృతంగా ప్రజాసేవ చేస్తున్న వేదాంత ఫౌండేషన్ ప్రతినిధులను అభినం దించారు. అనాదలను చేరదీసే ఆశ్రమాలకు, వృద్దులను ఆదరించే ఒల్డేజి హొములకు సేవ చేయడం భగవంతునికి నేరుగా సేవచేయడ మేనని అన్నారు. అలాగే దక్షిణ నియోజకవర్గం లో కాలుష్యనివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి, ఇబ్బందిగా ఉన్న రెండుమూడు సంస్థలతో చ ర్చించి ప్రత్యామ్నా యాలు ఏర్పాటు చేస్తున్నా మని తెలిపారు. కాలుష్యకోరల నుండి నగరాన్ని కాపాడే భాద్యత తనపై కూడా ఉందనిఅన్నారు.
ఈ కార్యక్రమంలో వేదాంత ప్రతినిధులు గోపాల్ , శ్రీ లక్ష్మి, తో పాటు కూటమి శ్రేణులు పాల్గొన్నారు..

## డిఏ జుగా కార్యక్రమంలో అవగాహన కల్పించిన ఎంపిపి





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 24:**పీవీటిజి ఆదిమ సమూహాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూర్చటమే డిఏ జుగా కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని గూడెం కొత్తవీధి ఎంపీపీ బోయిన కుమారి తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం మొండి గెడ్డ పంచాయతీలో కొత్త వాడ గ్రామంలో జన జాతీయ గౌరవ వర్ష్ వేడుకలు ధర్తీ అబా జన్ భగీదరి అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామ సభలలో మాట్లాడారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పివిటిజి ఆదిమజాతి గిరిజనులు అందరూ ప్రభుత్వం అందిస్తున్నటువంటి ఆరోగ్య సేవలు, విద్య, ఆర్థిక సహాయం, మౌలిక సదుపాయాలు, అలాగే ఆధార్ నమోదు ఈ శ్రమ్ రిజిస్ట్రేషన్ వంటగ్యాస్ కలెక్షన్ల వంటి పథకాల గురించి అవగాహన పెంచుకోవడం కొరకు ఈ గ్రామసభను నిర్వహిస్తున్నట్లు వివరించారు. పివిటిజి ఆదిమ జాతి తెగలకు మౌలిక సదుపాయాల కల్పన కొరకు, అవగాహన కలిగి ఉండటం కొరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించి వారికి అవగాహన కల్పించడం ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం గా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు స్టాల్స్ ను ఏర్పాటు చేశారు. గర్భిణీ స్త్రీలకు పోషకాహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు పి.శాంతి, పంచాయతీ సెక్రెటరీ పూర్ణచంద్రరావు, పెద్దలు హరి, లక్ష్మణ్, కూటమి నాయకులు, మాజీ ఎంపీటీసీ తెల్లన్నదొర, సచివాలయం సిబ్బంది, వైద్య సిబ్బంది, అంగన్వాడి ఆశా కార్యకర్తలు, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేర నియంత్రణకు పోలీస్ ఔట్ పోస్ట్ లు దోహద పడతాయి.





**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విశాఖపట్నం జూన్ 24 :** నేర నియంత్రణకు పోలీస్ ఔట్ పోస్ట్ లు ఎంతగానో దోహద పడతాయి వెస్ట్ సబ్ డివిజన్ ఏసిపి పృథ్వీ తేజా అన్నారు. జ్ఞానాపురం రైల్వే స్టేషన్ ఔట్ గెట్ ఆర్చ్ వద్ద కంచరపాలెం పోలీసులు ఏర్పాటు చేసిన పోలీస్ ఔట్ పోస్ట్ మంగ ళవారం ఆయన ప్రారంబించారు. ఆయన మాట్లాడుతూ విశాఖ రైల్వే స్టేషన్ పరిసరాల్లో నేరాలు నివారించేందుకు పోలీస్ ఔట్ పోస్ట్ ఉపయోగ కరంగా ఉంటుందన్నాను. నిరంతరం సిఫ్ట్ ల వారిగా తొమ్మిది మంది పోలీస్ సిబ్బంది ఔట్ పోస్ట్ లో అందుబాటులో ఉంటారన్నారు. అవుట్ పోస్టు ద్వారా గ నేరాలు నివారించడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని గుర్తించడం, సమీప ప్రాంతాల్లో పిర్యా దులపై తక్షణం స్పందించే విధంగా వీలుంటుం దన్నారు. ఆయా ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్ష ణకు పోలీసు అవుట్ పోస్టు ఉపయోగ కరంగా ఉంటుందన్నారు. ఆయన వెంట కంచరపాలెం సీఐ చంద్రశేఖర్, ఎస్ ఐ సమీర్, రవికుమార్, దివ్య భారతి తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ కమిషనర్ను కలిసిన జనసేన నాయకులు బెహరా



**గోపాలపట్నం, పెన్ పవర్, జూన్ 24 :** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన కేతన్ గార్డ్ ని జనసేన పార్టీ నాయకులు బెహరా భాస్కరరావు మర్యాదపూర్వకంగా కలిసి, స్వాగతించారు. ఈ కార్యక్రమంలో గునిశెట్టి శ్రీనివాసరావు ఉన్నారు.

## గుడ్ టచ్-బ్యాడ్ టచ్ శక్తి యాప్ పై అవగాహన





**ఎన్ఏడి, పెన్ పవర్, జూన్ 24 :** విశాఖ పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చి ఆదేశాల మేరకు వెస్ట్ సబ్ డివిజన్ ఏసీపీ పృథ్వితే నేతృత్వంలో శక్తి
టీం సిఐ మల్లేశ్వరి, కంచరపాలెం ఎస్సై దివ్య భారతి ఆధ్వర్యంలో వివిధ స్కూల్స్, హై స్కూల్స్, కాలేజీల్లో మహిళలు అధికంగా ఉండే ప్రాంతాలలో శక్తి యాప్ యొక్క ఆవశ్యకత తెలియజేసి, స్కూల్ విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. ఈ మేరకు హెచ్ సి వెంకట్రావు గోపాలపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల జూనియర్ కాలేజీలను సిబ్బందితో సందర్శించి, విద్యార్థులతో పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పోక్సోచట్టం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వంటి విషయాలను వివరించారు. పిల్లలు బయట ఎలా ప్రవర్తించాలి, అపరిచితుల పట్ల ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచించారు. పిల్లల భద్రతపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ వహించాలన్నారు. పిల్లలకు మంచి ఏదో.. చెడు ఏదో చెప్పాల్సిన తల్లిదండ్రులే.. ఏ టచ్ ఎలాంటిదో.. ఎవరిని దగ్గరగా రానివ్వకూడదో..ఎవరూ ఎక్కడ తాకకూడదో చెప్పడానికి సంకోచిస్తున్నారు. ఈ ధోరణిని త్వరగా వీడి, పిల్లలకు ఏది మంచో, చెడో వివరించాలన్నారు. అత్యవసర సమయంలో మహిళలు శక్తి యాప్ వినియోగించుకోవాలని, ఈ యాప్ మహిళల భద్రత కోసమే ప్రత్యేకంగా రూపొందించిందని, ప్రతీ మహిళ శక్తి యాప్‌ను ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవాలని, ఈ యాప్ ఇన్‌స్టాల్ చేసుకున్నవారి ఫోను కంట్రోల్ రూమ్‌కి కనెక్ట్ అవుతుందన్నారు. ప్రమాదంలో కానీ అత్యవసర సమాయాల్లో ఫోనును 5 సార్లు షేక్ చేస్తే ప్రమాదంలో ఉన్నట్లు కంట్రోల్ రూమ్‌కు అలర్ట్ వస్తుందన్నారు. దీంతో దగ్గర్లోని పోలీసులు 5 నిమిషాల్లో బాధిత మహిళల వద్దకు వచ్చి సహాయం చేస్తారని వెల్లడించారు.
వీటితోపాటు సైబర్ నేరాలు, డ్రగ్స్ వినియోగం పై అవగాహన కల్పించారు. ప్రజలకు అత్యవసర పరిస్థితులలో అందుబాటులో ఉండే టోల్ ఫ్రీ నంబర్లను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి సి. జగన్నాథం, ప్రసాద్, ఉమెన్ పి సిలు లీలా, పార్వతి దేవి, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు గిరిజనుడే మోసం

- ఆదివాసి ట్రస్టు ముసుగులో
- 1 ఐడీకి రూ.12,200 వసూలు చేసి మోసగించిన ఆదివాసి ట్రస్ట్ చైర్మన్.
- టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎం.వి.ఎస్. ప్రసాద్.



**చింతపల్లి,పెన్ పవర్ జూన్ 24 :-** అజ్ఞాతంలో నివసిస్తున్న ఆదివాసులను అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని హామీ ఇస్తూ లక్షలాది రూపాయలు వసూలు చేసి మోసం చేసిన ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ కోరాబు బాలం పడాల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని గిరిజన సహకార సంస్థ మాజీ చైర్మన్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎం.వి.ఎస్. ప్రసాద్ అన్నారు.
ఆదివాసి ట్రస్ట్ లో డబ్బులు కట్టి మోసపోయిన బాధితుల సమస్యలురాష్ట్రముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి తగు న్యాయం జరిగేటట్లు చూస్తానని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఎం.వి.ఎస్ ప్రసాద్ బాధితులకు ధైర్యం కల్పించారు. మంగళవారం చింతపల్లి మండలం అంతర్ల లో ఆదివాసి ట్రస్ట్ కు డబ్బులు కట్టి మోసపోయిన వారితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కట్టిన డబ్బులకు ఎటువంటి ఆధారాలు లేవని అమాయకులైన గిరిజనులకు ట్రస్టు చైర్మన్ మోసం చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. గిరిజనులకు ఒక గిరిజ నుడే మోసం చేయడమా అని అసహనం వ్యక్తం చేశారు. కన్నింగ్ మైండ్ తో గిరిజనులను తప్పుదోవ పట్టించి లక్షల రూపాయలు వెనకేసుకున్నారని గిరిజనులు అంటే దేవుళ్ళతో సమానమని అటువంటి వారికి మోసం చేయడం అంటే తనకు తానే గొయ్యి తీసుకోవడం అని గుర్తు చేశారు. ఆదివాసి ట్రస్ట్ చైర్మన్ మాయమాటలకి నమ్మి ఆన్లైన్ ట్రేడింగ్ బిజినెస్ లో లక్షల రూపాయలు ఇప్పిస్తానని చెప్పి వందలాది మంది దగ్గర నుంచి కోట్లాది రూపాయలు కట్టించుకోవడం వాస్తవం కాదా అని నిలదీశారు. మొదటినుంచి బ్లాక్ కలర్ బోర్డులో ఆన్లైన్ బిజినెస్ కోసం అనేక పర్యాయాలు వివరించిన మాట వాస్తవం కాదా ఆయన్ని ఆధారాలతో సహా ఉన్నాయని గిరిజల్ని మోసం చేయలేరని మండిపడ్డారు. జరిగిన అన్యాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు దృష్టిలో తీసుకెళ్లి ఆదివాసి గిరిజనులకు చేస్తానని మన ధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్, పాంగి ధనుంజయ్, సాగిన చిరంజీవి, ఆదివాసి ట్రస్ట్ బాధితులు. చైర్మన్ చిన్నబ్బాయి, కార్యదర్శి మండలం బాలయ్య, చిక్కుడు అశోక్, కడప విష్ణుమూర్తి, వందలాదిమంది ట్రస్ట్ బాధితులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు ఘన సన్మానం





**గాజువాక :పెన్ పవర్,జూన్ 24 :**పారిశ్రామిక ప్రాంతం గాజువాక ఉన్నత పాఠశాలలో పదవతరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అత్యధిక మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులను ప్రాఫిట్ షూ కంపెనీ ఎండీ బి.ఎస్.కోటేశ్వరరావు నేతృత్వంలో గాజువాక ప్రాఫిట్ షూ షోరూంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో గాజువాక లా అండ్ ఆర్డర్ సిఐ పార్థసారథి విద్యార్థులను సత్కరించారు. పదవ తరగతిలో 585 మార్కులు సాధించిన నవ్యశ్రీ, , 580 మార్కులు సాధించిన వెన్నెల లను ఘనంగా సత్కరించి ప్రోత్సాహకాలను అందచేశారు. అనంతరం విద్యార్థుల ఉత్తమంగా తీర్చిదిద్దిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ ప్రసన్నను కూడా సత్కరించి గౌరవించుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సిఐ పార్థ సారధి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కూడా విద్యార్థులు ఘటన సాధిస్తూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఎదుగుతుండటం సంతోషకరం అన్నారు. విద్యార్థులు జీవితంలో ఒక లక్ష్యం ఏర్పాటుచేసుకుని లక్ష్యం వైపు సాగాలని సూచించారు. అదేవిధంగా ప్రాఫిట్ షూ కంపెనీ యాజమాన్యం కూడా సామాజిక బాధ్యత విద్యార్థులను ప్రోత్సహిస్తూ సత్కరించడం మంచి పరిణామం అన్నారు. ఇదే కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న సామాజిక వేత్త బుద్ద అప్పలనాయుడు విద్యార్థులకు తన సొంత నగదును ప్రోత్సాహకంగా అందచేశారు.. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రాఫిట్ షూ గాజువాక షోరూమ్ ప్రతినిధులు మేనేజర్ ఎల్లపు రాము, గుడివాడ శ్రీనివాసరావు, ఎస్.కే.షఫీ, ఎం. మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారస్తులుమాదకద్రవ్యాలు సహకరిస్తే కఠిన చర్యలు.





చింతపల్లి సిఐ వినోద్ బాబు

**చింతపల్లి పెన్ పవర్ జూన్ 24:-** చింతపల్లి మండల కేంద్రంలో మాదకద్రవ్యాల వ్యాపారులకు ఆటో, జీప్ యూనియన్ నాయకులు సహకరిస్తే గట్టి చర్యలు తప్పవని చింతపల్లి సీఐ ఎం. వినోద్ బాబు హెచ్చరించారు. మాదకద్రవ్యాల అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆటో, జీప్ యూనియన్ నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం పాత బస్టాండ్ కూడలి నుంచి హనుమాన్ జంక్షన్ కూడలి వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వినోద్ బాబు మాట్లాడుతూ గంజాయి డబ్బులకి ఆశపడి తరలిస్తే చివరకు జైలు పాలవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అలా జరిగితే వారి కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని తెలిపారు. గంజాయి మాదకద్రవ్యాలను అక్రమంగా తరలించడాన్ని ఆటో, జీప్ యజమానులు నిరాకరించాలని, ఎవరైనా మాదకద్రవ్యాల వ్యాపారానికి సహకరిస్తే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో%- %జీప్ యూనియన్ మండల అధ్యక్షుడు సంపరి రమణ, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన శ్రీ శ్రీ శ్రీ పైడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవాలు





**రామకృష్ణాపురం గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ పైడిమాంబ అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు భారీగా తరలివచ్చిన భక్తులు**

జీవీఎంసీ 13వ వార్డు పరిధి రామకృష్ణాపురం గ్రామంలో వెలసి ఉన్నటువంటి శ్రీ శ్రీ శ్రీ పైడిమాంబ అమ్మవారి జాతర మహోత్సవాలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రామ అభ్యుదయ సేవా సంఘం ఆధ్వర్యంలో మూడు రోజులపాటు నిర్వహించారు.మొదటిరోజు అమ్మవారి కి పాలు పెరుగు తేనె నెయ్యి పంచదార నారికేళ సుగంధ ద్రవ్యాలతో పంచామృతాభిషేకం నిర్వహించారు. రెండవ రోజు అమ్మవారి తోలేళ్లు అనంతరం పుట్ట బంగారం,స్త్రీలచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. మూడవరోజు అనగా ఆఖరి రోజు మంగళవారం అమ్మవారి ఘట్టాల ఊరేగింపు జాతర పరస అమ్మవారి వేషధారణ, బిందెల డాన్స్,మహిళలతో కోలాటం అనేక సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు పసుపు కుంకుమపువ్వు అమ్మవారికి విశేష పూజ కార్యక్రమాలు అనంతరం అమ్మవారి తీరువీధి ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడు రోజుల అమ్మవారి జాతర కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు. కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ.వార్డు టిడిపి అధ్యక్షులు పోతకొండ ధర్మారావు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రామ అభ్యుదయ సేవా సంఘం,గ్రామ ప్రజలకు, పెద్దలకు వార్డు నాయకులకు కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి రామకృష్ణాపురం గ్రామం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని రామకృష్ణాపురం గ్రామ కమిటీ తెలియజేశారు.
ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకున్న వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ వార్డ్ అధ్యక్షుడు పోతకొండ ధర్మారావు,తదితరులు.
భక్తులు పసుపు కుంకుమను ఇచ్చుకొనుట గోత్రనామాలతో అమ్మవారికి విశేష పూజ కార్యక్రమాలు మరియుఆఖరి రోజు మంగళవారంసందర్భంగా వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు అమ్మవారిని
వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ మరియు వార్డ్ అధ్యక్షులు పోతకొండ ధర్మారావు కమిటీ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులు బాబూరావు గోవింద్ మహిళా అధ్యక్షురాలు రమణి, బీసీ సెల్ అధ్యక్షులు వడిసెల

## గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తన లక్ష్యం.





జనరల్ సర్జన్ వైద్యాధికారి సంతోష్
చిన్నపిల్లలవైద్యనిపుణురాలు డాక్టర్ ఎం.నీలావేణి
బాధ్యతలు
బిజెపి జిల్లా ఇన్చార్జ్ కిల్లో రాజన్ హర్షం వ్యక్తం

**చింతపల్లి పెన్ పవర్ జూన్ 24:-**రాష్ట్ర ప్రభుత్వ సాధారణ బదిలీలలో భాగంగా చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రికి చిన్నపిల్లల వైద్య నిపుణురాలిగా డాక్టర్ ఎం. నీలవేణి, జనరల్ మెడిసిన్ విభాగానికి సివిల్ అసిస్టెంట్ సర్జన్ వైద్యాధికారిగా సంతోష్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆరోగ్య శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటివరకు ఆయన వి. మాడుగుల మండలంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిగా విధులు నిర్వహించిన సంతోష్ తాజాగా బదిలీపై చింతపల్లి ఆసుపత్రిలో విధులు చేపట్టారు. నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహించిన ఆమె తాజాగా చింతపల్లిలోబాధ్యతలుబాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సకాలంలో వైద్య సేవలు అందించడమే నా ప్రధాన లక్ష్యం. శిశు మరణాలను తగ్గించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు,ప్రజల ఆరోగ్య పరిరక్షణకే నిస్వార్థంగా కృషి చేస్తాను తెలిపారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి మెలిసిమై పనిచేసినప్పుడే మెరుగైన ఆరోగ్య సేవలు అందవచ్చని అభిప్రాయపడ్డారు. ప్రజల సహకారంతో ఆరోగ్య సేవల వృద్ధికి తనవంతు పాత్ర పోషిస్తానని తెలిపారు.
కూటమి ప్రభుత్వ ఏర్పడిన తర్వాత చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రికి ఇద్దరు వైద్యులు నియమించినందుకు బిజెపి జిల్లా ఇన్చార్జి కిల్లో రాజన్ హర్షం వ్యక్తం చేశారు, గిరిజనులకు మెరుగైన సేవలు అందించాలని ఆయన వ్యక్తం చేశారు

## సర్వీస్ ఆధారంగా బదిలీలు చేపట్టాలి.

సచివాలయ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు శోభన్ బాబు.



**చింతపల్లి పెన్ పవర్ జూన్ 24 :-** సాధారణ బదిలీలలో ఐదేళ్ల సేవ పూర్తి చేసిన గ్రామ సచివాలయాల ఉద్యోగులను సీనియార్టీ లేదా మెరిట్ ఆధారంగా కౌన్సిలింగ్ పద్ధతిలో బదిలీ చేయాలని కోరుతూ గ్రామ సచివాలయాల ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు వంపూరు శోభన్ బాబు ఆధ్వర్యంలో చింతపల్లి ఎంపీడీవో యు వి ఎస్ శ్రీనివాసరావుకు వినతిపత్రం సమర్పించారు. కూటమి ప్రభుత్వం ఐచ్చికాల పేరుతో తీసుకుంటున్న నిర్ణయాల వల్ల కోరుకున్న చోట బదిలీ రాకపోతుందన్న ఆందోళన ఉద్యోగుల్లో వ్యక్తమవుతోంది. ఉమ్మడి జిల్లా స్థాయిలో కాకుండా ప్రస్తుత జిల్లాల ఆధారంగా ఉద్యోగుల సొంత జిల్లాలోని మండలాల్లోనే బదిలీలకు అవకాశం కల్పించాలంటూ వారు డిమాండ్ చేస్తున్నారు. జిల్లాల పునర్విభజన అనంతరం చాలామంది ఇతర జిల్లాలకు తరలిపోయినందున, వారికి తిరిగి సొంత జిల్లాలోని మండలాల్లో సేవలందించే అవకాశం ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. అలాగే, వార్డు సచివాలయ ఉద్యోగులకు లభిస్తున్న విధంగా గ్రామ సచివాలయ ఉద్యోగులకూ సొంత మండలాల్లోని ఇతర గ్రామ సచివాలయాల్లో బదిలీలకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలపై న్యాయం జరగాలన్న ఆశయంతో, ఎంపీడీవో ద్వారా అల్లూరి జిల్లా కలెక్టర్ దృష్టికి తమ విన్నపాలను తీసుకెళ్లాలని ఉద్యోగులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయాల ఉద్యోగుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి నవ మోహన్, ఆ సంఘం సెక్రెటరీ పాంగి రాజు బాబు, మండల కోశాధికారి రఘు, మండల జాయింట్ సెక్రటరీ భీముని సింహాచలం అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ం

## మాజీ సీఎం ని ఏ విధంగా అరెస్టు చేస్తారు

కందుకూరు మీటింగ్ లోతిమంది చనిపోయినారు
చంద్రబాబునాయుడుని ఎందుకు అరెస్టు చేయలేదు



**చింతపల్లి పెన్ పవర్ జూన్ 24:-**
చింతపల్లి వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ టి వి విభాగం జిల్లి సుధాకర్ మాట్లాడుతూ ఏప్పాసింజర్ వెహికల్ అయినా డ్రైవర్ తప్పుదాం జరుగుతాది తప్ప అందులో ప్రయాణించే వారిని ఏ విధంగా అరెస్టు చేస్తారని పోలీసుల్ని ప్రశ్నించారు ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి గారిని మిగతా వారిని డ్రైవర్ తో పాటు ముద్దాయిలుగా చేయడం చట్టాలకు విరుద్ధమని గతంలో ఎప్పుడు ఇలా జరగలేదని ఆయన అన్నారు ప్రజాదరణ కలిగిన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి ఒక పార్టీ అధ్యక్షులు ఆయనకు నోటీసులు పంపించడం కుట్రలో భాగమని ఆయన దుయ్యబట్టారు మాజీ ముఖ్యమంత్రి గారికి సెక్యూరిటీ ఇవ్వవలసిన రాష్ట్ర హోంమంత్రి డిజిపి ఎస్పీ వీళ్లను కూడా బాధ్యులు చేస్తే ప్రజలు హర్షిస్తారని ఆయన అన్నారు న్యాయవ్యవస్థలో కొన్ని లుసుగులను సెక్షన్ లో పెట్టి మాజీ ముఖ్యమంత్రి గారిని ఇబ్బందులు చేయడం హేయమైన పని అని ఆయన అన్నారు మా ప్రభుత్వంలో అయితే పార్టీ అధ్యక్షులకు గాని ప్రజాప్రతినిధులకు గాని మాజీ ప్రధాని ప్రతినిధులకు గాని పూర్తిగా సెక్యూరిటీ ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మీటింగ్లకు పూర్తిగా ప్రభుత్వం బాధ్యత వహించి ఆయనకు అన్ని విధాల సెక్యూరిటీ ఇచ్చిన విషయాన్ని మర్చిపోయారా అని ఆయన గుర్తు చేశారు గతంలో చంద్రబాబు నాయుడు గారి కార్యక్రమాల్లో సుమారు 49 మంది చనిపోయారని దానికి బాధ్యత ప్రస్తుత ముఖ్యమంత్రి వహిస్తాడా అని ఆయన ప్రశ్నించారు అధికారం ఉందని తప్పుడు విధానాలతో వెళ్లడం వలన మిగతావారు కూడా అదే అవలంబించే పరిస్థితులు నెలకొంటాయని కక్ష రాజకీయాలు పెరుగుతాయని ఆయన వివరించారు జగన్ గారిని ఏ విధంగా ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు తప్ప ఇదే మార్గం అవలంబిస్తే అన్ని పార్టీలకు ఏ గవర్నమెంట్ వచ్చినా ఇలాంటి పాలనే జరుగుతుందని దానివల్ల ప్రజలు ఇబ్బందులకు గురవుతారని ఇటువంటి విధానం చాలా తప్పని ఆయన ఉద్ఘాటించారు జగన్ గారికి ఏ విధమైన ఇబ్బందులు పెట్టిన వైసిపి కార్యకర్తలు నాయకులు ప్రతిఘటించాల్సి ఉంటుందని ఎంతమంది అరెస్ట్ చేస్తారో అరెస్టు చేసుకోండని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు

# డ్రగ్స్ నివారిద్దాం.. భవిష్యత్తు కాపాడుకుందాం

**డొంకరాయిలో డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ, మానవహారం గ్రామస్తులకు అవగాహన కల్పించిన ఎస్సై శివకుమార్**



**చింతూరు, పెన్ పవర్, జూన్ 26:**
అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని డొంకరాయి గ్రామంలో డ్రగ్స్ వ్యతిరేక ర్యాలీ మరియు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమం డొంకరాయి ఎస్ఐ శివకుమార్ నేతృత్వంలో జరిగింది.ర్యాలీలో గ్రామ యువత, మహిళలు, విద్యార్థులు పాల్గొని డ్రగ్స్ నివారిద్దాం



భవిష్యత్తు కాపాడుకుందాం అనే నినాదాలతో గ్రామ వీధుల్లో చైతన్య ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేసి మాదకద్రవ్యాల ప్రమాదాలను ప్రజల్లోకి చాటి చెప్పారు.తర్వాత జరిగిన అవగాహన కార్యక్రమంలో ఎస్సై శివకుమార్ మాట్లాడుతూ, డ్రగ్స్ వినియోగం వ్యక్తిగత జీవితాన్ని నాశనం చేస్తుంది. ఇది కుటుంబాలపై, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అందరూ కలసికట్టుగా మాదకద్రవ్యాల నిర్మూలనకు ముందుకు రావాలి, అని పేర్కొన్నారు.గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్న ఈ కార్యక్రమం ద్వారా మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై విస్తృత అవగాహన ఏర్పడింది. ఈ తరహా కార్యక్రమాలు పల్లె పట్లలో కూడా కొనసాగించాలని ప్రజలు కోరుతున్నారు.

# పొలం పిలుస్తుంది.. రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**మండల వ్యవసాయ అధికారిణి సుధామాధురి**





**కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 24:**
పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని తక్కువ పెట్టుబడితో అధిక దిగులు సాధించాలని మండల వ్యవసాయ శాఖ అధికారిణి సుధామాధురి పిలుపునిచ్చారు. మంగళవారం కిర్లంపూడి మండలం సింహాద్రిపురం, ముక్కొల్లు గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారిని సుధామాధురి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సుధామాధురి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ గుర్తింపు పొందిన షాపుల ద్వారా మాత్రమే రైతులు విత్తనాలు కొనుగోలు చేయాలని, విత్తనాలతో పాటు కొనుగోలు రసీదు తీసుకోవాలని తెలియజేశారు, కొనుగోలు చేసిన విత్తనాలను మొలక శాతం పరిశీలించి 85 శాతం మొలసిన విత్తనాలు మాత్రమే నాటుకోవాలని సూచించారు. సార్వా సీజన్ కు నీరు విడుదలైన వెంటనే రైతులు దమ్ములు చేసి నారుమడులు వేసుకోవాలని తెలియజేశారు. గ్రామంలో కౌలు రైతులు తప్పనిసరిగా గ్రామ రెవెన్యూ అధికారి ద్వారా సంబంధిత పత్రాలు తీసుకుని కౌలు కార్డు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, కాలపురెడ్డి కాశీవిశ్వనాథం, ఎంపిటిసి,నంది వెంకన్న,నాయకులు కాకిలేటి రాయుడు, కందా సత్యానందం, నంది బాలకృష్ణ,ఆయా గ్రామాల నాయకులు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# యస్సి కమీషన్ చైర్మన్‌ను కలిసిన టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి



**విజయవాడ, పెన్ పవర్, జూన్ 26:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యస్సి కమీషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్ ని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొండపల్లి మంగళవారం విజయవాడలోని కమీషన్ కార్యాలయంలో కలిసి గత వైసిపి ప్రభుత్వంలో దళితుల భూములను చాలాచోట్ల దౌర్జన్యంగా వైసిపి వాళ్ళు బలవంతంగా అక్రమించుకున్నారని అధికార బలంతో దళితులను భయభ్రాంతులకు గురిచేసారని అటువంటి వారందరికీ కమీషన్ ద్వారా మన కూటమి ప్రభుత్వంలో న్యాయం చేయాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ గారు ఇలాంటి విషయాలు తమ దృష్టికి వచ్చాయని బాధితులందరికి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

## ఆధార్ మేగా క్యాంపులకు

# విశేష స్పందన

**పీవీటీజీ లబ్ధిదారులకు ఆధార్, డొమెసైల్ సర్టిఫికెట్ల పంపిణీ**

**చింతూరు, పెన్ పవర్, జూన్ 24:**
చింతూరు ఐటిడిఏ పరిధిలో నిర్వహించబడుతున్న ఆధార్ మేగా క్యాంపులకు పీవీటీజీ నుండి విశేష స్పందన లభిస్తోంది. ఈ క్యాంపుల ద్వారా ప్రతి పీవీటీజీ లబ్ధిదారునికి ఆధార్ నమోదు, బయోమెట్రిక్ నవీకరణ, వివరాల సవరణ వంటి సేవలు అందించడంతో పాటు, అవసరమైన డొమెసైల్ సర్టిఫికెట్లు కూడా జారీ చేయడం జరుగుతోంది. మొత్తం 35 డొమెసైల్ సర్టిఫికెట్లు జారీ



చేయగా, 70 మంది ఆధార్ సంబంధిత సేవలకు దరఖాస్తు చేశారు. చింతూరు, యటపాక, కునవరం, వీ.ఆర్.పురం మండలాల్లోని పలు గ్రామాల నుంచి లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్, మాట్లాడుతూ, ప్రతి



గ్రామంలోని సచివాలయ సిబ్బందికి ఈ క్యాంపుల సమన్వయ బాధ్యతలు అప్పగించాం. హాజరైన ప్రతి పీవీటీజీ లబ్ధిదారునికి డొమెసైల్ సర్టిఫికెట్లు జారీ చేయడం జరిగింది, అని తెలిపారు. అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం, ఇటీవల ప్రారంభమైన కేంద్ర ప్రభుత్వ పథకం పీఎం జన్మన్ మరియు ఇతర గిరిజన అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఆధార్ తప్పనిసరి అయ్యిందని, ఇప్పటివరకు ఆధార్ లేకపోవడం వల్ల పలు ప్రభుత్వ పథకాల లబ్ధి నుంచి దూరంగా ఉన్న కుటుంబాలకు ఇది ఎంతో ప్రయోజనకరమని పేర్కొన్నారు. ఈ మేగా క్యాంపుల పర్యవేక్షణ మరియు సమన్వయ బాధ్యతలను ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ సిబ్బంది చేపడుతున్నారని, ప్రజలకు అవసరమైన సేవలను సమర్థవంతంగా అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ప్రాజెక్ట్ అధికారి స్పష్టం చేశారు.

## పాముకాటుతో

# యువతి మృతి

**గోకవరం, పెన్ పవర్,జూన్ 24 :**



(ఫైల్ ఫోటో)

మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన యువతి పాముకాటుతో మృతి చెందినది. ఈ ఘటనపై స్థానిక ఎస్సై వివిన్వి పవన్ కుమార్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తపల్లి గ్రామంలోని వెలంపేటకు చెందిన తెంటి శ్రీనివాసరావు రెండవ కుమార్తె రవీన మాధురి (22) సోమవారం సాయంత్రం తన ఇంటివద్ద బట్టలు ఉతుకుతుండగా నల్లత్రాచుపాము ఆమె కుడి పాదంపై కాటు వేసింది. వెంటనే బాధితురాలిని వైద్యం నిమిత్తం తండ్రి శ్రీనివాసరావు రాజమహేం ద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి నిమిత్తం తరలించగా అప్పటికే ఆమె చని పోయినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై స్థానిక పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి శవపరీక్ష అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై పవన్ కుమార్ చెప్పారు.

# వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దకే బియ్యం పంపిణీ

**జూన్ 26 నుండి 30 వరకు డోర్ డెలివరీ, ఐటిడిఏ చింతూరు**



**చింతూరు, పెన్ పవర్ జూన్ 24:**
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వచ్చే జూలై నెలకు సంబంధించిన పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పిడిఎస్) ద్వారా అందే రైస్ పంపిణీని ప్రత్యేక పద్ధతిలో అమలు చేయనున్నారు. ఈ నెల జూన్ 26 నుండి 30 తేదీల వరకు 65 సంవత్సరాల పైబడిన వృద్ధులు మరియు వికలాంగులకు ఇంటి వద్దకే బియ్యం పంపిణీ చేయనున్నట్లు ఐటిడిఏ చింతూరు ప్రాజెక్టు అధికారి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఫెయిర్ ప్రైస్ (ఎఫ్ పి) షాపుకు సంబంధిత గ్రామ సచివాలయం నుండి ఒక ఉద్యోగిని నియమించి, బియ్యం పంపిణీపై పర్యవేక్షణ బాధ్యత అప్పగించినట్టు ప్రాజెక్టు అధికారి వెల్లడించారు. వృద్ధులు మరియు వికలాంగులు ఎట్టి పరిస్థితుల్లోనూ రేషన్ షాపుల వద్దకు వెళ్లవలసిన అవసరం లేదు. వారి ఇళ్లకే సరుకులు చేర్చబడతాయి, అని స్పష్టంగా తెలిపారు. చింతూరు ప్రాజెక్టు పరిధిలోని నాలుగు మండలాల్లో మొత్తం 3,694 మంది వృద్ధులు మరియు వికలాంగులు ఉన్నట్లు గుర్తించామని, వారందరికీ ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ఈ సేవను అందించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. ఈ నిర్ణయం వయోవృద్ధులు మరియు దివ్యాంగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకున్నదిగా అధికారులు పేర్కొన్నారు.

## అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు శంకుస్థాపన

# ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి కందుల దుర్గేష్


**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 24:**
జూన్ 26వ తేదీన రాజమహేంద్రవరంలో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు శంకుస్థాపన జరగనుందని, అనంతరం దివాన్ చెరువులో అటవీ అకాడమీ ప్రారంభోత్సవం ఉంటుందని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. మంగళవారం రాజమహేంద్రవరంలో స్థానిక మీడియాతో మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి లు వస్తున్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లను స్థానిక ఎస్పీ, టౌన్ అధ్యక్షులు శ్రీనివాస్ తో కలిసి స్వయంగా పరిశీలించడం జరిగిందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజాదరణ ఉన్న నేత కావడంతో కార్యక్రమానికి ప్రజలు భారీగా వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో ఎటువంటి ఘటనలకు తావు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షించామన్నారు. పుష్కర్ ఘాట్ లో శంకుస్థాపన శిలాఫలకం ఎక్కడ ఏర్పాటు చేయాలి, సభా వేదికను ఎక్కడ నిర్ణయించాలనే అంశాలపై అధికారులతో చర్చించామన్నారు. ఇప్పటికే అందుకు సంబంధించిన ఏర్పాటు చక చకా జరుగుతున్నాయని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ వివరించారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యక్రమానికి వచ్చిన సమయం మొదలుకొని సురక్షితంగా తిరిగి వెళ్లే వరకు అన్ని ఏర్పాట్లు సక్రమంగా చేస్తున్నామని మంత్రి దుర్గేష్ అన్నారు. ఈ సందర్భంగా అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. అంతకుముందు హెవలాక్ వంతెన, పుష్కర ఘాట్ ప్రాంతాల్లో మంత్రి పర్యటించారు. అనంతరం రాజవోలు రహదారి మార్గంలో ఉన్న సైన్స్ మ్యూజియాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, ఎస్పీ డి.నరసింహా కిషోర్ లతో కలిసి పరిశీలన చేసి, అధికారులకి మంత్రి కందుల దుర్గేష్ సూచనలు చెయ్యడం జరిగింది.



# ఆరుగొలను, దండగర్ర రోడ్డు చూడతరమా..

- జారిపడుతున్న వాహనదారులు
- రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థుల అగచాట్లు
- స్పందించాలి అధికారులు, ప్రజాప్రతినిధులు

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూన్ 24:**
ఆరుగొలను, దండగర్ర రోడ్డు భయానక వాతావరణాన్ని తలపిస్తోంది. ఈ రోడ్డు మార్గం ద్వారా ఆరుగొలను దండగర్ర, జగన్నాథపురం, లింగారాయుడు గూడెం, మాధవరం, ఉప్పరగూడెం తదితర గ్రామాల ప్రజలు ప్రయాణిస్తుంటారు. అయినా ఈ రోడ్డును బాగు చేయడానికి అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు గాని ఇష్టపడడం లేదు. సరి కదా ఈ రోడ్డు వెంబడి అధికారులు ప్రజాప్రతినిధులు వెళ్లిన సందర్భాలు లేవు. అయితే ఆరుగొలను , దండగర్ర గ్రామాల మధ్య ఆరుగొలను పంచాయతీ పరిధిలో సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల ఏర్పాటు చేశారు. సుమారు 30 సంవత్సరాలుగా ఈ కళాశాల నడుస్తోంది. అయితే ఈ పాఠశాలకు గాని ఆయా గ్రామాలకు గాని ఈ మార్గం గుండా వెళ్లాలంటే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎందుకంటే ఆరుగొలను గ్రామ పరిధిలో ఎర్ర కంకర తో కూడిన పొలాలు ఉన్నాయి. వీటిని తవ్వి అమ్ముకుంటు న్నారు. దీంతో సుమారు 30 అడుగులు పైబడి లోతు తవ్విన గోతులు ఉన్నాయి. ఈ పొలాల మధ్యలో నుండి జిల్లా పరిషత్తు కు చెందిన ఈ రోడ్డు ఉంది. ఈ రోడ్డు వెంబడి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన వారు వెళుతూ ఉంటారు. వీరితో



పాటు రెసిడెన్షియల్ స్కూల్ లో ఆయా జిల్లాలకు చెందిన విద్యార్థులు 500 పైబడి విద్యనిభ్యసిస్తు న్నారు. ఇదిలా ఉండగా ఆరుగొలను గ్రామ సమీపంలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలకు వెళ్లాలంటే ఆ పాఠశాల విద్యార్థులు తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడికి రావాలంటే సుమారు ఏడు కిలోమీటర్లు నడిచి రావాల్సి ఉంది. తప్పని పరిస్థితుల్లో విద్యార్థులు, తల్లిదండ్రులు అష్ట కష్టాలు పడి వారి బిడ్డలను చూసుకోవడానికి వస్తూ వెళుతూ ఉంటారు. ఈ రహదారి బాగు చేయాలని రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆయా సందర్భాల్లో కళాశాల సందర్శనకు వస్తున్న మంత్రులను, కలెక్టర్లను, ఎమ్మెల్యేలను కోరుతున్నారు.అయినా వారి రోదన అరణ్య రోదనగానే మారిపోతుంది. గత ప్రభుత్వ హయాంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా పని చేసిన నాగార్జున కూడా ఈ రోడ్డు వెంబడి రాలేదు. వేరే మార్గం గుండా వచ్చి రెసిడెన్షియల్ స్కూల్ నూతన భవనాలను ప్రారంభించి వెళ్లిపోయారు. ఇంతవరకు బాగానే ఉన్నా వర్షాకాలం వచ్చే సమయానికి ఆరుగొలను దండగర్ర రోడ్డు మీదుగా వెళ్లాలంటే ప్రాణాలను అరిచేతులు పెట్టుకుని వెళ్లాల్సిందే. ఆదమరసి నడిచినా, వాహనం మీద వెళ్లినా 30 అడుగుల లోతులో ఉన్న క్వారీ గోతులో పడిపోవాల్సిందే. ఈ రోడ్డు గుండా భారీ ఎత్తున లారీల్లో గ్రావెల్ తరలిస్తూ ఉంటారు. వీటి ద్వారా వచ్చే సొమ్ముతో ఆరుగొలను గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటున్నారు కానీ ఆ గ్రామ పరిధిలో ఉన్న రెసిడెన్షియల్ స్కూలుకు రోడ్డు నిర్మించాలని ఆలోచన పాలకవర్గానికి లేకపోవడం పట్ల సర్వత్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా పంచాయతీ పాలకవర్గం స్పందించి స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ఈ రోడ్డు నిర్మాణానికి రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థుల భవిష్యత్తుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పలు ప్రారంభోత్సవాలకు దిశా నిర్ధేశం చేసిన జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 24:**
అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు, సైన్స్ మ్యూజియం, అటవీ అకాడమీ ప్రారంభోత్సవం తదితర పలు కార్యక్రమాలలో గురువారం కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కార్యక్రమం ఏర్పాట్ల పై కలెక్టర్ పి.ప్రశాంతి దిశా నిర్దేశనం చేశారు. కేంద్ర మంత్రి, ఉప ముఖ్యమంత్రి పర్యటనలో ఎక్కడా ఇబ్బందులు తలెత్తకూడదని అధికారులకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తొలుత అఖండ గోదావరి ప్రాజెక్ట్ శంకుస్థాపన అనంతరం, రాజవోలు రహదారి మార్గంలో కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్మించిన సైన్స్ మ్యూజియం ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి దివాన్ చెరువులో అటవీ అకాడమీ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. జూన్ 26వ తేదీన రాజమహేంద్రవరంలో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు శంకుస్థాపన జరగనుందని తెలిపారు. అదే ఆవరణలో బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం అక్కడ నుంచి కేంద్ర మంత్రితో బయలుదేరి బొమ్మూరు సమీపంలో ఉన్న సైన్స్ మ్యూజియం ప్రారంభించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. తదుపరి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్ దివాన్ చెరువులో ఏర్పాటు చేసిన అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అకాడమీ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి లతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొననున్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లను స్థానిక ఎస్పీ అధ్వర్యంలో ఇప్పటికే రూట్ మ్యాప్ సిద్ధం చేసినట్లు తెలిపారు. తొలిసారి నగరంలో బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజాదరణ ఉన్ననేత కావడంతో కార్యక్రమానికి ప్రజలు భారీగా వచ్చే అవకాశం ఉందనీ, ఈ నేపథ్యంలో ఎటువంటి ఘటనలకు తావు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచనలు చేయడం జరిగింది. పుష్కర్ ఘాట్ లో శంకుస్థాపన శిలాఫలకం ఎక్కడ ఏర్పాటు చేయాలి, సభా వేదికను ఎక్కడ నిర్ణయించాలనే అంశాలపై ప్రజా ప్రతినిధులు సూచనలు, భద్రతా అంశాలను ప్రోటోకాల్ అనుసరించి చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఎస్పీ, జాయింట్ కలెక్టర్ తదితరులు సైన్స్ మ్యూజియం సందర్శన ఏర్పాట్లను పరిశీలించేందుకు రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తో కలిసి పరిశీలించారు. ట్రాఫిక్ మళ్లింపు, క్లౌడ్ మేనేజ్మెంట్ తదితర అంశాలపై క్షేత్ర స్థాయిలో పరిశీలన చెయ్యడం జరిగింది. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్న రాముడు, ఎస్పి డి.నరసింహ కిషోర్, డిఆర్వో టి.సీతారామ మూర్తి, అదనపు ఎస్పీ మురలీకృష్ణ, ఇతర సమన్వయ శాఖలు అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాలల విలీనాన్ని తక్షణమే ఆపాలి

## ఐద్వా నేత రమాదేవి డిమాండ్



**పెనుమంట్ర,పెన్ పవర్, జూన్ 24:**
మండలంలోని బ్రాహ్మణ చెరువు ఓడూరు శివరావుపేట పాఠశాలలను విలీనం చేసిన నేపథ్యంలో, పేద మరియు వెనుకబడిన తరగతుల ప్రాంతాల పిల్లలు ప్రభుత్వ విద్య నుంచి దూరమవుతారని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి కె. రమాదేవి ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఆమె బ్రాహ్మణ చెరువు వెలమపేట ప్రాంతంలోని మందులు వారి కాలనీని సందర్శించి, తల్లిదండ్రులతో మాట్లాడారు. విలీన చర్యల కారణంగా పిల్లలు సుమారు కిలోమీటర్ దూరంలో ఉన్న మెయిన్ రోడ్ పాఠశాలకే నడుచుకుంటూ వెళ్లాల్సి వస్తుందనే విషయాన్ని వారు ఆమెకు వివరించారు.ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ఇది ప్రభుత్వం దయార్ధంగా చేస్తున్న చర్య కాదు. ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయాలన్న కుట్రలో భాగమే ఈ స్కూల్ విలీనాలు అని ఆరోపించారు. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, పాఠశాలలను పాత విధానంలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కేత పద్మజ, పొగాకు పూర్ణ, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కుసమపూడి సుబ్బరాజు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొమరగిరి పట్నంలో ఎక్సైజ్ దాడులు

## అక్రమ మద్యం స్వాధీనం

**అమలాపురం పెన్ పవర్ జూన్ 24:**
అల్లవరం మండలం, కొమరగిరిపట్నం గ్రామములో గల తిరుమనాథం దుర్గారావు అనే వ్యక్తి గృహము నందు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ దాడులు నిర్వహించగా 1065 లేటర్లు స్పిరిట్ను, 6000 ఖాళీ సీసాలను, 6000 ఫేక్ లేబుల్స్ ను, 6000 మూతలును తయారు కాబడిన స్పిరిట్ లిక్కర్ (నకిలీ మద్యం) బాటిల్స్ ను తయారీకి ఉపయోగించిన సీలింగ్ మిషన్ రవాణా చేయుటకు ఉపయోగించిన ఒక ఆటోను ఈ దాడుల్లో సీజ్ చేసి తదుపరి చర్యల నిమిత్తం ఎనిమిది (8) మంది వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగినది. వారిని విచారించగా మద్యం తయారీకి సంబంధించిన లిక్కర్ క్యాప్స, ఖాళీ బాటిల్స్, లేబుల్స్ అన్నియు హైదరాబాద్ నుండి ఒక వ్యక్తి కొరియర్ సర్వీస్ల ద్వారా పాలకొల్లు , అమలాపురం సరఫరా చేయుచున్నారని నిర్ధారించడమైనది. విచారణలో భాగంగా పాలకొల్లులో ఒక గోడౌన్ లో 130 లీటర్ల స్పిరిట్ ను , కారమిల్ సిలింగ్ మిషన్ ఖాళీ కాప్స్ , ఖాళీ బాటిల్స్ ను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అమలాపురం వారు స్వాధీనం పరుచుకుని ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగింది. విచారణలో భాగంగా ఏసీ బ్లాక్ క్లాసిక్ విస్కీ 180 ఎంఎల్ బాటిల్స్ ను ఈ ముఠా స్పిరిట్ క్యారమిలె కలుపుకొని నకిలి మద్యం ను నకిలి లేబుల్స్ అతికించి సీలింగ్ మిషన్ ద్వారా నకిలిమద్యం నింపిన బాటిల్స్ కు సీలు వేసి ఎమ్మార్పీ ధర కంటే తక్కువ ధరకు అమ్ముతున్నామని ఆశ చూపుతూ అక్రమంగా మద్యం సరఫరా చేయుటకు పాల్పడ్డారని ప్రాథమికంగా నిర్ధారించడమైనదని ఒక ప్రకటన తెలిపారు.ఈ దాడులలో ఎన్ఫోర్స్మెంట్ ఏసి వి రేణుక , కాకినాడ ఎస్ కేడి వి ప్రసాద్ జిల్లా అధికారి, సిఐ వీరబాబు, ఎస్ఐ రవితేజ, అమర బాబు, ఎస్ఐఐ బాలాజీ, సిఐ వి.టి.వి వి సత్యనారాయణ, తదితర సిబ్బంది పాల్గున్నారు.






# అభయాంజనేయునికి అరటి పళ్ల అద్భుత అలంకరణ

## భక్తుల విశేష హాజరు




**పెనుమంట్ర,పెన్ పవర్, జూన్ 24 :**
మండలంలోని మార్టేరు జెడ్డు వంతెన సమీపంలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం స్వామివారికి అరటి పళ్ళు ఉపయోగించి ప్రత్యేక అలంకరణ నిర్వహించారు. తెల్లవారుజాము నుండి భక్తులు భారీ సంఖ్యలో స్వామివారి దర్శనార్థం తరలివచ్చారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు విజయ గోపాలాచార్యులు స్వామివారికి ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు.

# భారీగా ఇసుక నిల్వలు..

**అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 21**
వర్షాకాలం, గోదావరి పోటెత్తితే ఇసుక కొరత వస్తుందని ఖాళీ స్థలాలో ఇసుక నిల్వ చేస్తున్నారు. మండలంలోని మాచవరం శివారు ఖాళీ స్థలములో గుట్టలు గుట్టలుగా ఇసుకను నిల్వ చేశారు. పి. గన్నవరం మండలం ముంగండ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు ఇసుకను నిల్వ



చేసినట్లుగా తెలియవచ్చింది. రాబోయే వర్షాకాలంతో పాటు గోదావరి పాయకు వరద నీరు పోటెత్తితే ఇసుక తీసే అవకాశం లేకపోవడంతో ముందుగానే ఇసుకను భారీ ఎత్తున నిల్వ చేస్తున్నారు. సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో ఇసుక నిల్వలు చేస్తున్నారు. మాచవరంలో భారీ ఎత్తున ఇసుక నిల్వ చేసినట్లు అంబాజీపేట ఇన్చార్జ్ తహసిల్దార్ కు తెలపడంతో ఇసుక నిల్వ చేసినట్లు తనకు తెలియదని, విఆర్వోను పంపిస్తానని తెలిపారు.

# ప్రత్తిపాడు సబ్ జైలును సందర్శించిన జిల్లా న్యాయ సేవాధికార కార్యదర్శి

## - రికార్డుల తనిఖీ, ముద్దాయిల పరిస్థితులపై ముఖా ముఖి






**ప్రత్తిపాడు, పెన్ పవర్, జూన్ 24 :**
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్. శ్రీలక్ష్మీ మంగళవారం ప్రత్తిపాడు సబ్ జైల్ను సందర్శించారు. ఈ సందర్భంగా జైలులో ఉన్న ముద్దాయిలతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి వద్ద లాయర్ ఉన్నారా?, ఎటువంటి ఇబ్బందులైనా ఎదురవుతున్నాయా? వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అధికారుల సమక్షంలో ఫిర్యాదుల పెట్టెను తెరిచి పరిశీలించారు. జైలు రికార్డులను తనిఖీ చేసి వంటశాలను, పరిసరాలను పరిశీలించిన ఆమె అక్కడ తయారవుతున్న వంటల నాణ్యతను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పానల్ అడ్వకేట్ అవసరాల దేవి, ప్రత్తిపాడు ఎస్ఐ లక్ష్మీ కాంతం, పారా లీగల్ వాలంటీర్స్ సాంబశివ, నాగదుర్గ, షణ్ముఖశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# కె.పెదపూడి ఎమ్మార్పీ ఎస్ గ్రామ కమిటీ ఎన్నిక



**అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 21**
గ్రామస్థాయిలో నాయకత్వ నిర్మాణం జరగాలని ఉద్యమ నాయకులు పద్మశ్రీ గ్రహీత మందకృష్ణ మాదిగ మార్గదర్శనంలో, రాష్ట్ర, అంబాజీపేట అధ్యక్షులు తొత్రమూడి గోవింద పిలుపు మేరకు గ్రామ కమిటిలను ఎన్నిక నిర్వహించారు. కె. పెదపూడి గ్రామ కమిటి మంగళవారం జరిగింది. అధ్యక్షులు లంక వెంకట రెడ్డి మాదిగ ఉపాధ్యక్షులు నేదునూరి చిన్న శ్రీను మాదిగ ప్రధాన కార్యదర్శి చుట్టూగుల్ల శ్రీనివాస్ మాదిగ కార్యదర్శి ఉందుర్తి ప్రసాద్ మాదిగ కోశాధికారి నందేపు వెంకట రమణ మాదిగ ప్రచార కార్యదర్శులు ఉందుర్తి ఆనందబాబు మాదిగ సభ్యులు నూటుకుర్తి సంజయ్ మాదిగ, ఈతకొట రామ్ చరణ్ మాదిగ, నేదునూరి సురేష్ కుమార్ మాదిగ , ఉందుర్తి శ్రీను మాదిగ, ఉందుర్తి సత్య బాబు మాదిగ, తొత్రమూడి శంకర్ మాదిగ లు ఎన్నికయ్యారు.

# పేద కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థిక భరోసా

## పీఎం జీవన్ జ్యోతి భీమా యోజన పాలసీ మేలు

**పెనుమంట్ర,పెన్ పవర్, జూన్ 24 :**
పోదూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గుడాల రాజేష్ బాబు కుటుంబానికి ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన ద్వారా రూ.2 లక్షల భీమా సహాయం అందింది. లబ్ధిదారుడిగా ఉన్న గుడాల వెంకటేశ్వరరావుకు ఈ చెక్కును గ్రామ ప్రముఖులు మరియు మాజీ సర్పంచ్ రుద్రరాజు వరహాల రాజు చేతుల మీదుగా మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా పోదూరు ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు మాట్లాడుతూ, ఈ పథకం పేదల జీవితాల్లో ఆర్థిక భద్రత కలిగించడంలో కీలకంగా మారుతుందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ భీమా పథకం ద్వారా ఏడాదికి కేవలం రూ.436 ప్రీమియంతో పాలసీ తీసుకోవచ్చు. పాలసీ హోల్డర్ మరణిస్తే కుటుంబానికి రూ.2 లక్షలు భీమా మొత్తంగా అందుతుంది. ఇండియన్ బ్యాంక్ జోనల్ ఆఫీస్, రాజమండ్రి నుండి వచ్చిన ఫైనాన్షియల్ ఇంక్లూషన్ సీనియర్ మేనేజర్ అజ్జల నరేష్ కుమార్ మాట్లాడుతూ, 18 నుంచి 50 ఏళ్ల మధ్య వయసున్న బ్యాంకు ఖాతాదారులు ఈ పథకంలో చేరి లబ్ధి పొందవచ్చని తెలిపారు. ఖాతాలో రూ.436 ఉండేలా చూసుకుంటే ఆటో డెబిట్ ద్వారా ప్రీమియం చెల్లింపవుతుందని, రోజుకు కేవలం ఒక రూపాయే ఖర్చవుతుందని అన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఏబీఎమ్ ముని చరణ్, ఇతర బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.



## ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు

# రూ.1.24 లక్షల ఫీజు అందజేత



**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 24**

ఆలమూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు 2025- 26 విద్యా సంవత్సరం ఫీజుల నిమిత్తం రూ.1.24 లక్షల రూపాయలను ఆలమూరు ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వారు అందించారు. ఛారిటబుల్ ట్రస్టు వైస్ చైర్మన్ గుణ్ణం వీర్రాజు, జాయింట్ సెక్రటరీ గారపాటి త్రిమూర్తులు ఈ మొత్తాన్ని మంగళవారం కళాశాల ప్రిన్సిపాల్ నల్లమిల్లి సురేష్ రెడ్డికి అందజేశారు. ప్రతి ఏడాదిలాగే ఈ సంవత్సరం కూడా కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థుల ఫీజులను ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్ భరిస్తుందని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## మహిళ సంరక్షణ పై విద్యార్థినిలకు

# అవగాహన సదస్సు

**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 24**

మండల కేంద్రమైన ఆలమూరు శివారు కొత్తూరు సెంటర్లో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మంగళవారం స్థానిక ఎస్సై ఎం అశోక్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు మహిళల సంరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా శక్తి యాప్ పై అవగాహన కల్పించి,దాని ఉపయోగాలను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిషోరి బాలికలు ఫోక్సో చట్టంపై తప్పకుండా అవగాహన కలిగి




ఉండాలన్నారు. ఈ చట్టం ప్రకారం 18 ఏళ్ల లోపు బాలల మనుగడ వారి సంరక్షణ భాగస్వామ్యం అభివృద్ధిని సార్వత్రిక హక్కులను ఆకాంక్షిస్తూ వారు వివరించారు. అలాగే బాలికలపై ఇవిటిజింగ్, దుర్భాషలు, అఘాయిత్యాలు, నిర్లక్ష్యాలను నిరోధించడానికి చర్యలు ఉంటాయన్నారు. డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. సరైన ఆశ్రయం లేని వారికి పేదలకు అనారోగ్య పరిస్థితుల్లో ఉన్నవారికి అండగా చట్టం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## త్రిపుల్ ఐటీల్లో మెరిసిన

# గ్రామీణ పాఠశాల విద్యార్థులు



**కె గంగవరం పెన్ పవర్ జూన్ 24:**

కె గంగవరం మండలం దంగేరు గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో తమ ప్రతిభను చాటారు.ఈ పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులు బలుసు సాయి రేవంత్,ఆళ్ల బాలగంగాధర్, పట్నాల సాయి నాగేశ్వరరావులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ త్రిపుల్ ఐటీ సంస్థల్లో ప్రవేశానికి ఎంపికయ్యారు.ఈ ముగ్గురిని పాఠశాల ఉపాధ్యాయులు గుణ్ణం శ్రీనివాస్,విద్యా కమిటీ చైర్మన్లు అభినందించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఉన్నత విద్యావకాశాలు అందుకోవడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.ఇదే తరహాలో పామర్రు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని యార్లగడ్డ నందిని, కుందూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి దాకే తేజ రబ్బని కూడా శ్రీకాకుళం త్రిపుల్ ఐటీ కి ఎంపికయ్యారు.వీరి విజయాన్ని అక్కడి ఉపాధ్యాయులు,విద్యా కమిటీ చైర్మన్లు ఘనంగా అభినందించారు.ఈ విజయాలు గ్రామీణ విద్యార్థుల కృషికి, పాఠశాలల లో అందుతున్న బలమైన విద్యా ప్రమాణాలకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

# పొలం పిలుస్తోంది ద్వారా ఉత్తమ వ్యవసాయ పద్ధతులు

## మండల వ్యవసాయాధికారి కొమ్మోజు సంజయ్ కుమార్

**పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 24 :**

రైతులు ఉత్తమ వ్యవసాయ పద్ధతులు పాటించి, తద్వారా నాణ్యమైన దిగుబడులు పొందేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు మండల వ్యవసాయాధికారి కొమ్మోజు సంజయ్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని కాండ్రకోట గ్రామంలో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి సంజయ్ కుమార్ మాట్లాడుతూ సాగులో వస్తున్న శాస్త్రీయ పద్ధతులు, ఎరువులు, పురుగుమందులు వినియోగం తదితర అంశాలపై రైతులను చైతన్యపర్చేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు శిక్షణ అందించడంతో పాటు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, రాయితీలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. రైతులకు దిక్సూచిగా పొలం పిలుస్తోంది కార్యక్రమం నిలుస్తుందని, రైతులంతా ఈ కార్యక్రమంలో చేరి మేలైన పద్ధతుల ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా చేసుకోవాలని పేర్కొన్నారు. సార్వా పంటకు రైతులందరూ సిద్ధం కావాలని, నేలకు అనుగుణమైన స్వర్ణ, సంపద, స్వర్ణ, సన్న, తదితర వరి వంగడాల వంగడాలు సాగు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన శాఖ అధికారిణి కె. సత్య శైలజ, పశు వైద్యాధికారిణి డాక్టర్ ఎం. భవాని, ఏఈఓ స్రవంతి, గ్రామ ఉద్యాన సహాయకులు, పి.దివ్య, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.





## ఘనంగా ప్రారంభమైన

# మరిడమ్మ జాతర మహోత్సవాలు

**పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 24:**

కోరిన కోర్కెలు తీర్చే పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వేద మంత్రోచ్చారణలు, మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ జాతర మహోత్సవాలను పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ప్రారంభించారు. జాతర మహోత్సవల్లో భాగంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాలను ప్రదక్షిణ చేయించారు. సుందరంగా అలంకరించిన గరగల నృత్యాల నడుమ ప్రారంభమైన జాతరను భక్తులు వీక్షించి తన్మయత్వంతో పరవశించారు. అలాగే భక్తులు గరగలకు హారతులు ఇచ్చి పసుపు నీటితో గరగల కాళ్లు కడిగి తమ



భక్తిని చాటుకున్నారు. అలాగే జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి, ఫౌండర్ ట్రస్టీ చింతపల్లి శ్రీహర్ష, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, రంధి సత్యనారాయణ, అడబాల కుమారస్వామి, తూతిక రాజు, పొలమరశెట్టి సత్తిబాబు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## కొత్తపేట సబ్ జైలును సందర్శించిన జిల్లాన్యాయమూర్తి

**కొత్తపేట, పెన్ పవర్, జూన్24**

డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం, సెక్రటరీ కమ్ సీనియర్ సివిల్ జడ్జి ఎన్ లక్ష్మి మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలో ఉన్న సబ్ జైల్ ను సందర్శించినారు.ఈసందర్భంగా జైలలో ఆహార వసతులు పరిశుభ్రత, ఖైదీలకు లీగల్ ఎయిడ్ ద్వారా న్యాయవాదుల నియామకం గురించి చర్చించారు.అనంతరం వంటశాల ,బాత్రూమ్స్ పరిశుభ్రతను వాటి స్థితిగతులను పరిశీలించి జైలు సూపరిండెంట్ కి చూచిన ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్యానల్ లాయర్ టి.ఎస్.ఎస్. మోహన్, పి.ఎల్.వి రేలంగిఆంజనేయులు పాల్గొన్నారు.



# ఆర్థిక సాయం అందజేత



**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 24**

లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుచున్న కొత్తపేట మండలం వాడపాలెం గ్రామానికి చెందిన అమలాపురం భద్రరావుకు విషయం తెలుసుకున్న డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు తక్షణమే స్పందించి మండల కేంద్రమైన ఆలమూరులోని ఆయన నివాసం వద్ద రూ.10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధైర్యం కోల్పోవద్దని,కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అమలాపురం నితీష్,మల్లవరపు మల్లేశ్వరరావు,పసలపూడి మెహర్ బాబా,మండ ఫణీంద్ర, పాండ్రకుల నాగ సురేష్, పాండ్రకుల అమరనాద్,పాండ్రకుల సత్యనారాయణ,పాండ్రకుల గణేష్, పాండ్రకుల శివాజీ,మండ శ్రీను,పసలపూడి వీరన్న,పసలపూడి సత్యనారాయణ, పసలపూడి రాజేంద్ర ప్రసాద్, పసలపూడి బ్రహ్మాజీరావు,మల్లవరపు సత్యనారాయణ,గంగుల బాబి తదితరులు పాల్గొన్నారు.

## జాయింట్ పట్టాదారులకు భూ విభజన దరఖాస్తుకు

# జూన్ 30 చివరి తేదీ

## జేసీ రాహుల్ మీనా

**కాకినాడ, జూన్ 24 పెన్ పవర్:**




రీసర్వే పూర్తైన గ్రామాల్లో వెబ్ల్యాండ్ 2.0లో జాయింట్ పట్టాదారులుగా ఉన్న భూ యజమానులు జూన్ 30లోగా గ్రామ సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా సూచించారు.భూముల విభజనకు ప్రభుత్వం రుసుమును రూ.500 నుంచి రూ.50కి తగ్గించినట్లు పేర్కొన్నారు. జాయింట్ హక్కుదారుల భూములపై వివాదాలు, రిజిస్ట్రేషన్, పథకాల లబ్ధిలో వస్తున్న సమస్యలను పరిష్కరించేందుకు 273 గ్రామాల్లో ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్టు తెలిపారు.విభజన తర్వాత అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత పొందేందుకు ఇది కీలకమని సూచించారు. గతంలో వచ్చిన ఎల్పీఎం సమస్యల్లో చాలావరకు పరిష్కరించామని, మిగిలినవాటికీ తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

## సీఎం డిప్యూటీ సీఎం నుండి

# అందుకున్న వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్

**అమలాపురం పెన్ పవర్ జూన్ 24 :**

అంతర్వేది బీచ్ నందు నిర్వహించిన వృక్షాసనం భారీ మానవ హారం యోగ నిర్వహణకు సంబంధించి సాధించిన ప్రపంచ బుక్ ఆఫ్ రికార్డ్ ను ముఖ్యమంత్రి, చంద్ర బాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ జిల్లా పోలీస్ సూపరిం టెండెంట్ బి కృష్ణారావులు అందుకున్నట్లు తెలిపారు.





# పీఎఫ్ ఖాతాదారులకు శుభవార్త.. ఆటో సెటిల్మెంట్ లిమిట్ రూ.5లక్షలకు పెంపు




**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలో ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులు పీఎఫ్ సౌకర్యాన్ని పొందుతుంటారు. ఈ క్రమంలో భవిష్యనిధి సంస్థ అత్యవసర అవసరాల కోసం డబ్బును విత్ డ్రా చేసుకునే అనుమతిని ఆటోమేట్ చేస్తున్నట్లు కొన్ని నెలల కిందట ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఈ సౌకర్యం లిమిట్ భారీగా పెంచుతున్నట్లు ప్రకటించింది. ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ అడ్వాన్స్ క్లెయిమ్స్ కోసం ఆటో సెటిల్మెంట్ లిమిట్ గతంలో ఉన్న రూ.లక్షను ప్రస్తుతం రూ.5 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఇది అత్యవసర నిధులు అవసరమైన సమయంలో వేగంగా, ఎక్కువ మొత్తాన్ని చేతికి పొందేందుకు వెసులుబాటు కల్పిస్తుందని ఈపీఎఫ్ఓ వెల్లడించింది. పైగా ఈ క్లెయిమ్స్ కేవలం 3 రోజుల్లోనే ఆటోమెటిక్ విధానంలో సెటిల్ చెయబడతాయని లేబర్ మంత్రి మన్సుక్ మాండవియ వెల్లడించారు. చెల్లింపులను ఆటోమేట్ చేయటం ద్వారా ఆలస్యాలను తగ్గించటం, ఫిజికల్ వెరిఫికేషన్ ప్రక్రియను తొలగించటం లక్ష్యంగా తీసుకురాబడింది. అడ్వాన్స్ క్లెయిమ్ విత్ డ్రా విధానాన్ని తొలిసారిగా ఈపీఎఫ్ఓ కరోనా మహమ్మారి సమయంలో తీసుకురాబడింది. అయితే ప్రస్తుతం ఈ సౌకర్యం కింద పరిమితిని పెంచటం హర్షనీయంగా చాలా మంది చెబుతున్నారు. దీనికి ముందు మే 2024 వరకు విత్ డ్రా పరిమితి రూ.50వేలుగా ఉండగా.. ఆటోమెటిక్ సెటిల్మెంట్ కింద విత్ డ్రా పరిమితిని ఈపీఎఫ్ఓ రూ.లక్షకు పెంచింది. పీఎఫ్ సభ్యులకు వేగవంతమైన సేవలను అందించే లక్ష్యంగా ఈ అడుగులు వేస్తున్నట్లు కేంద్రం చెబుతోంది.

# అమరావతిలో మరోసారి ల్యాండ్ పూలింగ్ కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ రాజధాని అమరావతిలో మరోసారి ల్యాండ్ పూలింగ్ కి ప్రభుత్వం సిద్ధమైన సంగతి తెలిసిందే. మంగళవారం ( జూన్ 24 ) జరిగిన కేబినెట్ భేటీలో ఇందుకు ఆమోదం తెలిపింది ఏపీ కేబినెట్. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు మంత్రి పార్థసారథి. ఏపీ సీఆర్డీఏ ల్యాండ్ పూలింగ్ స్కిం ప్రకారం మరో విడత భూ సమీకరణకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు.అమరావతిలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్పోర్ట్...విద్యా సంస్థలు.. ఆసుపత్రులు అందించే విధంగా భవిష్యత్ అవసరాల కోసం ల్యాండ్ పూలింగ్ జరుగుతుందని అన్నారు మంత్రి పార్థసారథి.2015 లో కూడా 35 వేల ఎకరాల ల్యాండ్ పూలింగ్ జరిగిందని.. అసైన్మెంట్ భూముల విషయంలో స్థానిక అధికారులుతో విచారణ తర్వాత భూ సమీకరణ జరుగుతుందని అన్నారు. అన్ని నియమ నిబంధనలు ప్రకారం ఆధార్ , పాస్ పోర్ట్ వివరాల ఆధారంగా ల్యాండ్ పూలింగ్ జరుగుతుందని స్పష్టం చేశారు మంత్రి పార్థసారథి. రైతులకు సంబంధించి ల్యాండ్ పూలింగ్ కు భూములు ఇచ్చే వారికి మెరుగైన ప్యాకేజ్ అందిస్తున్నామని అన్నారు.ఈ ఏడాదిలో 25 క్యాబినెట్ సమావేశాలు జరిగాయని.. కొన్ని వందల నిర్ణయాలు ఇప్పటి వరకు తీసుకున్నామని అన్నారు మంత్రి పార్థసారథి. గతంలో లాగా సీఎంకు ఇష్టం వచ్చినప్పుడు కేబినెట్ పెట్టడం, సీఎంకు ఇష్టమైన ఎజెండాతో క్యాబినెట్ సమావేశాలు పెట్టలేదని అన్నారు.మంత్రుల అభిప్రాయంతో స్పష్టమైన నిర్ణయాలు తీస్కుంటున్నామని.. 10 సెంట్ల స్థలం నుంచి ఎకరాల కేటాయింపు వరకు కేబినెట్ లో చర్చించి నిర్ణయం తీస్కుంటున్నామని అన్నారు.అమరావతిలో జిఎడి టవర్, హెచ్ ఓ డి టవర్లు, ఎన్సీసి, షాపూర్ జి పల్లోంజీ, ఎల్ అండ్ టీ కి టెండర్ ఆర్డర్ ఇవ్వడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు.మున్సిపల్ శాఖలో 40 టౌన్ ప్లానర్ పోస్టుల మంజూరుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు మంత్రి పార్థసారథి.

# పురందేశ్వరి వెనుకబడ్డారా.. సర్వేలు ఏం చెబుతున్నాయి.. ?




**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీ బీజేపీ చీఫ్గానే కాకుండా.. రాజమండ్రి పార్లమెంటు సభ్యురాలిగా కూడా ఉన్న దగ్గుబాటి పురందేశ్వరి ప్రజలను మెప్పించడంలో వెనుకబడ్డారా? పార్లమెంటు నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించలేక పోతున్నారా? ప్రజలకు ఆమెకు మధ్య సత్సంబంధాలు తగ్గిపోతున్నాయా? అంటే.. ఔననే అంటున్నాయి .. సర్వే సంస్థలు. తాజాగా ఏడాది పాలన ముగిసిన తర్వాత.. రాష్ట్రంలో ఎంపీల పనితీరుపై సర్వేలు జరిగాయి. వీటిలో 10వ స్థానంలో పురందేశ్వరి నిలవడం గమనార్హం.రాష్ట్రంలో 25 మంది పార్లమెంటు సభ్యులు ఉన్నారు. వీరిలో ప్రజలకు చేరువైన వారు.. ప్రజల సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నవారు? నియోజకవర్గంలో అందుబాటులో ఉంటున్న వారు..? ఇలా.. అనేక కోణాల్లో సర్వే సంస్థలు ప్రజల నాడిని తెలుసుకునే ప్రయత్నం చేశాయి. ఈ క్రమంలో ఒక సంస్థ చేసిన సర్వేలో తొలి నుంచి 10వ స్థానంలో పురందేశ్వరి చోటు దక్కించుకున్నారు. మరో సంస్థ చేసిన సర్వేలో ఆమె 12వ స్థానంలో ఉన్నారు. సరే.. మొదటితే పరిగణనలోకి తీసుకున్నా.. ఆమె పనితీరు పుంజుకోవాల్సిన అవసరం ఉంది.

**ఏంటి కారణాలు?**

పురందేశ్వరి వెనుకబడి ఉండడానికి కారణాలు చాలానే ఉన్నాయని సర్వే సంస్థలు తెలిపాయి. ప్రజలకు ఆమె దూరంగా ఉంటున్నాన్నది ప్రధాన సమస్య. తాను చేయాల్సిన పనులను కూడా వదిలేసి.. అంతా రాష్ట్ర ప్రభుత్వమే చూసుకుంటుందన్న ధోరణిలో ఆమె వ్యవహరిస్తున్నారన్నది మరో సమస్య. వాస్తవానికి క్షేత్రస్థాయిలో ఉంటానని.. సమస్యలు పరిష్కరిస్తానని పురందేశ్వరి గతంలోనే ప్రకటించారు. కానీ, అలా అయితే.. పరిస్థితి ఇలా ఉండదుకదా! ప్రజలు ఎక్కువగా ఆమెను చూసి చాలా కాలమైందని చెబుతున్నారు. నిజానికి రాష్ట్ర బీజేపీ పార్టీ చీఫ్గా ఉన్న నేపథ్యంలో పురందేశ్వరి బిజీగా ఉన్నారు. కానీ, ఆమె తన వారిని ఇక్కడ పెట్టుకుని ప్రజలకు.. ఆమెకు మధ్య సంబంధాలు తొలిగిపోకుండా చూసుకోవాలి. కానీ, ఈ ప్రయత్నం చేయడం లేదు. పైగా ఎవరినీ ఆమె విశ్వసించడం లేదన్న వాదన కూడా బలంగా వినిపిస్తోంది. దీనికి తోడు రాజమండ్రిలో సమస్యలే లేవన్నట్టుగా ఆమె వ్యవహరిస్తున్నారన్న టాక్ కూడా వినిపిస్తోంది. సో.. ఈ కారణంగానే పురందేశ్వరి బాగా వెనుకబడ్డారన్నది సర్వేలు చెబుతున్న మాట. మరి ఆమె తన పద్ధతిని మార్చుకుంటారో లేదో చూడాలి.

# పెట్రోల్, డీజిల్ సంక్షోభం..! ఇండియా ఎందుకు సేఫ్.. ఆ రాతి గుహలే కాపాడుతున్నాయా..?




**హైదరాబాద్ పెన్ పవర్:** ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధంతో ప్రపంచ వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ సంక్షోభం వస్తుందని ప్రపంచ దేశాలు భయపడుతున్నాయి. ఇరాన్ ఆర్మూజ్ జలసంధిని మూసివేస్తే పరిస్థితి ఏంటనే ఆందోళనలో వివిధ దేశాలు ఉన్నాయి. క్రూడ్ ఆయిల్ దిగుమతి ఆగిపోతే ఆర్థిక సంక్షోభంతో దివాళా తీసే పరిస్థితి వస్తుందనే భయంలో ఉన్నాయి. కానీ ఇండియా మాత్రం సేఫ్ గా ఉన్నట్లు ప్రకటించింది. అందుకు కొన్ని శతాబ్దాల క్రితం నుంచి ఇండియా అమలు చేస్తూ వస్తున్న మాస్టర్ ప్లానే కారణమని తెలుస్తోంది. దేశ వ్యాప్తంగా భూగర్భంలో నిర్మించిన రాతి గుహలు ఇవాళ ఇండియాను సంక్షోభం నుంచి బయటపడేశాయని చెబుతున్నారు. ఏంటి ఈ రాతి గుహలు.. దేశ వ్యాప్తంగా ఎక్కడెక్కడున్నాయి.. క్రూడ్ ఆయిల్ నిల్వలో ఎలా ఉపయోగపడుతున్నాయో తెలుసుకుం దాం.ఇరాన్ ఆర్మూజ్ జలసంధి మూసివేసినా ఇండియాకు ఎలాంటి నష్టం లేదని పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి ప్రకటించారు. అందుకు కారణం భారత్ కు క్రూడ్ ఆయిల్ రిజర్వ్ ఉండటమే. దేశ వ్యాప్తంగా చాలా ఆయిల్ రిజర్వ్ ఉన్నప్పటికీ మూడు కీలక భూగర్భ ఆయిల్ స్టోరేజ్ గుహలు ఏ సంక్షోభం వచ్చినా ఎదుర్కొనేలా ఉన్నాయని చెప్పారు. ఇండియా కొన్ని మిలియన్ మెట్రిక్ టన్నుల ఆయిల్ ను నిల్వ ఉంచుకుంటుంది. స్ట్రాటజిక్ పెట్రోలియ రిజర్వ్ (SPR) లో భాగంగా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడులో ఉన్న అతి పెద్ద భూగర్భ రాతి గుహలలో స్టోర్ చేసుకుంటూ వస్తోంది ఇండియా. ఒడిశా, కర్ణాటకలో మరో రెండు నిల్వ కేంద్రాలు కూడా ఇందులో కీల కంగా మారాయి. మిడిల్ ఈస్ట్ లో వస్తున్న ఉద్రిక్త పరిస్థితుల ప్రభావం పడకుండా ఆయిల్ నిల్వ చేసుకుంటుంది భారత్.

**హోర్మూజ్ జలసంధి:**

గత 12 రోజులుగా ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా ప్రపంచ దేశాలకు ఆయిల్ రవాణాలో కీలకమైన హోర్మూజ్ జలసంధిని మూసివేస్తామని ఇరాన్ ప్రక టించింది. ఇదే ఇప్పుడు ప్రపంచ దేశాలను భయపెడుతున్న అంశం. పర్షియన్ దేశాలతో పాటు సౌదీ అరేబియా, కువైట్, ఇరాక్ మొదలైన దేశాలు ఈ 33 కిలోమీటర్ల జలసంధిపైనే ఆధారపడి ఉన్నాయి. ఎగుమతులు, దిగుమతులకు ఈ జలసంధే ఆధారం. ఒకవేళ ఇరాన్ సరఫరా ఆపేసినా ఈ దేశాల నుంచి క్రూడ్ ఇంపోర్ట్ చేసుకోవచ్చు. కానీ జలసంధిని మూసివేస్తే ఇక అది క్లిష్టతరంగా మారుతుంది. ఆయిల్ తో పాటు నేచురల్ గ్యాస్ సరఫరా కూడా జలసంధి నుంచే ఉన్న ఏకైక సులువైన మార్గం. ప్రపంచంలో అత్యధిక క్రూడ్ దిగుమతి చేసుకునే దేశాలలో ఇండియా మూడో స్థానంలో ఉంది. 80 శాతం క్రూడ్ ఆయిల్ ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిందే. ఈ డిమాండ్ రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. అయితే యుద్ధం కారణంగా బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధరలు ప్రపంచ వ్యాప్తంగా పెరిగినా.. ఇండియా మాత్రం ఎలాంటి ఆందోళనకు గురికావడం లేదు. దీనికి కారణం ముందస్తుగా అనుసరించిన విధానాలే.

**ఆయిల్ సప్లై అవాంతరాలను ఎలా అధిగమించింది..**

మూడో అతిపెద్ద ఆయిల్ ఇంపోర్టర్ అయిన ఇండియా.. దిగుమతికి సంబంధించి ఒకటి రెండు దేశాలపై ఆధారపడకుండా లిస్టును డైవర్సిఫై చేసుకుంది. భవిష్యత్తులో ఇలాంటి క్లిష్ట పరిస్థితులు వస్తాయని తెలిసి చాలా దేశాలతో ట్రేడ్ డీల్ కుదుర్చుకుంది. అందులో భాగంగా అమెరికా, నైజీరియా, అంగోలా, బ్రెజిల్ తదితర దేశాలను లిస్టులో చేర్చుకుంది. ఈ దేశాల నుంచి క్రూడ్ రావాలంటే సూయిజ్ కెనాల్, పనామా కెనాల్ లాంటి వాటి నుంచి రావాల్సి వస్తుంది. ఇది రవాణా దూరంతో పాటు ఖర్చులను కూడా పెంచే మార్గం. అయినప్పటికీ ఒకరిపైనే ఆధారపడకుండా ఉండేందుకు ఈ దేశాలతో ట్రేడ్ డీల్ కుదుర్చుకుంది. దీంతో హోర్మూజ్ జలసంధి మూసివేసినా ఎలాంటి ప్రభావం పడకుండా సేఫ్ గా ఉంది ఇండియా. దీనికి తోడు రష్యా నుంకి కంటిన్యూగా క్రూడ్ ఆయిల్ కొనుగోలు చేస్తూనే ఉంది. ఉక్రెయిన్-రష్యా యుద్ధం కారణంగా రష్యా నుంచి ఆయిల్ దిగుమతులు ఆపేయాలని అమెరికా హెచ్చరించినా ఇండియా తన చిరకాల స్నేహితుని నుంచి ఆయిల్ దిగుమతి చేసుకుంటూ నిల్వలు పెంచుకుంది. ఇక నుంచి రోజుకు 2.2 మిలియన్ బ్యారల్ ను దిగుమతి చేసుకోవాలని సిద్ధమైంది. ఇది ఇరాక్, సౌదీ అరేబియా దేశాలతో కొనే ఆయిల్ కంటే ఎక్కువ అని కెప్లర్ రిపోర్ట్ ద్వారా వెల్లడించింది.

**భూగర్భ రాతి గుహలు.. భారత్ వ్యూహం:**

ఇండియాకు మూడు కీలకమైన భూగర్భ రాతి గుహలు ఉన్నాయి. భూ ఉపరితలం నుంచి 90 మీటర్ల కింద ఉన్న ఈ గుహలు కిలోమీటర్ లోతు వరకు ఉన్నాయి. విశాఖపట్నం లో ఉన్న ఎల్పీజీ గుహ.. 196 మీటర్ల లోతులో అంటే.. సముద్ర లోతు కంటే కింద ఉంది. ఇది ప్రపంచంలోనే అత్యంత లోతులో ఉన్న స్టోరేజ్ సెంటర్. ఈ మూడు రాతి గుహలలో 5.33 మిలియన్ మెట్రిక్ టన్స్ క్రూడ్ ఆయిల్ చేసుకునే సామర్థ్యం ఉంది.ద

ఇది ఇండియా పది రోజులు వాడుకునే సామర్థ్యం. దీనికి తోడు 2021లో మరో రెండు స్టోరేజ్ కేంద్రాల ఏర్పాటుకు ఆదేశించింది. ఒడిశా చాందిఖోల్ లో 4 MMT, కర్ణాటక పదూర్ లో 2.5 MMT సామర్థ్యం ఉన్న స్టోరేజ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తోంది. ఇవి కూడా పూర్తైతే ఇండియా 22 రోజుల పాటు డీజిల్, పెట్రోల్ కొరత లేకుండా ఉండగలదు. అయితే ఇటీవల తీసుకొచ్చిన గ్రీన్ ఎనర్జీ పాలసీ ద్వారా ఇండియాకు మరికొంత ఆయిల్ సేవ్ అయ్యే పరిస్థితులు ఉన్నాయి. ఎలక్ట్రిక్, సీఎన్జీ వాహనాల పెంపుతో మునుపటికి ఉన్న ఆయిల్ డిమాండ్ కాస్త తగ్గుతూ వస్తోంది. రానురాను క్రూడ్ ఆయిల్ పై ఆధారపడకుండా ఉండేందుకు మరిన్ని ప్రణాళికలు రచిస్తోంది. సో.. ఇరాన్ ఆర్మూజ్ జలసంధి మూసివేసినా.. ఒక 22 రోజులు వాడుకునే నిల్వలు ఇండియా దగ్గర ఉంటాయి. అంతలోపు ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుని సేఫ్ గా ఉండనుందని Kpler నివేదిక ద్వారా తెలుస్తోంది.

# ఎమర్జెన్సీ అసలెందుకు విధించారు..? .. ఈ విషయాలు తెలుసా?

**హైదరాబాద్ పెన్ పవర్:** ఎమర్జెన్సీ. ఈ మాట అన్నా.. విన్నా.. 1975-77 మధ్య దేశంలో అధికారికంగా జరిగిన అనేక అకృత్యాలు కళ్ల ముందుకు వస్తాయి. ఒకటా రెండా.. అనేక అకృత్యాలు ఆనాడు జరిగాయని నాయకులు రాసిన పుస్తకాలే కాదు.. చరిత్ర పరిశోధకులు రాసిన గ్రంథాల్లోనూ తెలుస్తాయి. రాజ్యాంగం అందరికి అన్నీ ఇచ్చింది. స్వేచ్ఛ, సమానత్వం ప్రసాదించింది. ఇదే రాజ్యాంగంలో కీలకమైన 352 (1) ఆర్టికల్ ఎమర్జెన్సీని కూడా ప్రసాదించింది. అయితే.. ఇది దుర్వినియోగం అవుతుందని కానీ.. ప్రజలను రాచి రంపాన పెడుతుందని కానీ.. నాటి రాజ్యాంగ కర్తలు ఊహించలేదు. ఇదే.. ఆనాటి ప్రధాని ఇందిరమ్మకు ఆయుధంగా మారింది. ఎమర్జెన్సీకి 50 ఏళ్లు పూర్తియిన నేపథ్యంలో.. ప్రత్యేక కథనం..

**అసలెందుకు విధించారు..?**

దేశంలో ఎమర్జెన్సీని విధించడానికి ఒకే ఒక్క కారణం.. ప్రధానిగా ఉన్న ఇందిరమ్మ ఎన్నిక చెల్లదని అల హాదాబాద్ హైకోర్టు తీర్పు ఇవ్వడమే. ఆశ్చర్యంకాదు.. నిజం. 1971లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఇందిర మ్మ ఉత్తరప్రదేశ్లోని రాయ్బరేలీ నియోజకవర్గం నుంచి విజయం దక్కించుకున్నారు. అంతేకాదు.. ఆ ఎన్నికల్లో ఆమె %-%గరీబీ హఠావో%-%(పేదరిక నిర్మలన)పిలుపునిచ్చారు. దీంతో ప్రజలు కుప్పల తెప్పలుగా కాంగ్రెస్ పార్టీకి మొగ్గు చూపారు. ఫలితంగా 352 పార్లమెంటు స్థానాల్లో కాంగ్రెస్ విజయం దక్కించుకుని చరిత్రను తిరగ రాసింది.



అయితే.. ఇందిరా గాంధీపై రాయ్ బరేలి నియోజకవర్గం నుంచి సోషలిస్టు పార్టీ నాయకుడు రాజ్ నారాయ ణ్ పోటీ చేసి ఓడిపోయారు. ఇందిరమ్మకు 1.83 లక్షల ఓట్లు వస్తే.. రాజ్కు 71,499 ఓట్లు వచ్చాయి. ఇప్పటి మాదిరిగానే.. అప్పట్లోనూ ముందస్తు ఎన్నికల చర్చ ఉండేది. ప్రీపోల్ సర్వేల్లో రాజ్ విజయం పక్కా అని తేలింది. కానీ.. ఆయన చిత్తుగా ఓడిపోయారు. ఇక, ఎమర్జెన్సీకి.. ఇక్కడే బీజం పడింది. ఎన్నిక ల్లో తనపై గెలిచిన ఇందిరమ్మది - నిజాయితీ విజయంద- కాదంటూ...రాజ్ నారాయణ్ యూపీలోని అలహాబాద్ కోర్టులో పిటిషన్ వేశారు.అవినీతికిపాల్పడ్డారని..ఎన్నికల అధికారులను కొనుగోలు చేశారని. ఇంటింటికీ డబ్బులు పంచారని ఆయన ఆధారాలతో సహా నిరూపించారు. కానీ.. అప్పటికే ఇందిరమ్మ ప్రధాని కావడం.. గమనార్హం. ఇక, అలహాబాద్ హైకోర్టు ఇందిరమ్మ అవినీతికి పాల్పడే గెలిచారని.. ఆమె ఎన్నిక చెల్లదని.. తక్షణం రాజీనామా చేయాలని 1975, జూన్ 12న తీర్పు ఇచ్చింది. దీంతో హుటాహుటిన ఇందిర సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అక్కడ కూడా ఎదురు దెబ్బే తగిలింది. ఇందిర అవినీతికి పాల్పడ్డారని.. ఓటర్లకు డబ్బులు పంచారని సుప్రీంకోర్టు కూడా తీర్పు చెప్పింది.అయితే.. ఆమెకు ఉన్న ప్రత్యేక సదుపాయాలను మాత్రమే రద్దు చేస్తున్నామని.. జీతం భత్యం లేని ప్రధానిగా ఆమె కొనసాగవచ్చని తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు 1975, జూన్ 25న సాయంత్ర 6 గంటలకు సుప్రీంకోర్టు వెలువరిచింది. నిజానికి అప్పటికే మళ్లీ ఎన్నికలకు దేశం రెడీ అవుతోంది. మరికొన్ని నెలల్లో ఎన్నికలు ఉన్నాయనగా.. వచ్చిన తీర్పుతో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ తప్ప.. అన్ని పార్టీల వారూ సంబరాలు చేసుకున్నారు. దీంతో రగిలిపోయిన ఇందిరమ్మ.. పట్టరాని ఆవేశానికి గురయ్యారు.

ఈ క్రమంలోనే సుప్రీం తీర్పు వచ్చిన కొన్ని గంటల్లో అంటే.. 1975, జూన్ 25న రాత్రి 11.45 నిమిషాలకు దేశంలో ఆర్టికల్ 352(1) ప్రకారం.. ఎమర్జెన్సీ విధిస్తున్నట్టు ఉత్తర్వులు జారీ చేశారు. దీనిని అప్పటి రాష్ట్రపతి ఫ్రకృద్దీన్ అలీ అహ్మద్ ఏమాత్రం ఆలోచన లేకుండా.. క్షణాల్లో ఆమోదించారు. అంతే.. అప్పటి వరకు సంబరాల్లో మునిగి తేలిన నాయకులు తెల్లారేసరికి జైళ్లలో ఉన్నారు. ఇందిరమ్మకు, ఆమె నిర్ణయాలకు వ్యతిరేకంగా వార్తలు రాసిన పత్రికలను మూసేశారు.

అంతేకాదు.. పత్రికలకు సెన్సార్ షిప్ను కఠినంగా అమలు చేశారు. అంటే.. పత్రికలు ముద్రించాక.. వాటిని సెన్సార్ బోర్డుకు పంపించి.. అక్కడ అనుమతి తీసుకుంటేనే ప్రజాబాహుళ్యంలోకి వదిలి పెట్టారు. ప్రజల భావ ప్రకటన స్వేచ్ఛపై ఉక్కుపాదం మోపారు. ప్రాథమిక హక్కులను నిర్వీర్యం చేశారు. ఇలా రెండేళ్ల పాటు దేశంలో అనేక అకృత్యాలు జరిగాయి. మన తెలుగు నాయకులు(వెంకయ్యనాయుడు వంటివారు) కూడా జైళ్లకు వెళ్లడం గమనార్హం. ఇదీ.. ఎమర్జెన్సీకి కారణమైన అసలు ఘట్టం. నేటికి దేశంలో ఎమర్జెన్సీ విధించి 50 సంవత్సరాలు పూర్తయ్యాయి.

# పంత్‌కు ఐసీసీ షాక్.. అంపైర్ నిర్ణయంపై అసంతృప్తి.. ఖాతాలో డిమెరిట్ పాయింట్!

- టీమిండియా కీపర్ రిషభ్ పంత్‌పై ఐసీసీ క్రమశిక్షణ చర్య
- హెడింగ్లీ టెస్టులో అంపైర్ నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేసిన పంత్
- ఐసీసీ ప్రవర్తనా నియమావళి ఆర్టికల్ 2.8 ఉల్లంఘనగా నిర్ధారణ
- తప్పు ఒప్పుకోవడంతో విచారణ లేకుండానే ముగిసిన వివాదం



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్.. ఐసీసీ ఆగ్రహానికి గురయ్యాడు. ఇంగ్లాండ్‌తో జరుగుతున్న హెడింగ్లీ టెస్ట్ మ్యాచ్ సందర్భంగా అంపైర్ నిర్ణయం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసినందుకు గాను ఐసీసీ అతడిని మందలించింది. ఈ ఉల్లంఘన కారణంగా పంత్ ఖాతాలో ఒక డిమెరిట్ పాయింట్‌ను కూడా చేర్చింది. ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్‌లో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.8ను పంత్ ఉల్లంఘించినట్లు తేలింది. ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ 61వ ఓవర్ సమయంలో హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ క్రీజులో ఉండగా, బంతి ఆకృతి విషయమై పంత్ అంపైర్లతో చర్చించాడు. బంతిని పరిశీలించిన అంపైర్లు, దానిని మార్చడానికి నిరాకరించారు. దీంతో అసహనం వ్యక్తం చేసిన పంత్, బంతిని అంపైర్ల ముందే నేలకేసి కొట్టాడు. ఇది అంపైర్ల నిర్ణయాన్ని ధిక్కరించడంగా పరిగణించారు. దాంతో ఆన్-ఫీల్డ్ అంపైర్లు క్రిస్ గఫానీ, పాల్ రీఫిల్, థర్డ్ అంపైర్ షర్ఫుద్దౌలా ఇబ్నే షాహిద్, ఫోర్త్ అంపైర్ మైక్ బర్న్స్ ఈ విషయాన్ని మ్యాచ్ రిఫరీ దృష్టికి తీసుకెళ్లారు. గత 24 నెలల కాలంలో పంత్‌కు ఇదే మొదటి తప్పిదం కావడం గమనార్హం. ఎమిరేట్స్ ఐసీసీ ఎలైట్ ప్యానెల్ ఆఫ్ మ్యాచ్ రిఫరీలలో ఒకరైన రిచీ రిచర్డ్సన్ ప్రతిపాదించిన శిక్షను పంత్ అంగీకరించడంతో ఈ విషయంపై అధికారిక విచారణ అవసరం లేకుండానే పరిష్కారమైంది. ఇక, ఐసీసీ నిబంధనల ప్రకారం లెవెల్ 1 ఉల్లంఘనలకు అధికారిక మందలింపుతో పాటు ఆటగాడి మ్యాచ్ ఫీజులో గరిష్ఠంగా 50 శాతం కోత విధించవచ్చు. అలాగే ఒకటి లేదా రెండు డిమెరిట్ పాయింట్లను కూడా కేటాయించవచ్చు.

# భారత్-పాక్ క్రికెటర్ల ఆలింగనం.. కౌంటీ మ్యాచ్‌లో అరుదైన దృశ్యం!

- కౌంటి ఛాంపియన్‌షిప్‌లో ఇషాన్ కిషన్, మొహమ్మద్ అబ్బాస్ జంటగా వికెట్
- వికెట్ తీశాక ఒకరినొకరు ఆలింగనం చేసుకున్న భారత్, పాక్ ఆటగాళ్లు
- యార్క్‌షైర్‌పై అరంగేట్ర మ్యాచ్‌లోనే ఇషాన్ కిషన్ మెరుపు అర్ధశతకం
- నాటింగ్‌హామ్‌షైర్ తరఫున ఆడుతున్న కిషన్, అబ్బాస్




**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రస్తుతం ఇంగ్లాండ్‌లో జరుగుతున్న కౌంటీ ఛాంపియన్‌షిప్ టోర్నమెంట్‌లో ఒక ఆసక్తికరమైన సంఘటన చోటుచేసుకుంది. భారత జట్టు వికెట్ కీపర్-బ్యాటర్ ఇషాన్ కిషన్, పాకిస్థాన్ క్రికెటర్ మొహమ్మద్ అబ్బాస్ కలిసి ఒక వికెట్‌ను సాధించి, మైదానంలో ఆనందాన్ని పంచుకున్నారు. ఈ దృశ్యానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నడుమ, ఈ సంఘటన క్రీడాస్ఫూర్తికి నిదర్శనంగా నిలిచింది. నాటింగ్‌హామ్‌షైర్, యార్క్‌షైర్ జట్ల మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో ఈ ఘటన జరిగింది. పాకిస్థాన్ పేసర్ మొహమ్మద్ అబ్బాస్ వేసిన ఒక లెంగ్త్ బంతిని యార్క్‌షైర్ ఓపెనర్ ఆడమ్ లిత్ ఎదుర్కోగా, బంతి బ్యాట్ అంచును తాకింది. వికెట్ల వెనుక ఉన్న ఇషాన్ కిషన్ ఆ క్యాచ్‌ను అందుకున్నాడు. వికెట్ పడిన వెంటనే అబ్బాస్, కిషన్ ఒకరినొకరు ఆలింగనం చేసుకుని సంబరాలు జరుపుకున్నారు. ఈ వీడియోను నాటింగ్‌హామ్‌షైర్ తమ అధికారిక ట్విట్టర్ ఖాతాలో "ది పర్ఫెక్ట్ స్టార్ట్!" అంటూ పంచుకుంది. ఇదే మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ బ్యాట్‌తోనూ అదరగొట్టాడు. కౌంటీ ఛాంపియన్‌షిప్‌లో నాటింగ్‌హామ్‌షైర్ తరఫున తన అరంగేట్ర మ్యాచ్‌లోనే ఇషాన్ కిషన్ అద్భుతమైన అర్ధశతకం సాధించాడు. సోమవారం యార్క్‌షైర్‌తో జరిగిన ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ స్పిన్నర్ డామ్ బెస్, న్యూజిలాండ్ పేసర్ విల్ ఓరూర్కే వంటి అంతర్జాతీయ స్థాయి బౌలర్లున్నప్పటికీ కిషన్ తనదైన దూకుడు శైలిలో బ్యాటింగ్ చేశాడు. కేవలం 98 బంతుల్లో 12 ఫోర్లు, ఒక సిక్సర్‌తో 87 పరుగులు చేశాడు. ఈఎస్‌పీఎన్ క్రిక్ఇన్ఫో సమాచారం ప్రకారం, ఇషాన్ కిషన్ రెండు కౌంటీ ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌ల కోసం నాటింగ్‌హామ్‌షైర్‌తో స్వల్పకాలిక ఒప్పందం కుదుర్చుకున్నాడు. దీంతో అతను ట్రెంట్ బ్రిడ్జ్‌లో యార్క్‌షైర్‌తో జరుగుతున్న మ్యాచ్‌తో పాటు, టౌంటన్‌లో సోమర్‌సెట్‌తో జరగబోయే మ్యాచ్‌కు కూడా ఆడనున్నాడు. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ గెలిచిన దక్షిణాఫ్రికా ఆటగాడు కైల్ వెర్రెయిన్ జింబాబ్వేతో రెండు టెస్టుల సిరీస్‌లో ఆడుతున్నందున, అతని స్థానంలో కిషన్ జట్టులోకి వచ్చాడు.

# 2026 టీ20 వరల్డ్ కప్‌కు అర్హత సాధించిన కెనడా.. టోర్నీ ఆడబోయే 13 జట్లు ఇవే!



**హైదరాబాద్ పెన్ పవర్:** 2026లో జరగబోయే టీ20 వరల్డ్ కప్‌కు ఇండియా, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఈ పోట్టి సమరానికి ఇప్పటికే 12 జట్లు నేరుగా అర్హత సాధించగా.. క్వాలిఫయర్ ద్వారా కెనడా జట్టు తమ బెర్త్ ను కన్ఫర్మ్ చేసుకుంది. ఒంటారియోలోని కింగ్ సిటీలో జరిగిన అమెరికాస్ రీజినల్ క్వాలిఫైయర్‌లో కెనడా మూడు విజయాలతో క్వాలిఫై అయింది. కెనడియన్లు వరుసగా బహామాస్, బెర్ముడా, కేమన్ దీవులపై విజయం సాధించి ఈ టోర్నీకి అర్హత సాధించిన 13వ జట్టుగా నిలిచింది. అవతరించింది.

2024 టీ20 వరల్డ్ కప్ లో కెనడా ఆడినప్పటికీ గ్రూప్ దశలోనే నిష్క్రమించింది. దీంతో ఐసీసీ ర్యాంకింగ్స్ ఆధారంగా ఆటోమేటిక్ అర్హత సాధించడంలో విఫలమైంది. దీంతో క్వాలిఫై మ్యాచ్ లు ఆడాల్సి వచ్చింది. ఆతిధ్య దేశాలైన భారత్, శ్రీలంక నేరుగా ఈ టోర్నీకి అర్హత సాధిస్తాయి. 2024 టీ20 వరల్డ్ కప్ లో సూపర్ 8 కు అర్హత సాధించిన దేశాలు 2026 వరల్డ్ కప్ కు తమ బెర్త్ లు ఖాయం చేసుకున్నాయి. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, సౌతాఫ్రికా, ఆఫ్ఘనిస్థాన్, యూఎస్ఏ, వెస్టిండీస్, బంగ్లాదేశ్ ఈ లిస్టులో ఉన్నాయి. పాకిస్థాన్, న్యూజిలాండ్, ఐర్లాండ్ సూపర్ 8 కు అర్హత సాధించకపోయినా ర్యాంకింగ్స్ పరంగా అర్హత సాధించాయి. దీంతో 20 జట్లలో ఈ 12 టీమ్స్ 2026 వరల్డ్ కప్ ఆడనున్నాయి. కెనడా కూడా అర్హత సాధించడంతో మిగిలిన 7 స్థానాల కోసం.. యూరప్ క్వాలిఫైయర్స్ నుంచి రెండు టీమ్స్, ఈస్ట్ ఏసియా పసిఫిక్ క్వాలిఫైయర్స్ నుంచి ఒక టీమ్, ఆసియా క్వాలిఫైయర్స్ నుంచి రెండు టీమ్స్, ఆఫ్రికా క్వాలిఫైయర్స్ టోర్నీ నుంచి రెండు టీమ్స్ అర్హత సాధిస్తాయి. 2007లో తొలిసారి టీ20 ప్రపంచ కప్ ప్రారంభమైంది. అప్పటి నుంచి పొట్టి సమరాన్ని రెండేళ్ల కొకసారి నిర్వహిస్తూ వస్తున్నారు. మధ్యలో కొన్ని అనివార్య కారణాల వలన వాయిదా పడడం తప్పితే ప్రతి రెండు సంవత్సరాలకు ఐసీసీ ఈ టోర్నీ నిర్వహిస్తూ వస్తుంది. 2007, 2009, 2010, 2012, 2014, 2016, 2021, 2022, 2024లో టీ20 వరల్డ్ కప్ జరిగింది. గత ఏడాది జరిగిన 2024 టీ20 వరల్డ్ కప్ ను టీమిండియా గెలుచుకుంది. వెస్టిండీస్ లోని బార్బడోస్ వేదికగా ముగిసిన ఫైనల్లో సౌతాఫ్రికాపై 7 పరుగుల తేడాతో భారత్ విజయం సాధించింది.

# పిక్‌టాక్ : నిజమైన అందాల నిధిని చూడండి



సవ్యసాచి, మిస్టర్ మజ్ను సినిమాలతో హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ నిధి అగర్వాల్. పేరుకు తగ్గట్లుగానే అందాల నిధి ఈ అమ్మడు అనిపించే విధంగా చాలా అందంగా ఉంటుంది. సోషల్ మీడియాలో ఈ అమ్మడు షేర్ చేసే ఫోటోల కారణంగా ఎప్పటికప్పుడు వైరల్ అవుతూ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఏకంగా 30 మిలియన్‌లకు పైగా ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ఈ అమ్మడు ఇండస్ట్రీలో మాత్రం పెద్దగా సినిమాల్లో కనిపించడం లేదు. 2019లో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో ఈ అమ్మడు సక్సెస్ దక్కించుకున్నాడు. ఆ తర్వాత వరుస సినిమాలు వస్తాయని ఆశించినా కూడా అదృష్టం ఈ అమ్మడికి కలిసి రాలేదు. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో కెరీర్ బిగ్గెస్ట్ ప్రాజెక్ట్‌లు ఉన్నాయి. వచ్చే నెలలో ఈ అమ్మడు నటించిన హరి హర వీరమల్లు సినిమా విడుదల కాబోతుంది. పవన్ కళ్యాణ్ హీరోగా రూపొందిన ఈ సినిమాకు క్రిష్, జ్యోతికృష్ణ దర్శకత్వం వహించారు. ఏ ఎం రత్నం ఈ సినిమాను నిర్మించారు. ఈ సినిమాపై చాలా అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాలో నిధి అగర్వాల్ పాత్రకు మంచి స్పందన వస్తుందనే విశ్వాసం వ్యక్తం అవుతోంది. అంతే కాకుండా ఈ అమ్మడు ప్రభాస్ హీరోగా నటిస్తున్న రాజాసాబ్ సినిమాలో కూడా హీరోయిన్‌గా నటిస్తోంది. ఆ సినిమా కూడా ఇదే ఏడాది చివరి వరకు ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ ఏడాదిలో ఈ అమ్మడికి అతి పెద్ద రిలీజ్‌లు ఉన్నాయి. ఈ రెండు సినిమాలతో టాలీవుడ్‌లో మోస్ట్ బిజీ హీరోయిన్‌గా నిధి అగర్వాల్ మారడం ఖాయం అనే నమ్మకంను పలువురు వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఈమె ఫోటోలు ఎప్పటికప్పుడు వైరల్ అవుతూ ఉంటాయి. ఆ ఫోటోలు ఈమె స్థాయిని మరింత పెంచుతున్నాయి. తాజాగా అందమైన తన ఫోటోలను షేర్ చేయడం ద్వారా మరోసారి నిధి అగర్వాల్ వైరల్ అవుతోంది. నిజంగా అందాల నిధి ఈ అమ్మడు అంటూ ప్రతి ఒక్కరూ కితాబిచ్చే విధంగా ఈ అమ్మడి ఫోటోలు ఉన్నాయి అంటూ కామెంట్స్ వస్తున్నాయి. ఇంతటి అందాల నిధికి ఎందుకు ఇన్నాళ్లు సరైన బ్రేక్ పడలేదు అంటూ కొందరు కామెంట్ చేస్తూ ఉంటే, మరికొందరు మాత్రం ఈ ఏడాది ఈమెకు టర్న్ కావడం ఖాయం అంటున్నారు. ఇండస్ట్రీలో ఈ అమ్మడు షేర్ చేసే ఫోటోలు, వీడియోలు చర్చనీయాంశం అవుతూ ఉంటాయి. అందాల నిధి అగర్వాల్‌కి ఇకపై గుడ్ టైం షురూ అంటూ కామెంట్స్ చేస్తున్న వారు చాలా మంది ఉన్నారు. ఆకట్టుకునే అందం తో పాటు, మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం. ఎన్నో విధాలుగా అందాల నిధికి స్టార్ హీరోయిన్ అయ్యేందుకు అర్హతలు ఉన్నాయి. కానీ అదృష్టం మాత్రం ఈమెకు కలిసి రాలేదు. అయినా కూడా ఈ అమ్మడు ఇండస్ట్రీలో తన ప్రయత్నాలు చేస్తూ వస్తుంది. ముందు ముందు అయినా ఈ అమ్మడు ఇండస్ట్రీలో ముఖ్యంగా టాలీవుడ్‌లో మోస్ట్ బిజీ కావాలని అభిమానులు కోరుకుంటున్నారు. మరి అది సాధ్యమేనా చూడాలి.

బ్లాక్ డ్రెస్‌లో షామా సికిందర్ టైమ్‌లెస్ త్రోబ్యాక్



ఆంచల్ ముంజాల్ గోల్డెన్ బీచ్‌సైడ్ షూట్‌తో ఇన్‌స్టాగ్రామ్‌లో వెలుగులు నింపింది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com